ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
10-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 38, పేజీలు : 10+6 వెల : 6.50

నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు 13లో

ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి



## జైల్లో ఉన్న సిసోడియా మళ్లీ అరెస్టు

**బెయిల్ పిటిషన్ విచారణ దశలో మరోకేసుకింద అరెస్టు చేసిన ఇడి**

**న్యూఢిల్లీ, మార్చి 9:** మద్యం కుంభకోణంలో సిబిఐ అరెస్టుచేసి ప్రస్తుతం తీహార్‌జైలులో ఉన్న మనీష్ సిసోడియాను మరో కేంద్ర దర్యాప్తుసంస్థ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నతరుణంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. రెండురోజులపాటు ఆయన్ను జైలులోనే విచారించిన ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త మద్యం విధానం రూపకల్పనలో చేతులు మారిన కోట్లాది రూపాయలను దారిమళ్లించారన్న అభియోగాలపై ఆయన్ను రెండురోజులపాటు ప్రశ్నించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రద్దుచేసిన ఈ పాలసీపై సిబిఐ ఇడి దర్యాప్తులకు సైతం ఆదేశాలు జారీచేయడంతో ఈ కుంభకోణంలో మహామహులందరి పేర్లు బయటికి వస్తున్నాయి.

సిబిఐ కోర్టునుంచి బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలుచేసిన తరుణంలో ఇడి అరెస్టు సిసోడియాకు మరింత సమస్యాత్మకం కానున్నది. శుక్రవారం ఆయన్ను మనీలాండరింగ్ కేసుల విచారణకోర్టులో హాజరుపరుస్తారు. అదేరోజు సిబిఐ కోర్టులో ఆయన బెయిల్‌పిటిషన్ విచారణకు రానున్నది. ప్రస్తుతం సిసోడియా తీహార్ జైలులో ≫2



గురువారం అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేసిన ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్

## సందడే సందడి..

**మోతెరా స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఉభయ దేశాల పిఎంలు మోడీ, ఆల్బనీస్**

**అహ్మదాబాద్, మార్చి 9:** భారత్,ఆస్ట్రేలియాలమధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన నాలుగోటెస్టును రెండుదేశాల ప్రధాన మంత్రులు అర్ధగంటసేపు వీక్షించారు. ప్రధాని మోడీతోపాటు భారత్ పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌కూడా స్టేడియంకు వచ్చారు. ఇద్దరూ కలిసి మ్యాచ్ టాస్‌కి ముందు మైదానంలోప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదంచేసారు. వాస్తవానికి మోడీ, ఆంటోనిలు ఇరుజట్ల కెప్టెన్లతోకలిసి టాస్ వేస్తారన్న వార్తలు వచ్చాయి. కామెంట్రీ బాక్స్‌లోకూర్చుని కాసేపు మ్యాచ్ కామెంట్రీ కూడా చెప్తారన్న పుకార్లు వచ్చాయి. కానీ ఇద్దరూ టాస్‌కి ముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలోకూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్ మొదలైన అర్ధగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి ≫2

# విశ్వనగరంగా విజయవాడ

**● ఎత్తైన అంబేద్కర్ విగ్రహంతో పెరగనున్న నగర ప్రతిష్ట ● విగ్రహం తయారీకి 352 టన్నుల ఉక్కు,112 టన్నుల ఇత్తడి ● స్మృతివనంలో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ ● విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై సిఎం జగన్ సమీక్ష**



**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవ్యాప్తంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో భారతరత్న బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. అనుకున్నది అనుకున్నట్లు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నాటికి ఈ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసే దిశలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విగ్రహంతో పాటుగా స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అత్యంత త్వరితగతిన ఈ విగ్రహం, స్మృతివనం విజయవాడ నగరానికే కాదు,రాష్ట్రానికి వన్నె తీసుకుని వచ్చే దిశలో తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు.విగ్రహ పీఠంతో కలిపి మరో 10అడుగులకు పైనే ఉండే విధంగా విగ్రహం రూపుదిద్దుకుంటుంది.ప్రపంచ నగరాల స్థాయిలో విజయవాడను చేర్చే విధంగా ఈ విగ్రహ నిర్మాణం జరుగుతుంది.

విస్తారమైన స్మృతివనం,రెండువేల మందికిపైగా కూర్చునే విధంగా ఇండోర్ ఆడిటోరియంను (కన్వెన్షన్ సెంటర్),గ్రంథాలయం,పలు స్మృతి అంశాల ప్రదర్శన, బహిరంగ సభా నిర్వహణకు అనువైన ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రణాళికను మైదానం ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. సమావేశంలో స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయని వారు సిఎం జగన్‌కు వివరించారు. అన్ని స్లాబు వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. విగ్రహానికి సంబంధించి దాదాపుగా పనులు పూర్తి అయ్యే స్థితికి వచ్చాయని, ఎందుకంటే ఈ విగ్రహానికి సంబంధించిన విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. విగ్రహ విడి భాగాలు ఇప్పటికి సిద్ధంగా ఉన్నందున వీటిని ఒక్కొక్కటిగా అమర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనిని ప్రారంభించి 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విగ్రహ నిర్మాణానికి 352 మెట్రిక్ టన్నుల ఉక్కు,112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విగ్రహం నిర్దేశిత లక్ష్యానికి పూర్తవుతుందని అధికారులు స్పష్టం చేసారు. అధికారుల వివరణకు స్పందన సిఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రగతిలో శాశ్వతంగా నిలిచిపోయే శాశ్వతమైన ప్రాజెక్టు అన్నారు. అందువలన విగ్రహ నిర్మాణంతో సహా మిగిలిన నిర్మాణాలు అంతే నాణ్యతతో ఉండాలన్నారు.స్మృతి వనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటరు కుడా అత్యంత ప్రధానమైనదన్నారు.నిర్మాణంలో నాణ్యతతో పాటుగా సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.పనుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ ఎత్తయిన విగ్రహం, స్మృతివనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఉండాలన్నారు.రాజధాని విజయవాడ నగరం నడిబొడ్డున మనం నిర్మిస్తున్న ఈవిగ్రహం అధికసంఖ్యలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందన్న ఆంక్షాంక్షను సిఎం జగన్ వ్యక్తంగా చేసారు.భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించడంతో పాటు చదువు విలువను, పరిశ్రమ విలువను తెలిపిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన స్మృతులను విజయవాడ నగరంలోను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పరిశోధక విద్యార్థులకు అంబేద్కర్ స్మృతివనం అధ్యయనానికి, ≫2



సిఎం జగన్‌నుంచి బిఫారాలకు అందుకున్న అధికార పార్టీకి చెందిన ఏడుగురు ఎంఎల్‌సీ అభ్యర్థులు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

**వైఎస్సార్సీ అభ్యర్థులకు బిఫారాలు అందజేసిన సిఎం జగన్**

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా నుంచి శాసనమండలికి పోటీ చేసే ఏడుగురు అభ్యర్థులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిఫారాలను గురువారం అందజేసారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 6వ నోటిఫికేషన్ విడుదలైంది.మార్చి 13 వరకు నామినేషన్ల స్వీకరణ,14న పరిశీలన,16వ తేది నామినేషన్లు ఉపసంహారణకు తుది గడువుగా కమిషన్ పేర్కొంది,మార్చి 23వతేదిన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ కుడా జరగనుంది. మార్చి25వ తేదితో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. వైఎస్సార్సీ అభ్యర్థులుగా పెనుమత్స సురేష్, కోలా గురువులు, ఇజ్రాయిల్, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నంలను సిఎం జగన్ ప్రకటించారు. గురువారం వీరు నామినేషన్ దాఖలుచేసే ముందు సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.అభ్యర్థులు ఏడుగురు సిఎం జగన్‌ను కలుసుకున్న తరువాత వారిని అభినందించిన ఆయన బిఫారాలను అందజేసారు. అనంతరంవారు మండలి ప్రాంగణానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్‌లు దాఖలుచేసారు.నామినేషన్ సందర్భంగా అభ్యర్థులతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల, మంత్రి అంబటి, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి పిల్లి సుభాష్‌చంద్రబోస్, లావు శ్రీకృష్ణదేవరాయలు,నందిగం సురేష్, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,నంబూరి శంకర్‌రావు,ఉండవల్లి శ్రీదేవి,దూలం నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటశ్వర్లు,తలసిల రఘురామ్,జంగా కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నేడు జంతర్‌మంతర్ వద్ద యధావిధిగా కవిత దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, మార్చి9:** మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో భారత్ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతిచ్చారు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు సాంకేతిక కారణాలతో పర్మిషన్‌రద్దు చేస్తున్నట్లు మధ్యాహ్నం పోలీసులు కవితకు సమాచారం అందించారు. దీంతో జాగృతి ప్రతినిధులు పోలీసులతో సంప్రదింపులు జరపగా... చర్చల అనంతరం దీక్షకు ఒకే చెప్పారు. ఈ మేరకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. పోలీసుల అనుమతి లభించడంతో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష యధావిధిగా జరగనుంది.

### వార్డు, గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీ

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వార్డు,గ్రామ సచివాలయాల్లో 13,995 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని భర్తీ చేసేందుకు సన్నాహకాలను ప్రారంభించింది. వార్డు, గ్రామ సచివాలయాలను మరింత బలీయంగా తీర్చిదిద్దే క్రమంలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భావిస్తోంది.అంతేకాకుండా ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ ఖరారు కానీ పోస్టులకు విధులపై దశాదిశను నిర్దేశనం చేయనున్నది. సాంఘిక సంక్షేమం పరిధిలోని సంక్షేమం-విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించే దిశలో చర్యలుచేపట్టింది. వ్యవసాయం, ఉద్యానం,విద్యుత్తు,అంగన్‌వాడీ పోస్టుల జాబ్ చార్టులను సిద్ధం ≫2

### నైపుణ్యాభివృద్ధి స్కాంలో మరో కీలక నిందితుడు భాస్కర్ అరెస్టు

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో మరో కీలక నిందితునిగా ఉన్న సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడి అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వస్తున్నారు.విజయవాడలోని సిఐడి కోర్టులో ఆయనను హాజరు పరుస్తారు., జివిఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని సిఐడి అరెస్ట్‌చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణ ≫2



గురువారం మదనపల్లెలో చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్

### టిడిపి అధికారంలోకి రాగానే చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం


**జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతాం**

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్**

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర ఉదయం రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమధ్యంలోని సిటిఎం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగితెలుసుకొన్నారు. అనం ≫2

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!



**టిడిపి వామపక్ష ప్రయత్నాలు ఫలించేనా?**

**పిడిఎఫ్ అభ్యర్థులకు జనసేన మద్దతు**

**ఏపిటిఎఫ్ అభ్యర్థులకు టిడిపి మద్దతు**

**వైఎస్సార్సీ ఒంటరి పోరాటంలో నెగ్గుకొస్తుందా?**

**ఈ నెల 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**ఆర్.బోగేశ్వర్‌రెడ్డి /అనంతపురం**

రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఐక్య సంఘటన ద్వారా అధికార వైఎస్సార్సీ అభ్యర్థులను ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఓడించాలని సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. ఎపిటిఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల కింద పని చేసే ఉపాధ్యా ఓట్లు చీలకుండా ఆ ఓట్లు అన్ని టిడిపి, పిడిఎఫ్, ఏపిటిఎఫ్ (257) పక్షాన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఆ ఓట్లు పడే విధంగా ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు ఓ కొలిక్కి తీసుకొచ్చి అందరి ఆమోదంతో నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ముఖ్యులు భావిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిడిఎఫ్ నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు కూడా ఈ చర్చల్లో కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు అయితే మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లు ఓ పథకం ప్రకారం వేసే విధంగా ప్లాన్ రూపొందించి ప్రచారం చేయాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో టిడిపి సానుభూతి పరులు మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ఓ ప్రతిపాదన.

అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో పిడిఎఫ్ అనుకూల ఓటర్లు మొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికివేసి రెండవ ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని ప్రతిపాదన. ఇదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగేఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి మద్దతు దారులు, పిడిఎఫ్ మద్దతు దారులు రెండవ ఓటును ఏపిటిఎఫ్ (257) అభ్యర్థికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ≫2

## నాపై చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి

### హైకోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి9:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన సిబిఐ నిజానిజాలే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో,వీడియో చిత్రీకరణ జరిపేలా ఆదేశించాలని పిటీషన్‌లో ఆయన కోరారు. తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని ఆవినాష్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తనతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని, సిబిఐ నమోదు చేసిన వాంగ్మూలం ప్రతిని ఇచ్చేలా ఆదేశించాలని ఆయన కోరారు. 160 సిఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారు కాబట్టి సిబిఐ ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో అవినాష్‌రెడ్డి కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని,నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.




అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోడీ, ఆల్బెనీస్

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో చత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భగేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి పాలనతో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భగేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భగేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్‌ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రైతులకు మద్ధతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 252816 | 1st Prize Rs.100000/- 189935 |
| 2nd Prize Rs.7000/- 56013 | 2nd Prize Rs.7000/- 38894 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06006 08264 22223 44736 44898 | 05292 10976 19143 25240 40050 |
| 69987 75552 83297 92522 95621 | 44000 49793 59404 91762 96430 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0876 2234 4039 4090 6365 6953 8826 | 1324 1540 1944 4135 5093 5714 8899 |
| 8874 9359 9822 | 9409 9694 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1156 1647 3951 4840 5571 5959 6066 | 0399 0703 1700 2994 3826 3834 4347 |
| 6082 7343 9993 | 8272 8587 9882 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1330 2882 4613 6335 7745 9008 | 0115 1592 3358 4871 6241 8287 9259 |
| 0238 1658 2891 4669 6474 7762 9282 | 0118 1623 3414 4919 6279 8321 9288 |
| 0350 1686 2898 4767 6665 7766 9435 | 0288 1749 3441 5049 6294 8356 9484 |
| 0483 1734 3103 4790 6744 7801 9580 | 0342 1816 3510 5072 6305 8449 9494 |
| 0621 1815 3275 4791 6745 7844 9693 | 0587 1952 3987 5082 6353 8474 9522 |
| 0636 1862 3288 4792 6747 8004 9694 | 0635 1966 4103 5134 6385 8680 9554 |
| 0660 1987 3299 4867 6776 8006 9794 | 0645 2242 4159 5201 6484 8690 9654 |
| 0737 2106 3307 4940 7130 8103 9850 | 0742 2301 4189 5324 6767 8697 9880 |
| 0862 2168 3329 5079 7356 8425 9875 | 1015 2358 4379 5570 6786 8749 9903 |
| 1056 2233 3501 5516 7358 8432 9933 | 1127 2363 4392 5588 6984 8759 9997 |
| 1070 2523 3534 5582 7421 8464 | 1214 2496 4419 5653 7073 8781 |
| 1081 2544 3610 5596 7429 8482 | 1304 2756 4512 5837 7253 8871 |
| 1109 2600 3690 5605 7431 8514 | 1358 2851 4567 5839 7316 8909 |
| 1195 2664 4025 6007 7465 8597 | 1421 2940 4789 5974 7367 8940 |
| 1303 2866 4068 6325 7498 8811 | 1457 3057 4869 6233 7602 9211 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 451748 | 1st Prize Rs.100000/- 637392 |
| 2nd Prize Rs.7000/- 68884 | 2nd Prize Rs.7000/- 39865 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02383 10417 11520 13991 32016 | 16113 25226 26316 31286 37529 |
| 35975 44460 47123 60989 98790 | 78177 81867 83980 87397 94776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0985 1845 2450 2591 4316 4786 5341 | 0957 2633 2957 4105 4139 4650 6131 |
| 7357 7832 9375 | 7587 9310 9785 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0145 2538 3006 4035 4736 7226 8553 | 0133 0475 3778 4066 4567 6082 6513 |
| 9913 9949 9986 | 8017 9066 9533 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1570 2785 5130 6670 7634 9557 | 0120 1784 3602 5136 6722 8146 9373 |
| 0144 1577 2922 5329 6712 7650 9560 | 0181 2053 3616 5187 6765 8275 9515 |
| 0301 1734 2951 5362 6863 8029 9605 | 0294 2116 3634 5460 6809 8296 9519 |
| 0547 1819 3214 5673 6906 8265 9615 | 0337 2189 4058 5580 6837 8419 9561 |
| 0592 2106 3236 5696 6914 8341 9628 | 0686 2332 4079 5663 7015 8558 9622 |
| 0705 2115 3579 5852 6939 8380 9629 | 0703 2436 4152 6041 7193 8651 9702 |
| 0736 2211 3768 5883 7026 8502 9638 | 0723 2615 4187 6121 7243 8680 9852 |
| 0793 2314 3806 5958 7127 8519 9768 | 0740 2663 4203 6185 7341 8733 9898 |
| 0835 2447 3832 5989 7137 8982 9789 | 0748 2927 4354 6324 7378 8819 9904 |
| 1012 2475 3860 5997 7138 9069 9960 | 0785 2947 4536 6411 7428 8941 9972 |
| 1164 2551 3912 6112 7165 9153 | 0965 3013 4587 6468 7488 9070 |
| 1350 2597 4340 6233 7436 9222 | 0994 3147 4609 6539 7623 9141 |
| 1423 2610 4436 6384 7455 9303 | 1046 3318 4674 6555 7632 9318 |
| 1433 2675 4495 6448 7507 9424 | 1049 3359 4794 6585 7925 9351 |
| 1555 2783 5058 6549 7579 9527 | 1077 3375 4841 6638 8131 9359 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156324 | 1st Prize Rs.50000/- 469587 |
| 2nd Prize Rs.7000/- 37848 | 2nd Prize Rs.7000/- 58467 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10656 36440 44718 64743 67735 | 01241 12338 15739 35542 37162 |
| 67979 78863 87501 88898 91375 | 42848 42898 43984 46532 71302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3499 3953 4178 4787 7287 7956 9256 | 0109 3322 3457 4520 4904 4995 6484 |
| 9424 9631 9916 | 6624 7683 7697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3469 4099 4156 4336 5579 5898 6251 | 1250 2759 4414 4772 5534 6047 6553 |
| 6984 7922 8464 | 7018 7040 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2079 3507 4421 5510 7025 8913 | 0031 1191 2999 4392 5381 6921 8809 |
| 0164 2222 3692 4530 5774 7028 8926 | 0126 1233 3010 4393 5637 6943 9262 |
| 0268 2267 3710 4651 5833 7039 9132 | 0236 1572 3159 4404 5670 7083 9278 |
| 0548 2329 3719 4756 5837 7257 9206 | 0244 1627 3423 4436 5812 7170 9510 |
| 0550 2425 3774 4831 5992 7430 9281 | 0248 1698 3605 4443 5900 7176 9642 |
| 0608 2491 3884 4968 6052 8068 9575 | 0258 1839 3630 4456 5966 7274 9659 |
| 0614 2603 3894 5056 6101 8111 9616 | 0397 1977 3646 4700 5986 7384 9672 |
| 0835 2699 4026 5105 6137 8166 9761 | 0589 2141 3654 4847 6051 7650 9894 |
| 0894 2743 4114 5137 6222 8179 9812 | 0645 2252 3808 4925 6232 7878 9949 |
| 1073 2917 4131 5235 6271 8188 9894 | 0713 2400 3833 4930 6449 7956 9988 |
| 1180 3260 4166 5387 6467 8260 | 0937 2462 4017 4935 6540 8001 |
| 1324 3344 4172 5403 6508 8330 | 0974 2677 4061 4973 6547 8019 |
| 1413 3379 4264 5411 6816 8364 | 1137 2756 4211 5047 6621 8097 |
| 1928 3436 4278 5462 6956 8484 | 1170 2781 4337 5183 6893 8654 |
| 2078 3473 4330 5484 6987 8772 | 1180 2836 4372 5204 6906 8718 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335112 | 1st Prize Rs.50000/- 578418 |
| 2nd Prize Rs.7000/- 10463 | 2nd Prize Rs.7000/- 18045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06472 28037 43292 49669 54988 | 13880 46735 53549 60000 62678 |
| 60881 75658 77013 85882 91462 | 64399 82504 86020 99199 99254 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0561 1242 6293 6927 7407 7607 7651 | 1289 1798 3249 3683 5462 6437 7736 |
| 9220 9228 9617 | 7879 8682 9124 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1047 1173 2346 7223 7653 8118 8121 | 1749 2317 3524 4779 4825 6452 6489 |
| 8129 8232 8675 | 8027 9134 9759 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1933 3772 4905 6593 7952 9330 | 0147 1516 3056 5037 6929 8301 9133 |
| 0243 1962 3840 4993 6708 8054 9448 | 0226 1576 3176 5558 7010 8427 9177 |
| 0313 1994 3913 5141 6772 8080 9572 | 0256 1638 3713 5805 7086 8447 9236 |
| 0364 2046 4116 5145 7016 8146 9647 | 0657 1660 3810 5990 7417 8471 9241 |
| 0544 2228 4127 5374 7144 8152 9775 | 0722 1682 3875 6047 7476 8659 9316 |
| 0629 2249 4214 5462 7153 8154 9871 | 0781 2036 3878 6123 7543 8676 9459 |
| 0644 2580 4252 5535 7498 8235 9879 | 0790 2127 3968 6209 7575 8775 9775 |
| 0851 2614 4336 5582 7518 8352 9959 | 0928 2181 4200 6296 7685 8780 9841 |
| 0946 2672 4365 5646 7573 8385 9977 | 0945 2401 4342 6332 7733 8820 9928 |
| 1189 2841 4397 6027 7706 8421 9999 | 1010 2668 4510 6454 8015 8865 9991 |
| 1258 2939 4436 6160 7734 8477 | 1075 2699 4541 6628 8049 8899 |
| 1502 3302 4472 6298 7769 8879 | 1109 2712 4726 6706 8053 9024 |
| 1547 3479 4579 6326 7870 8901 | 1221 2804 4750 6823 8097 9060 |
| 1656 3639 4640 6568 7913 9012 | 1308 2891 4829 6864 8177 9079 |
| 1711 3709 4832 6584 7923 9153 | 1384 2966 4880 6895 8190 9122 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:09/03/23

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 844335 | 1st Prize Rs.50000/- 662646 |
| 2nd Prize Rs.7000/- 22712 | 2nd Prize Rs.7000/- 48424 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14485 15282 17587 45824 55523 | 00401 05222 15332 25082 25722 |
| 72179 74633 89246 98951 99840 | 31149 44716 54229 84951 87486 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0907 3051 4206 4560 5464 6967 7659 | 1390 1707 2645 3181 4053 4678 5273 |
| 8253 9220 9621 | 6559 7872 7897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 2314 3477 3513 3557 4925 5379 | 0294 1919 2751 4435 4919 5295 5677 |
| 6655 7013 7294 | 6604 8326 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1744 2839 3850 5500 6825 8462 | 0186 1487 3229 4274 5439 6809 9018 |
| 0149 1894 2876 3915 5526 6896 8521 | 0262 1551 3269 4381 5572 6830 9131 |
| 0169 2058 2902 4157 5543 7103 8630 | 0310 1830 3428 4428 5600 6833 9181 |
| 0189 2145 2960 4232 5546 7188 8947 | 0476 1857 3680 4484 5639 6851 9208 |
| 0317 2148 2977 4356 5689 7226 9244 | 0554 1942 3685 4536 5676 6983 9257 |
| 0485 2233 3081 4475 5701 7349 9274 | 0590 2148 3718 4555 5809 7199 9271 |
| 0817 2526 3098 4497 5742 7669 9436 | 0680 2154 3752 4796 5824 7205 9282 |
| 0876 2540 3140 4557 5809 7794 9753 | 0704 2313 3872 4821 5984 7332 9420 |
| 0987 2542 3207 4585 5841 7866 9958 | 0715 2540 3887 4830 6017 7557 9774 |
| 1023 2606 3438 4682 6018 7890 9973 | 0889 2547 3963 4978 6050 7822 9844 |
| 1254 2627 3495 4868 6024 8125 | 0927 2702 4100 5010 6279 7833 |
| 1533 2644 3582 4897 6087 8202 | 1081 2713 4126 5052 6338 7987 |
| 1568 2781 3594 4904 6520 8365 | 1249 2721 4163 5099 6449 8349 |
| 1591 2802 3713 5127 6618 8373 | 1298 2814 4187 5149 6469 8551 |
| 1617 2836 3734 5172 6778 8422 | 1333 2826 4218 5265 6641 8898 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:09/03/23

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173834 | 1st Prize Rs.50000/- 315130 |
| 2nd Prize Rs.7000/- 51245 | 2nd Prize Rs.7000/- 94392 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16381 16789 27320 38449 49131 | 15586 26531 37355 37944 48546 |
| 51808 62914 73712 84894 95640 | 59301 59930 61926 72648 83930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1036 1094 3787 4611 5870 5895 | 2022 2309 3169 3295 6014 7302 7827 |
| 6269 8057 8373 | 7831 8353 8414 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1177 3003 4236 4810 4963 5354 | 1937 2218 3061 3101 4830 8341 9351 |
| 7137 8190 8285 | 9628 9781 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1178 2879 4925 5898 7379 8944 | 0028 1413 3506 4947 6572 8220 9297 |
| 0024 1317 3148 5011 5986 7734 9057 | 0064 1521 3517 4971 6643 8287 9307 |
| 0244 1574 3368 5018 6006 7884 9066 | 0165 1603 3730 5146 6784 8322 9525 |
| 0270 1628 3571 5115 6198 8003 9075 | 0557 1906 3774 5228 7167 8361 9600 |
| 0500 1721 3830 5120 6305 8039 9345 | 0583 2334 3876 5360 7196 8382 9626 |
| 0680 1878 3904 5246 6327 8092 9363 | 0712 2397 4058 5515 7220 8453 9627 |
| 0707 1915 3996 5282 6606 8110 9537 | 0754 2554 4239 5533 7230 8470 9868 |
| 0768 2190 4035 5346 6663 8145 9606 | 0796 2789 4311 5723 7356 8534 9960 |
| 0802 2207 4123 5381 6712 8187 9634 | 0800 2956 4322 5940 7419 8663 9980 |
| 0876 2353 4462 5579 6803 8648 9786 | 0910 3033 4424 6142 7482 8717 9994 |
| 0936 2421 4517 5654 6841 8652 | 0963 3065 4538 6332 7548 8837 |
| 0938 2483 4535 5701 7013 8699 | 1058 3292 4716 6365 7724 8954 |
| 0943 2583 4637 5736 7115 8761 | 1117 3336 4763 6380 7813 9007 |
| 0986 2600 4691 5738 7267 8783 | 1231 3393 4881 6421 7847 9046 |
| 1014 2795 4913 5844 7312 8854 | 1335 3471 4942 6505 7852 9262 |

# విశ్వనగరంగా విజయవాడ

≫ అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు.కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శ్రేష్టతరంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతాంశాలు అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందుతూనే దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నిటికి ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు కలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులకు ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటున్నారు. అణగారిన వర్గాల పోలీసులు దగ్గరకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.రా ష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నదన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మేరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్‌అఫిషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి,సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసినమోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబంమే అధికారంలో ఉందన్నారు.

అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు.

# మళ్లీ అరెస్టు

≫ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.

# భాస్కర్ అరెస్టు

≫ లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మకై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నేపంతో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఎపీఎస్ఎస్‌డీసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

≫ జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నతేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్ధమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

≫ వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోడీ స్టేడియంలో ఉన్నపుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ ఆవికెట్‌ను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోడీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోడీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోడీ అందచేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమొంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోడీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతేరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

≫ తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13,995 పోస్టులు ఖాళీ

≫ చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహాయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
తదియ రా.08-20; చిత్త తె.06-01
వర్జ్యం మ.01-28 ల 03-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

09-03Pg3exHMNWJQEV:Layout 1 3/9/23 12:28 AM Page 1



# భక్తులను దోచుకోవడమే సంపాదనా?



బిక్షాల గాలిగోపురం పక్కన దుకాణాలను పరిశీలిస్తున్న చైర్మెన్

## నకిలీ నేతి దీపాల వ్యాపారులపై చైర్మన్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి,మార్చి 8ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులను మోసం చేసి దోచుకోవటమే అజెండాగా వ్యాపారాలు చేస్తున్నారా? ఇక్కడ అక్రమంగా సంపాదించిన వారి దుస్థితి, పరిస్థితి చూస్తూ ఽకూడా మీరు మారరా? అంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన వార్త దినపత్రికలో ప్రచురితమైన 'నకిలి నేతి దీపాలపై నిఘా' అనే వార్తకు స్పందించి బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు ఉన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న దీపాలను, అందులో ఉపయోగిస్తున్న నకిలి నేతిని పరిశీలించి చీవాట్లు పెట్టారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోవటానికి తాము వ్యతిరేకంకాదని అయితే భక్తిభావంతో ఇక్కడకు వచ్చే భక్తులను మోసం చేయటం సరికాదని సున్నితంగా హెచ్చరించారు.

**ఎవ్వరు కూడా డాల్డ,నకిలి నేతి దీపాలు విక్రయించరాదు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి వారికి పాతిక రూపాయలు కూడా విలువ చేయని నేతి దీపాలనే దీపాలను చేతిలో పెట్టి వారి నుంచి వందల రూపాయలు గుంజేయటం తగదన్నారు. దీని వల్ల మీకు లాభాలు రావచ్చు కానీ ఆలయానికి చెడ్డపేరు వస్తుంది. అలాగే శ్రీకాళహస్తి పట్టణానికి చెడ్డ పేరు వస్తుంది. పాలకులకు అప్రతిష్ట కల్గుతుందని చైర్మెన్ దుకాణదారులను హెచ్చరించారు. అయితే కొందరు ఆయన హెచ్చరించటాన్ని తిరగబడి మాట్లాడారు. దాంతో చైర్మెన్ అసహానం వ్యక్తం చేస్తూ 'ధర్మసమ్మతంగా సంపాదించే పైసాకూడా రూపాయి అవుతుంది. మోసాలు చేసి సంపాదించే సంపాద నను శివయ్య అనుమతించడనే సత్యం' మీకు తెలియనిది కాదు. కాబట్టి భక్తులను దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పాలని న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు సంపాదించుకోవాలని సూచించారు.

**భక్తుల దారికి సరిహద్దు గోడ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు బస్సుల్లో వచ్చే వారు స్వర్ణముఖి నది సమీపంలోని కృష్ణారెడ్డి మండపం నుంచి తేరువీధి భిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశిస్తారు. ఇది పురాతనమైన దారి. ఈ ఆలయానికి అప్రదక్షిణ క్షేత్రంగా పేరురావటానికి ఈ దారి ఽకూడా ఒక కారణం. అయితే ఈ మార్గంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది కాబట్టి వ్యాపారస్తులు తమ దుకాణాలను దారికడ్డంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందిగా మారింది. దారికడ్డంగా దుకాణాలు ఏర్పాటుచేసి భక్తులకు అవసరం కాని పూజా సామగ్రి అంటూ మభ్యపెట్టి దోచుకుంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యాపారులను కట్టడి చేయటానికి ఇటు అటు గోడను కట్టిస్తున్నారు. మధ్యలో సుమారు 30 నుంచి 40 అడుగుల దారినిఏర్పాటు చేసారు. కొత్తగా నిర్మించిన గోడ దాటి ఎవ్వరూ దుకాణాలు ఏర్పాటు చేసుకోకూడదు. హద్దు దాటి రాకూడదని నిర్ణయించారు. ఇక్కడకు వచ్చే భక్తులను ఇబ్బంది పెట్టకుండా యువ చైర్మెన్ చర్యలు తీసుకుంటున్నారు.

# యువతకు ఉపాధి వైఎస్సార్‌తోనే సాధ్యం



## ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత శిద్దా రాఘవరావు పిలుపు

**గుంటూరు, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, వైకాపా నేత శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాఘవరావు పిలుపునిచ్చారు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్ , టీజర్ ఓటర్లను కోరారు. చట్ట సభల్లో యువత, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బలమైన వాణి వినిపించేందుకు సమర్ధవంత నాయకులు కావాలని అందుకు వైకాపా అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డి, పెర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నివిధాలా అర్హులని పేర్కొన్నారు. సిఎం వైఎస్‌జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో అక్షరాలా 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు మన రాష్ట్రానికి రావటం ఒక చరిత్ర అని అన్నారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా వేల మంది యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని యువతకు ఇది ఒక సువర్ణావకాశమన్నారు.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చట్ట సభల్లో తమదైన శైలిలో పోరాడే నాయకులు చంద్రశేఖరరెడ్డి, శ్యామ్‌ప్రసాద్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి సిఎం జగన్‌కు బహుమానం ఇవ్వాలని గ్రాడ్యుయేట్, టీచర్ల ఓటర్లను శిద్ధా కోరారు.

# ఉద్యోగసంఘాలను మళ్లీ మోసం చేస్తున్న జగన్

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని ప్రార్థించా: అచ్చెన్నాయుడు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కావాలి కాబట్టే ఉద్యోగ సంఘాలను నాలుగు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ మోసం చేస్తున్నాడని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని, టిడిపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థులు గెలుపునకు వెంకన్న ఆశీస్సులు కోరానని అన్నారు. తిరుపతిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశానికి ముందు బుధవారంఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలసి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి బిజెపి కుట్ర



బుధవారం తిరుపతిలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

## ప్రశ్నించే గొంతుకలపై దాడులు

## అదానీ కోసమే పనిచేస్తున్న మోడీ

### న్యాయస్థానాలను ప్రభావంతం చేస్తున్న కేంద్రం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 8 ప్రభాతవార్త :** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి భారతీయ జనతా పార్టీ కుట్ర చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం తిరుపతిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధిని పట్టించుకోక బిజెపి మతాన్ని తెరపై తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేస్తూ అణచేయాలని చూస్తోందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు, నేతలపై పనిగట్టుకుని సిబిఐ, ఇడి, ఐటి సంస్థలచే దాడులు చేయిస్తోందన్నారు. బాబ్రీ మసీదు మొదలు నోట్ల రద్దు వరకు న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అన్నీ కేంద్రానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. న్యాయమూర్తులు రిటైర్ అవగానే వారికి పదవులు కట్టబెట్టడం ఇందుకు నిదర్శనమన్నారు. అదానీ సంస్థ వ్యవహారాలపై ఐదుమంది జడ్జీలతో కమిటీ వేయగానే అదానీ సంస్థ స్వాగతం పలకడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ కమిటీ వేయగానే అదానీ సంస్థ షేర్లు ఒక్కసారిగా పెరిగాయన్నారు. అదానీ పోర్టుల అభివృద్ధికే రహదారులు వేస్తున్నారన్నారు. ఈ పోర్టుల ద్వారా విదేశాల నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు ఆరోపించారు. బెదిరింపులతో దేశంలోని అన్ని పోర్టులను లాక్కొంటున్నారన్నారు. ప్రధాని మోడీ అన్ని దారులను అదానీ వైపు మళ్లించారన్నారు. దేశంలో విద్య, వైద్య రంగాలను కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా పోరాటం సాగిస్తామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో తెదేపా ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను 15వతేది లోగా లబ్దిదారులకు అప్పగించకుంటే తాము నిరసనలు చేస్తామన్నారు. జగనన్న ఇళ్లకు ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల్లో ఓటింగ్‌కు రాని వారి ఓట్లను దొంగ ఓట్లుగా వేసుకునేవారని నేడు చదువురాని వేలాదిమందిని పట్టభద్రుల ఓటర్లుగా చేర్చడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కమీషన్ దీనిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టుల ఫోరం ఏర్పాటు చేస్తాం

### ప్రెస్ అకాడమీలో మహిళా దినోత్సవాలు



సత్కారం అందుకున్న మహిళా జర్నలిస్టులతో ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీఇవాసరావు, ఐ అండ్ పిఆర్ కమిషన్ టి. ఇజయ్‌కుమార్ రెడ్డి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ టి.విజయకుమార్ రెడ్డి, అకాడమీ ఎం.బాలగంగాధర్ తిలక్‌లు ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులు హసీనా, రెహానాబేగం, కాంతి, పోరంకి లక్ష్మి, ఎంఎల్ఎన్ మాధురి, కె. అమూల్య, ఈడుపుగంటి రోమీల, శాహిస్తా ఖానుమ్, సుమలత, రమణ ముక్తేవి, నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విభాగాదిపతి జి,అనిత, ఐఅండ్‌పీఆర్, సెక్షన్ అధికారిణి హేమలతలను ఘనంగా సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటూ మహిళా జర్నలిస్టుల కృషి కొనసాగిస్తున్నారన్నారు. త్వరలోనే జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. నిత్యం జర్నలి స్టులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని ఎదుర్కోనేం దుకు ఇటీవలే ఒక సదస్సు నిర్వహించామన్నారు.

ఇటువంటి సదస్సులలో ఎక్కువ మంది పాత్రికేయులు పాల్గొని ప్రయోజనం పొందాలన్నారు. టి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కమిటీల్లో మహిళా జర్నలిస్టులకు 50శాతం అవ కాశం కల్పిస్తామన్నారు.

అక్రిడిటేషన్లు దరఖాస్తుల్లోని సమాచారం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మహిళా జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటు చేస్తామన్నారు. తిలక్ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టుల కృషి వెల కట్టలేదన్నారు.

# మహిళలు ఆర్ధికస్వావలంబన సాధించాలి



ఎంఇఒ భువనేశ్వరిని సత్కరిస్తున్న ఆర్డీవో రామారావు తదితరులు

## సృష్టికి మూలం మహిళ..ఆర్డీవో రామారావు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్ధికస్వావలంభన సాధించినపుడే నిజమైన మహిళా దినోత్సవం అని శ్రీకాళహస్తి ఆర్డీవో కెవెస్.రామారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిధులుగా కమిషనర్ బి.బాలాజీనాయక్, ఎంఈవో భువనేశ్వరి, సిడిపిఓ శాంతిదుర్గ, మెప్మా సిటీ మేనేజర్ ఎన్.ప్రసాద్, న్యాయసలహాదారులు రాజేశ్వరరావులు విచ్చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆర్డీవో రామారావు మాట్లాడుతూ ప్రాచీనకాలం నుంచి స్త్రీలకు అన్నింట్లోను మహిళలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అన్నింటా సగం అంటూ ప్రశంసించారు. మహిళలేకపోతే సృష్టిలేదన్నారు. సృష్టికి మూలకారణం స్త్రీనే అన్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లోరాణిస్తున్నారని ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలును సద్వినియోగం చేసుకుని ఆర్ధిక స్వాలంభన సాధించాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లోమహిళలు రాణిస్తున్నారని తెలిపారు. నేడు ప్రభుత్వం మహిళలకు చేయూతనిస్తోందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య, అరుణ్, ప్రజ్ఞశ్రీలు మాట్లాడుతూ మహిళలకు వర్తించే హక్కుల గురించి వివరించారు. మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. సమాజంలో ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్ధిక అవసరాలను తామే తీర్చుకోగలిగి నిరంతర జీవనాధారావకాశాలు తామే స్వయంగా నిర్మించుకుంటే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీవంటి పలు రంగాల్లో మహిళలు రాణించడం గమనించదగ్గ విషయం అన్నారు. మహిళలకు ఏదైనా సాయం కావాలన్నా స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయసలహా కేంద్రంలో వినతిపత్రం అందించవచ్చున్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన వారిని ఆర్డీవో రామారావు, కమిషనర్ బాలాజీ నాయక్‌లు సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# రిజర్వు బ్యాంకు నుంచి ఎపికి రూ.958కోట్లు రుణం

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి మరో రూ.958 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంకు నిర్వహిం చిన సెక్యూరిటీ బ్యాండ్ల వేలంలో ఏపీ ప్రభుత్వం పాల్గొంది. ఈ వేలంలో ఆరేళ్ల కాల పరిమితితో 7.70 శాతం వడ్డీ రేటుపై చెల్లించే విధంగా రూ.958 కోట్లు రుణం తీసుకుంది. విద్యుత్తు సంస్కరణల పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా అప్పులు తీసుకునేందుకు అనుమతినిచ్చింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు సెక్యూరిటీల వేలంలో కొత్తగా రుణం తీసుకునేందుకు వీలు చిక్కింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో తాజా అప్పుతో కలిపి ఎపి ప్రభుత్వం రూ.55వేల కోట్ల వరకు రుణంగా తీసుకుంది.

# జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ, మార్చి8, ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ జడ్జి( జ్యూడిషియల్ సర్వీసెస్) పోస్టుల కోసం ఎదురు చూస్తున్న న్యాయవాద విద్యర్హతలు కలిగిన అభ్యర్దులకు చక్కని అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన భర్తీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర జ్యూడిషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ సివిల్ జడ్జి(జెసీజె) పోస్టుల భర్తీకి హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందులో 24 పోస్టులను ప్రత్యక్ష విధానంలో భర్తీ చేస్తారు. ఆరు పోస్టులను రిక్రూటమెంట్ బైట్రాన్స్ ఫర్ ద్వారా భర్తీ చేస్తారు. ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఆరో తేది వరకు హైకోర్టు వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఇచ్చారు. ఏప్రిల్ 24న కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షల్లో 40 అంతకన్నా ఎక్కువ మార్కులు సాధించిన వారిని 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు అనుమతినిస్తారు. ఓసీ 15, ఈడబ్యుఎస్-3, బీసీ-ఎ 3, బీసీ-బీ 1, బీసీ-డీ1, బీసీ-ఈ1, ఎస్సీ-4, ఎస్టీ-1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) ఎస్.కమలాకరరెడ్డి విడుదలచేసారు. జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన అన్ని వివరాలు సంబంధింత వెబ్‌సైట్ ద్వారా లభిస్తాయి. అభ్యర్థులను దరఖాస్తులు చేసుకున్న తరువాత కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. కనీసం 40 ఆపైన మార్కులు సాధించిన వారిని నిర్దేశిత నిష్పత్తిలో అంటే 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు ఎంపిక చేస్తారు. మొత్తం 30 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల్లో 24ను ప్రత్యక్ష పద్దతిలో ఎంపిక చేస్తారు.

# మానవశక్తికి దైవశక్తి తోడైతేనే లక్ష్య సాధన!



## భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం

### మాతా రమ్యానందభారతిస్వామిని

**తిరుమల,మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలి యుగంలో మానవశక్తికి దైవశక్తి తోడైతే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామని, భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయస్థానం ఉందని తిరుపతి రాయలచెరువులోని శక్తిపీఠం పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజూ మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళా మూర్తిఅయిన వకుళమాతకు ఇచ్చిన మాటకోసం శ్రీవేంకటేశ్వరస్వామి కలి యుగంలో అవతరించి భక్తులను రక్షిస్తున్నారని చెప్పారు. బుధవారం 'అంతర్జాతీయ మహిళ దినోత్సవం' పురస్కరించుకుని తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి, స్విమ్స్, ఎస్వీ సంగీత నృత్యకళాశాల, పద్మావతి మహిళ కళాశాలలకు చెందిన అధికారిణులు, ఉద్యోగినులతో మహిళా దినో త్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాతా రమ్యానంద భారతి స్వామిని అనుగ్రహాభాషణం చేస్తూ మహిళకు విద్య, వాక్‌శక్తి, ఆరోగ్యం, ఆత్మబలం, పరాక్రమం లక్షణాలు ఉండాలని వేదాల ద్వారా తెలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంటపాటు ధ్యానం, జపం చేయాలని చెప్పారు. తద్వారా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలిపారు.

టిటిడి జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ మహిళా శక్తిని జాగృతంచేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్యస్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. టిటిడిలో 1,542మంది మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తున్నారని, వీరిసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగినులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఇటీవల మూడురోజుల పాటు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేశామన్నారు.

**ఆకట్టుకున్న జ్యోతినివ్వాలి:** మహిళ గొప్పదనం, ఇంట్లో ఆడపిల్లల అవసరాన్ని గురించి టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్ తల్లిదండ్రులు రచించిన గీతాన్ని వినిపిస్తూ మహిళా ఉద్యోగులందరూ దీపాలతో ప్రదర్శించిన దీప నివాలి ఎంతగానో ఆకట్టుకుంది.

**డాక్టర్ రాజేశ్వరిమూర్తికి విద్యాప్రకాశిని అవార్డు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జరిగిన సమావేశంలో టిటిడి పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నడుం బిగించడంతోబాటు ఎంతోమంది విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పిన మొట్టమొదటి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేశ్వరిమూర్తికి పద్మావతి విద్యాప్రకాశిని అవార్డును టిటిడి ప్రదానం చేసింది. ఆమె తరపున డాక్టర్ ప్రేమావతి ఈ అవార్డును అందుకున్నారు. ఇంకా వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన మహిళా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగినులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# బాల్యవివాహాన్ని నిలుపుదల చేయించిన అధికారులు

**రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో 8తేదీ తెల్లవారుజామున జరుగవలసిన వివాహాన్ని ఐసిడియస్ అధికారులు పోలీసులు సహకారంతో నిలుపుదల చేయించారు. దూసరపాము ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమహేంద్రవరం చైల్డ్‌లైఫ్ నుండి 7తేదీన దూసరపాము గ్రామంలో మైనర్ బాలికకు వివాహం చేస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారన్నారు. రాజవొమ్మంగి పోలీసులు సహకారంతో దూసరపాము సచివాలయ మహిళా పోలీసు శిరీష, దూసరపాము..1 అంగన్‌వాడీ కేంద్ర వర్కరు లక్ష్మీప్రసన్నలు కలిసి వివాహం జరగాల్సి న ఇంటికి వెళ్లి అమ్మాయి వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు పరిశీలించగా మైనర్‌గా తెలిసిందన్నారు. 7తేదీన కుటుంబీకులను నుండి అమ్మాయికి వివాహం నిలుపుదల చేస్తామని లెటర్‌ను తీసుకోవడం జరిగిందని సూపర్‌వైజర్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో గల ఓసచివాలయంలో ఉద్యోగిగా పెళ్లికొడుకు పనిచేస్తున్నాడని సమాచారం.

అక్కడ అధికారులు పిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని దూసరపాము స్థానిక ప్రజలు అనుకొంటున్నారు. దూసరపాము గ్రామంలో పెళ్లికోసం వేసిన టెంట్లను బుధవారంన సాయంత్రం తీసి వేయడం జరిగింది. రాజవొమ్మంగి సిఐకు చైల్డ్‌లైన్ నుండి ఫోన్ వచ్చిందని ఎస్ఐ టి.గోపినరేంద్రప్రసాద్ అన్నారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 122/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.03-03-2023 | Rs.2,04,40,779/- | 20-03-2023 |
| 2 | 123/2022-23/CE/SE/EE-III/VMRDA, Dt.04-03-2023 | Rs.3,98,50,972/- | 20-03-2023 |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

9-3Pg4 :Layout 1 3/9/23 12:26 AM Page 1



వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్‌3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విషజ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో మ్యుటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు.కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది.ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్‌3 ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనాంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**నిత్యవసర**, విద్యుత్, రవాణా,గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది.వేతనసవరణ బకాయిలు,సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్టు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు.ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్‌ఐదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

**ఐక్యరాజ్యసమితి** ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

### కలుషితం అవుతున్న జలాలు

**దేశంలో** చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్లు వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి. అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భవిష్యత్తు అంధకారమే!

**రాష్ట్రాభివృద్ధి**, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

**కొత్తగా** ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

మల్లాడి శ్రీనగేష్

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మించబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం,దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతో పాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమాకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ వికాసం, చింతన , సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితో పాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం,సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లి దండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు.విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు , బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామర్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరిసమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం,వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

ఐ.పి.రావు

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని,సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు,పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కలవారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ,మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు.దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు.వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరి శీలించేస్థాయి కొనసాగుతుంది.అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు.2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది.మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాఢ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబుదారీతనం పెరగాలి. కార్యనిర్వాహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన,కార్యనిర్వాహక,న్యాయ,మీడియా వంటి శాఖలు రాజ్యాంగబద్ధంగా,మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

ఫిరోజ్‌ఖాన్

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది.పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమఠ్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని,అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గుర



య్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి.సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970-77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు.ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు,మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది.ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టిసారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది.ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●



పరిశ్రమల శాఖ, ఐటి శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మా ప్రియతమ నేత విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, రెడ్డి రామకృష్ణ, ఇతర బోర్డు డైరెక్టర్లు (ప్రభాతవార్త, నక్కపల్లి)




నూతనంగా రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మా ప్రియతమ నేత ఆడారి ఆనంద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ (ప్రభాతవార్త, నక్కపల్లి)



## రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కొత్తబాటలు

### -జీఐఎస్‌లో 1020కోట్లతో 8 ఒప్పందాలు-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం మార్చి 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కొత్త బాటలు పడుతున్నాయని ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సదస్సులో జరిగినట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. జీఐఎస్ ఒప్పందాలు ఫలితంగా విశాఖలో 200కోట్లతో ఫౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్, ప్రకాశం జిల్లాలో లిక్విడ్ ఎగ్ ప్రాసెసింగ్ ప్లాంట్ గుంటూరులో ప్రోటీన్ ప్రాసెసింగ్ యూనిట్లు పులివెందలలో మోగా వ్యాక్సిన్ మాన్యుఫా య్క్చరింగ్ హబ్, బాపట్ల, నూజివీడు, ఏలూరులో 4 మీట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలల్లో నెలకొల్పనున్న యూనిట్లు ప్లాంట్, ద్వారా 3,750మందికి మిగతా 7లో

## ఏపీ ఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఏపీఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖడైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ నియమిం చారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, జిల్లాల వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పసుపు కొచ్చాను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను మిందిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వి రజనిని ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజనికి ఆనంద్ సింహాద్రప్పన్న చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆడారి ఆనంద్‌కి జిల్లా ఇన్‌చార్జి మంత్రి రజిని శాలువ కప్పి అభినందనలు తెలిపారు.



## ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, దేవన్‌రెడ్డి



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఎంపీ వి.విజయసాయిరెడ్డి గురువారం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విమానాశ్రయంలో వైసీపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఎంపీ వి.విజయ సాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఆయన తనయుడు గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు ఆయన కలిశారు. అనంతరం ఆయనకు ఘనంగా శాలువాతోను పూలబోకేతోను సత్కరించారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపుకై అవంతి అలుపెరగని ప్రచారం





8లో

## జాతీయ విపత్తుల వేదికకు హాజరు

### 10న ఢిల్లీకి నగర మేయర్ పయనం

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

నేషనల్ ప్లాట్ ఫారం డిజాస్టర్ రిస్క్ రెడ్యూస్ (ఎన్పీడీఆర్ఆర్) అర్బన్ లోకల్ బాడీస్ తరుపున సభ్యురాలిగా ఆమెను ఏపీ ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈనెల 10, 11వ తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ఆ విభాగం జాతీయ విపత్తుల మూడో నేషన్‌లో మేయర్ పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ తరుపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎనీ ృడీఆర్ఆర్ వేదికకు శుక్రవారం ఢిల్లీ బయలుదేరనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.



## ముస్లిం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

### -వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్. ఫరూఖీ



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్న ముస్లింల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫరూఖీ కోరారు. పోర్టు స్టేడియం సమీపం విద్యుత్ నగర వద్ద ఆయన కార్యలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. విశాఖ మిగతా 7లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత



### - పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

వార్త 13లో

## ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తోంది

### -బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

లా సన్స్ బే కాలనీలో గల బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు నెరవేరక పోవడంతో ఉద్యోగులు రాజకీయ పార్టీల మాదిరిగా ఉద్యమాలు చేయాల్సి రావడం గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది. ఉద్యోగుల పోరాటానికి బీజేపీ అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా ఉద్యోగులకు కొన్ని హామీ అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఉద్యోగులు డిమాండ్ల విషయంలో ప్రభుత్వానకి లొంగి పోవద్దు అని సూచించారు. ఉద్యోగుల సర్వీస్ ప్రభుత్వానికి గాని వైసీపీ కి కాదు అన్నారు. ఉపాధ్యయులు బదిలీల కోసం కోర్టుని ఆశ్రయించారు. అని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా డీఏ మిగతా7లో



విశాఖ ఎయిర్‌పోర్టులో విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు, మహిళా నాయకులు. గురువారం విశాఖపట్నంకు విచ్చేసిన ఎంపీ వి.విజయసాయిరెడ్డికి వైసీపీ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)

## పరిపాలనా రాజధానిలో మరిన్ని వాణిజ్య సంస్థలు

### - సీఎంఆర్ మాల్స్‌కి ప్రజలు ప్రత్యేక ఆదరణ- సీఎంఆర్ మాల్ ప్రారంభోత్సవంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి








విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

విశాఖ పరిపాలన రాజధాని కాబోతున్న సందర్భంగా ఇటువంటి వ్యాపార సంస్థలు మరిన్ని రాన్నుయని, ఎప్పటికీ సీఎంఆర్ మాల్స్‌కి ప్రజల ఆదరణ ఎప్పుడు ప్రత్యేకం అని టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆశీలమెట్ట దరి సంపత్ వినాయగర్ ఆలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ బంగారు నగల షోరూంను ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా విశాఖ ప్రపంచ ప్రజల ఆదరాభిమానాలు పొందినదని అన్నారు. ఈ నగర సుందరీకరణకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి చేస్తున్నారని అలాగే ఏపీకి ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు. సీఎంఆర్ లాంటి వాణిజ్య సంస్థల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇటువంటివి మరిన్ని మిగతా 7లో





## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి





విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవీఎంసీ భీమిలి జోన్ ఏమియా స్కూల్ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీచింగ్ మిగతా7లో

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ప్రచారం చేసిన వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, మార్చి 9,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధార ఏపిఈపిడిసిఎల్ సీఎండీ ఆఫీసులో మిగతా7లో



## కార్మిక సంఘ నాయకుడు మంత్రి మూర్తికి నివాళులు అర్పించిన ఎంపీ విజయసాయిరెడ్డి

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగ సంఘాల నాయకుడు మంత్రి రాజశేఖర్ సోదరుడు కార్మిక సంఘ





నాయకుడు మంత్రి మూర్తి కుటుంబ సభ్యులను విశాఖపట్నం గాజువాకలోని ఆయన నివాసంలో రాజ్యసభ సభ్యులు మిగతా 7లో

## సబ్‌డివిజన్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవం

పరవాడ, మార్చి9, ప్రభాతవార్త



సృష్టిలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనువాసరావు అన్నారు. స్థానిక సబ్‌డివిజినల్ పోలీసు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో పనిచేసే మహిళలకు డిఎస్పీ శ్రీనువాసరావు అభినందనలు తెలిపారు. తన వద్ద పనిచేసే మహిళా సిబ్బందితో కేక్ కట్ చేయించి వారికి శాలువాలు తో ఘన సన్మానం నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈసందర్భంగా డిఎస్పీ శ్రీనువాసరావు మాట్లాడుతు తమతో పాటు నిత్యం విధి నిర్వాహణలో సహాయసహకారాలు అందిస్తున్న తమ కార్యాలయంలో మహిళా ఉద్యోగులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారితో కలసి వేడుకలు జరుపుకోవడం షంతోషంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ గెలిపించాలంటూ ప్రచారం

నక్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త



బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ గెలుపుకోసం బీజేపీ కిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జ్ పాకల పాటిరవిరాజు గురువారం అడ్డురోడ్డు మండలం తిమ్మాపురం గ్రామంలో ఎన్నికలప్రచారం గావించారు. పట్టభద్రులు, అలాగే ఉపాధ్యాయుల వద్దకు వెళ్ళి భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోడీ దక్షతతో కూడిన మంచిపరిపాలన ప్రజలకు అందిస్తున్నారని బీజేపీ దేశానికి అందిస్తున్న సేవలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌కు తమతొలిప్రాధాన్యత ఓటువేసి గెలిపించాల్సిందిగా పట్టభద్రులను కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త ధూళినూకరాజు, నూకయ్యశెట్టి, ఎంవిరమణ తదితరులు ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ ప్రచారం

**- పట్టభద్రులు ఎటువైపు మొగ్గుచూపుతున్నారన్న విషయంపై అధికార ప్రతిపక్ష పార్టీలలో గుబులు రేపుతున్న ఓటింగ్**

పాయకరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వాళ్ళు ఏపార్టీవైపు మొగ్గుచూపుతున్నారో అభ్యర్థులకుఅంతు చిక్కడం లేదు. డిగ్రీచదివిన అభ్యర్థులు అంటే ఎన్నోరకాలుగా ఆలోచించి ఎంతో మేధసు ్ల తఅభ్యర్థులకు ఓటు వేస్తారు. పాయకరావుపేట మండలంలో 1680 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయినియోజకవర్గం మొత్తంమీద 5వేలకు పైగా ఓట్లు ఉన్నాయి. ఇంకా పట్టభద్రుల సంఖ్యపేటలఉన్నప్పటికీ కొంతమంది ఓట్లు నమోదుచే యించుకునేందుకు ముందుకు రాలేదు. దీంతఓటర్లసంఖ్య తగ్గింది. అసెంబ్లీ ఎన్నికలలో చదువురాని చాలామంది ఓటువేస్తారు. వీరు ఏపార్టీకి ఓటు వేస్తారన్న విషయం కరెక్టుగా అజ్వర్వుచేస్తే దాదాపుగా అర్థంఅయిపోతుంది. కానీ డిగ్రీచదివిన మేధావులు ఎవరికి ఓటు వేస్థారన్న విషయఅంతుచిక్కడంలేదు. అభ్యర్థులు తరుపున వివిధపార్టీలు విస్తృతంగా ప్రచారం చేసు ్తన్నప్పటికపట్టభద్రులు ప్రచారాలకు ఒత్తిళ్ళకు లోబడి ఓట్లువేసే పరిస్థితులు కనిపించడంలేదు. కులావారీగా ఓట్లు రాబట్టేప్రయత్నం చేస్తున్నప్పటికీ పట్టభద్రులు కులపిచ్చి కంటే భవిష్యత్‌లనిరుద్యోగులకు ఉపయోగపడే అభ్యర్థిని శాసనమండలికి నడిపించే ఆలోచన చేస్తున్నట్లుతెలుస్థోంది. ప్రచారానికి వచ్చి ఆయాపార్టీలు తమపార్టీ అభ్యర్థికి ఓటువేయాలని ఒత్తిడతీసుకువస్తున్నప్పటికీ పట్టభద్రులు వారి ప్రచారాలకు బుర్రలు ఊపు తున్నారే తప్పఓటువేస్తామన్న స్పష్టత మాత్రం వారినుంచి కనిపించడంలేదు. అధికారవైసీపీ పార్టీనుం సీతంరాజు సుధాకర్, టిడిఎ నుంచి చిరంజీవిరావు, బీజేపీనుంచి మాధవ్, వామపక్షాల మద్దతుతంి డిఎఫ్‌నుంచి కోరెడ్లరమాప్రభ తదితరులు పోటీచేస్తున్నారు. అయితే ప్రధానంగా వైసీపీ, టీడీపీఈరెండు పార్టీల మద్దతుతో పోటీచేసే ఆయాపార్టీల అభ్యర్థులకే పాయకరావుపేట నుంచి అత్యధికంగాఓటువేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారపార్టీచేపడుతున్న సంక్షేమపథకాలు ఇటీవలవిశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో అధికమొత్తంలో వచ్చిన పెట్టుబడులతదితర అంశాలు వైసీపీ పట్టభద్రులు ఓటువేసి పట్టం కడతారని వైసీపీనేతలుఆశిస్తున్నారు. వైసీపీ నేతలు ఆశిస్తున్న ఇటీవల జరిగిన గ్లోబల్‌సమ్మిట్‌లో పెట్టుబడుల ప్రభావం తద్వారా నిరుద్యోగసమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు వీటన్నింటినీ నమికొంతమంది పట్టభద్రులు వైసీపీవైపు మొగ్గుచూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రతిపకపార్టీ తెలుగుదేశం అభ్యర్థి చిరంజీవిరావుకు అధికారపార్టీ మీద ఉన్న అసంతృప్తి తమకు ఓటరూపంలో వస్తాయని భావిస్తున్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి మాధవ్‌కు అభ్యర్థి పటఈప్రాంతంలో ప్రధానపార్టీలు అభ్యర్థులతో పోల్చిచూస్తే పెద్దస్పందన కనిపించడంలేదు. అదేవిధంగా పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభపట్ల కూడా ఈమండలంలో పెద్దగా ఆసక్తిచూపడంలేదనప్రచారం జరుగుతోంది. డబ్బుల ప్రభావంకూడా ఎంతోకొంత ఓటర్లమీద చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ అభ్యర్థి పంచుతారనే విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రచారంనకు తగ్గ డబ్బులు పంపిణీ జరగకపోతే వైసీపీ కొంతమైనస్ అయ్యే అవకాశాలు ఉన్నట్టు అభిప్రాయాలువ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పట్టభద్రులు ఓట్లను తమవైపు త్రిప్పుకునేందుకు ఏరకమైన వ్యూహాలు అనుసరిస్థాయో వేచిచూడాలి.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు ఓటువేయాలని పట్టభద్రుల ఎన్నికల్లో చోడిపల్లి శ్రీను ప్రచారం

పాయకరావుపేట రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని రాష్ట్రమత్స్యకారకార్పొరేషన్‌బోర్డు డైరెక్టర్ చోడిపల్లిశ్రీను పట్టభద్రులను కోరారు. తమ తొలిప్రాధాన్యత ఓటును సీతంరాజుసుదాకర్‌కు వేసి గెలుపుకు తోడ్పడాలని పట్టభద్రులకు విజ్ఞప్తిచేసారు. గురువారం మండలంలోని గ్రామాలలో ఉపాధ్యాయులు, పట్టభద్రుల వద్దకు వెళ్లి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అలాగే నవరత్నాల విశిష్టత తదితర అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు చోడిపల్లిశ్రీను తెలియజేశారు.

## రహదారుల భద్రతపై ఏపిఎస్పేటలో అవగాహన ర్యాలీ

కశింకోట మార్చి 9,ప్రభాతవార్త



మండలంలోని ఏపిఎస్పేట గ్రామంలో రహదారుల భద్రతపై అవగాహన ర్యాలి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని సీటు బెల్టు ధరించాలని వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.వి రమణ పీఈటీ నూకరాజు ఏపిఎం యస్ శ్రీనివాసరావు సిసి శ్రీను వివోఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కశింకోట మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని నర్సింగపల్లి ఎలమంచిలి ఏసుగుతోని గ్రామానికి చెందిన వృద్ధుడు నల్లూరు సోమనాయుడు(70) మృతి చెందాడని తుని రైల్వే స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ మరూఫ్ గురువారం తెలిపారు. మృతుడు సోమనాయుడుకి ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. సోమనాయుడు మృతదేహాన్ని తుని రైల్వే హాస్పిటల్ పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు.

## పౌష్టికాహారపు అలవాట్లతోనే సంపూర్ణారోగ్యం

**అంగనవాడికేంద్రాలు, గృహసందర్శనలో సిడిపిఓ విజయకుమారి**

కొయ్యూరు, మార్చి9, ప్రభాతవార్త



పౌష్టికాహారపు అలవాట్లతోనే సంపూర్ణారోగ్యం చేకూరుతుందని కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి అన్నారు. జిల్లాకలెక్టర్, ఐసిడిఎస్ పిడి ఆదేశాలమేరకు గత వారంరోజులుగా మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టుపరిధిలోని వివిధ అంగనవాడికేంద్రాలను సందర్శించి పిల్లల ఎత్తులు, బరువులు తనిఖీచేస్తున్న సిడిపిఓ విజయకుమారి ఇందులోభాగంగా గురువారం మండలంలోని కొయ్యూరు, సూరేంద్రపాలెం, శింగవరం అంగనవాడికేంద్రాలను సందర్శించి పిల్లల ఎత్తులు,బరువులు చూసారు. అలాగే గృహసందర్శన కార్యక్రమంలో భాగంగా స్వయంగా గర్భవతులు, బాలింతల ఇళ్లను సందర్శించిన ఆమె పౌష్టికాహారం తీసుకోవడంవలన కలిగే ప్రయోజనాలు, తీసుకోకపోవడం వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్రతీఒక్క గర్భిణీ, బాలింత విధిగా పౌష్టికాహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగనవాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బారిన పడకుండా ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**కిడ్నీ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులో..**

**దయాలసిస్ ఆస్పత్రి జనరల్ మెడిషియన్ డాక్టర్ సర్వేశ్వరరావు పిలుపు**

పాడేరు,మార్చి 9,ప్రభాతవార్త



కిడ్నీ వ్యాధితీవ్రత పెరుగుతుందని ఈ వ్యాధి బారిన పడకుండా దీని పట్ల అవగాహన పెంచుకోవడం అవసరమని పాడేరు జిల్లా ఆస్పత్రి దయాలసిస్ ఆస్పత్రి జనరల్ మెడిషియన్ డాక్టర్ సర్వేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా పాడేరు నర్సింగ్ కాలేజీ లో కిడ్నీ అవగాహన కార్యక్రమాన్ని దయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జి రామూర్తి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ మధుమేహం అధిక రక్తపోటు వలన కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. సీకెడి స్కినింగ్ పరీక్ష ద్వారా ముందుగా కిడ్నీ వ్యాధిని గుర్తించవవచ్చని ఆయన తెలిపారు. ప్రతీ పది మందిలో ఒకరు కిడ్నీకి సంబందించిన వ్యాధులతో బాధపడుతున్నారని ప్రాథమిక దశలో దీనిని గుర్తిస్తే ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చిన డాక్టర్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో నర్సింగ్ ట్రెనింగ్ కాలేజీ నర్సింగ్ అధికారి జ్ఞానేశ్వరి, దయాలసిస్ టెక్నీషియన్ నాయుడు, హెడ్ నర్సులు సుజాత, జయ, సరోజిని ట్రెనింగ్ ఎఎన్‌ఎంలు ,సిబ్బంది పాల్గొన్నారు

## విధుల నిర్వాహణలో అలసత్వం వహించిన ముగ్గురు ప్రధానోపాధ్యాయులను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ

**పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపంచాలకులు ఐ.కొండలరావు**

పాడేరు, మార్చి 9,ప్రభాతవార్త

విధులకు గైర్హజరు అవుతున్న ఇద్దరు ప్రధానోపాధ్యాయులను సస్పెన్షన్ చేసినట్టు గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు తెలియజేసారు. కొయ్యూరు మండలం పెదమాకవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఎల్‌ఎఫ్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఎం.బాలాకుమారి విధులకు గైర్హజర్ అవున్న కారణంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా విధుల నుంచి సస్పెక్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసామన్నారు. అలాగే హుకుంపేట మండలం భీమవరం గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రధమిక పాఠశాల హెచ్‌ఎం బి.రామారావు కూడా విధులకు గౌర్హజర్ అవుతుండటంతో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు డిడి కొండలరావు తెలిపారు. పాఠశాల విధులకు దుమ్మాకొట్టినా విధి నిర్వాహణలో అలసత్వం వహించినా ఎవరినీ ఉపేక్షించబోమని డిడి కొండలరావు హెచ్చరించారు. అలాగే విధులు నిర్వహణలో అలసత్వం వహిస్తున్న పాడేరు మండలం మలకపాలెం గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శంకరరావును విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారని డిడి కొండలరావు తెలిపారు. విద్యార్థులకు విద్యాభోధన చేయడంలో విధుల పట్ల అలసత్వం వహించనా ఎవ్వరినీ ఉపేక్షించబోమని శాఖాపరమైన చర్యలు తప్పవని ఉపసంచాలకులు కొండలరావు స్పష్టం చేసారు.

## అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

**ఎమ్మెల్సీగా మాధవ్‌దే గెలుపు -కేంద్ర లేబర్ బోర్డు చైర్మన్ జయప్రకాష్**

కొయ్యూరు, మార్చి 9, ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రంలోని సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను పూర్తిగా మోసంచేస్తుందని, అభివృద్ధికావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ను గెలిపించాలని బిజెపినేత, కేంద్రలేబర్‌బోర్డు చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో పర్యటించిన ఆయన స్థానిక బిజెపినేతలతో కలిసి మంప, రాజేంద్ర పాలెంలలోని అల్లూరిస్మారకమందిరాలను సందర్శించారు. అటుపై శింగవరం జెడ్పీగెస్టుహౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ–రాజేంద్రపాలెం, మంపలలోని అల్లూరిసీతారామరాజు స్మారకమందిరాల అభివృద్ధికి ఎమ్మెల్సీమాధవ్ రూ.50 లక్షల చొప్పున నిధులు మంజూరుచేసి ఆధునీకరించారని, కాని రాష్ట్రప్రభుత్వం మాత్రం కనీసం వసతులు కూడా కల్పించలేదన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను పట్టించుకోని రాష్ట్రప్రభుత్వం ఇక ఏజన్సీ అభివృద్ధిని ఏంపట్టించుకుంటుందని? ప్రశ్నించారు. పాడేరులో మెడికల్‌కాలేజి మంజూరు, ఏజన్సీ హైవేరోడ్డు నిర్మాణం ఎమ్మెల్సీమాధవ్ విజ్ఞప్తిమేరకు వచ్చినవేనన్నారు. గిరిజనయూనివర్సిటిని కేంద్రప్రభుత్వం మంజూరుచేస్తే, రాష్ట్రప్రభుత్వం కనీసం స్థలాన్ని కేటాయించడానికి ఇబ్బందిపడిపోయిందన్నారు. గిరిజనుల విద్యకోసమే కేంద్రం ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించిందన్నారు. కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే స్థానిక బిజెపినేతలను గెలిపించుకోవాలని, ఎమ్మెల్సీగా మాధవ్‌కు మొదటప్రాధాన్యతనివ్వాలన్నారు. ఏజన్సీని పర్యాటకంగా అభివృద్ధిచేయడానికి కేంద్రం కట్టుబడిఉందన్నారు. వైసిపిప్రభుత్వ మొత్తం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. గిరిజనాభివృద్ధికి వైసిపిప్రభుత్వం చేసిందేమిటో ఎమ్మెల్యే,ఎంపిలు చెప్పాలని ప్రశ్నించారు. లోకులగాంధీ లేనిలోటు పూడ్చలేనిదని, గాంధీ స్థానే కూడాకృష్ణారావును పార్టీ ఎంపికచేసిందన్నారు. 13న జరగనున్న ఎమ్మెల్సీఎన్నికల్లో మాధవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపినేతలు కూడాకృష్ణారావు, కొండగోకిరి దత్తపుత్రుడు మురళీకృష్ణ, మండలపార్టీనేతలు మురుకుర్తిఅప్పలరాజు, కాకరాపల్లి సుబ్రమణ్యం, అరిమెలరాజు, రీమెలచంద్రరావు, మచ్చలమంగతల్లి తదితరులు పాల్గొన్నారు.

## చక్కగాచదవాలి.. మంచి ఫలితాలు సాధించాలి

**గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**

కొయ్యూరు, మార్చి 9, ప్రభాతవార్త



పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నవేళ పదోతరగతి వి ద్యార్థులు చక్కగా, క్రమశిక్షణతో చదివి, పరీక్షలు చ క్కగారాసి ఉత్తమ ఫళితాలు సాధించాలని పాడేరు ఎ మ్మెల్యే కొట్టగుల్లిభా గ్యలక్ష్మి సూచించారు. గురు వారం మండలంలోని గంగవరంలో చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య స్వగృహంలో జరిగిన ఒక శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అటుపై తిరుగుప్రయాణంలో కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలను సందర్శించారు. విద్యార్థులసంఖ్య, సిబ్బందిసంఖ్య, మెనూఅమలు తదితర వి వరాలను అడిగితెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేకఅభ్యసనా తరగతుల వివరాలను అడిగితెలుసుకుని తగుసూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగుర మేష్ బాబు, జెడ్పీటిసి నూకరాజు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, సీని యర్‌వైసిపినేత గాడిసత్యనారాయణ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సుమర్లసూరిబాబు, సావి త్రి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిసిసి పెట్రోల్ బంకు స్థలాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలన

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున 516 ఈ జాతీయ రహదారి ఎదురుగా బంక్ నిర్మాణానికి రెవిన్యూ అధికారులు ఇచ్చిన సర్వే నెంబరు 287/1 లో 0.30 సెంట్లు స్థలాన్ని గురువారం ఉదయం రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుబం బన్సల్ పరిశీలించారు. గ్రామంతో బాటు బడి, గుడి ఎంతదూరంలో ఉన్నదని తహాశీల్ధారు వైవి.సుబ్రమణ్యాచారిని సబ్‌కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ బంకు నిర్మించగా వెనుక ఎంతభూమి ఉంటుందని చూసారు. జాతీయ రహదారికి ఎంత దూరంలో బంకు స్థలం ఉందని మేప్‌ను పరిశీలించారు. అక్కడ దగ్గరలో రూ.35 లక్షలతో నిర్మిస్తున్న సొసైటీ మార్కెటింగ్ గోడౌన్‌ను సబ్‌కలెక్టర్ చూడటం జరిగింది. సివిల్ సప్లయిస్ మండల లెవిల్ స్టాక్ పాయింట్‌కు స్థలం కావాలని రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి సబ్‌కలెక్టర్‌ను కోరారు. సమగ్ర భూసర్వేపై మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులుతో సమావేశాన్ని నిర్వహించాలని తహాశీల్ధారుకు ఆయన సూచించారు. సర్వేలో ప్రజాప్రతినిధులు తోడ్పాటు అవసరమని వారికి తెలుపాలన్నారు. వివాదాలకు ఆస్కారం లేకుండా సర్వే జరుగాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ శుబంబన్సల్, జిసిసి డియం పార్వతీశ్వరరావు, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ప్రజాప్రతినిధులు ఆగూరి శుభలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, విఆర్వో సీతారపు నానాజీ, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, కలింకోట బుచ్చిరాజు, వీరభద్రరావు, మండల సర్వేయరు సురేష్‌రెడ్డి, సర్వేయర్లు వడుగుల రాంబాబు, కోనా అప్పన్నరెడ్డి పాల్గొన్నారు..

## 108 వాహనంలో ప్రసవం

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు పంచాయతీ బోయిపాడు గ్రామానికి చెందిన కాకూరి చంద్ర (28)సం. మూడో కాన్పు ప్రసవనొప్పులు రావడంతో 108 వాహనం వెళ్ళింది. 108 వాహనంలో మూడో కాన్పుగా మగ శిశువుకి జన్మనిచ్చింది. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తల్లిబిడ్డను చేర్చడం జరిగిందని ఇయంటి అర్జున్, పైలెట్ మరిడిరాజు, ఆశవర్కరు దేవి తెలిపారు.

## రెండు మండలాల మధ్య ఏడేళ్ళుగా పూర్తికాని కిలోమీటరు ప్రమాదకర రహదారి

**పట్టించుకోని పాలకులు : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు**

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి నుండి అడ్డతీగల మండలం డి.భీమవరం వరకూ బిటి రహదారిని 2016సం.లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.6కోట్లు తో టెండర్ ద్వారా ఆర్‌అండ్‌బి శాఖ పర్యవేక్షణలో 15.800కి.మీ. బిటి రహదారి పనులు ప్రారంబించి గొబ్బిలమడుగు కొండపై ఏటవాలు ప్రాంతంలో 1100 మీటర్లు వదిలివేసి మిగతా రోడ్డును పూర్తి చేయడం జరిగింది. ఈఏటవాలు ప్రాంతంలో రహదారికి ఇరుప్రక్కల ప్రమాదకరమైన లోయలుగా ఏర్పడ్డాయి. ఏడేళ్ళు గడుస్తున్నా ఈరహదారిని పూర్తి చేయలేదని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు అన్నారు. కనీసం పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వంలో చేసిన పొరపాటు నేటికీ సరికాలేదన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎస్టిమేట్లను వేసినట్లు తెలిసిందన్నారు. గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాలకు చెందిన గిరిజనులు రాత్రివేళల్లో అత్యవసర పరిసిన్ధతుల్లో వస్తే తిరిగి వెళ్ళడానికి భయపడే పరిస్థితిని అధికారులు ఒక్కసారి చూస్తే తెలుస్తుందన్నారు. జెడ్డంగి, రేవటిపాలెం, దోనెలపాలెం, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం, దొరమామిడి మీదుగా డి.భీమవరం వరకూ ఈరహదారి చాలా ఉపయోగకరమని రామారావు అన్నారు. ఈ రహదారి పూర్తి అయితే అడ్డతీగల మండల కేంద్రానికి రాకపోకలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పట్టించుకుని అసంపూర్తి రహదారి ని పూర్తి చేయించాలని రామారావు తెలియజేస్తున్నారు.

## 185 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల మూడు ప్రభుత్వ ఆసుపత్రులు పరిధిలో గురువారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్‌లో బాగంగా 185 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలను చేసినట్లు వైద్యులు తెలిపారు. లాగరాయి పిహెచ్‌సిలో 35 మందికి వైద్యపరీక్షలు చేయగా, వారిలో ఇద్ధరు హైరిస్క్‌గా గుర్తించామని డా.ఉష తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో శరభవరం సచివాలయం వద్ద 16 మందికి వైద్యపరీక్షలను చేసినట్లు డా.లిఖిత వెల్లడించారు. దూసరపాము సబ్‌సెంటర్ పరిధిలో గల 15 మందికి వైద్యపరీక్షలను చేసామని డా.శ్రీదుర్గ అన్నారు. జెడ్డంగి పిహెచ్‌సిలో 119 మందికి డా.సుజి, డా.యామిని ప్రియదర్శిని వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి వెంకటరమణ, సిబ్బంది నాగలక్ష్మి, సత్యనారాయణ, దుర్గ, మురళి, కుమారి, సరస్వతి, లక్ష్మి ఎఎన్‌ఎంలు ఆశవర్కర్లు పాల్గొన్నారు..

## వెన్నలపాలెంలో భూ ఆక్రమణలు అడ్డుకోండి

**తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన స్థానికులు**

పరవాడ, మార్చి 9, ప్రభాతవార్త

మా గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి అవుతోంది, వాటిని నిలిపివేసి భూమిని సామాజిక అవసరాల కోసం ఉంచండి అంటు వెన్నలపాలెం గ్రామానికి చెందిన కొందరు తహాశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఇటీవల ప్రభుత్వ భూమి ఆక్రమణలు పెరిగిపోయాయని వీటిని నిలుపుదల చేయాలంటు పలువురు రెవెన్యు సిబ్బంది, అధికారులకు ఫిర్యాదులు చేస్తునే ఉన్నారు. ఇటీవల గతంలో తహాశీల్దార్‌లు తొలగించిన ఆక్రమణల్లో మరళ ఆక్రమ కట్టడాలు చేపట్టడంతో మరో మారు గ్రామానికి చెందిన కొందరు తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేసారు. తమ గ్రామంలో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాలని అంటు ఆక్రమణ తొలగింపులో అందరికి ఒకే న్యాయంగా చూడాలని కోరుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో తహాశీల్దార్ ప్రకాశరావు వెంటనే పరవాడ, వెన్నలపాలెం విఆర్‌ఓలను పరవాడ లో ఆక్రమ కట్టడాలు తొలగింపు చేయాలని అదేశాలు జారీ చేసారు. దింతో విఆర్‌ఓలు ఆక్రమణ నిర్మాణాలు గుర్తించే పనిలో పడ్డారు.

## జాకబ్ రాజుకు డాక్టరేట్

గోపాలపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



స్థానిక ప్రశాంతినగర్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు పి.జాకబ్‌రాజుకు గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేసారు. విశ్రాంత ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ అయిన జాకబ్‌రాజుకు అమెరికన్ యూనివర్సిటీ యునైటెడ్ నేషనల్ గ్లోబల్ పీస్ సంస్థ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో పట్టాను బహుకరించి సత్కరించారు. ఫైన్ ఆర్ట్స్ విభాగంలో చూపిన విశిష్ట ప్రతిభకు గాను జాకబ్‌రాజుకు డాక్టరేట్ లభించింది. సంస్థ వైస్ ఛైర్మెన్ డాక్టర్ ప్రతిమ మధు కృష్ణన్ అందజేసారు.

## ఎన్ఎస్‌టిఎల్‌లో వేడుకలు


గోపాలపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మహాపాత్ర మానసి ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న హార్బర్ ఎసిపి ఎస్.శిరీష ప్రసంగిస్తూ అర్ధనారీశ్వరతత్వంతో లింగ సమానత్వ భావనను వివరించారు. ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ బమ్మెర పోతన రచించిన అమ్మలగన్న అమ్మ పద్యాన్ని ఉటంకిస్తూ మహిళల ప్రధాన్యతను కొనియాడారు. ఐఐఎం ఇండోర్ ఫిలాసఫర్ డాక్టర్ శృతి, ఎన్ఎస్‌టిఎల్ ప్రధాన మహిళ వై.లక్ష్మలు ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ స్కేటర్, కూచిపూడి నృత్యకారిణి గుణ ప్రవల్లిక పుష్పలతను ఘనంగా సత్కరించారు. మహిళా కళ్యాణ్ మంచ్ సభ్యులు మనసు అనాధ ఆశ్రమానికి, కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీలకు విరాళాలు అందజేసారు.

## సీతంరాజుకు మద్ధతుగా మంత్రి విడదల ప్రచారం

గోపాలపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సే ఎన్నికల వైఎస్సార్సీపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్ధతుగా గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని స్థానికంగా ప్రచారం చేపట్టారు. శ్రీరామ్‌నగర్, శ్రీనుబాబునగర్, రజకకాలనీ, బాపూజీనగర్, ప్రశాంతినగర్, వుడాకాలనీలలో విఎంఆర్‌డిఎ ఛైర్మెన్ అక్కరమాని విజయనిర్మల, విశాఖ పశ్చిమ నియోజకవర్గ పార్టీ భాద్యుడు ఆడారి ఆనంద్‌కుమార్, జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావులతో కలిసి పర్యటించిన ఆమె పట్టభద్ర ఓటర్లను కలిసి తమ అభ్యర్థికి మద్ధతివ్వాల్సిందిగా కోరారు.

## బయ్యవరంలో మావుళ్ళమ్మ పండుగ - పోటెత్తిన భక్తులు

మాకవరపాలెం మార్చి 9 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బయ్యవరంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ తల్లి పండుగ ఘణంగా నిర్వహించారు. ఈమేరకు గురువారం అమ్మవారి గుడి అత్యంత శోభాయమానంగా అలంకరించడంతోపాటు అలయం నలుమూల విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక అకర ్షణగా నిలిచింది. బయ్యవరం సర్పంచ్ లాలం బాబి జ్జ అధ్వర ంలో నిర్వహించిన పండుగలో గురువారం ఉయదం నుంచే భక్తులు అమ్మవారి ధర్శిన ం కోసం భారులు తీరారు. పశ్చిమగోదావరి ప్రస్తుత కోనసీమజిల్లా బీమవరంలో వెలిన మావుళ్ళమ్మవారు మరలా అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం బయ్యరంలో మాత్రమే వెలిసారని పెద్దలు చెబుతుంటారు. రెండు తెలుగురాష్ట్రాల్లో బీమవరం తరువాత బయ్యవరంలో మాత్రమే అమ్మవారి వెలసారని అందుకే ప్రత్యేక సంతరించుకున్నట్లు స్థానికులు చెబుతుంటారు. అమ్మవారి పండుగ సందర్భంగా బయ్యవరం గ్రామానికి చెందిన విశ్రాంతి గ్రామరెవిన్యూ అధికారి గ్రామపెద్దలు లాలం సూర్యనారాయణమూర్తి కోటీశ్వరమ్మ దంపతులు అమ్మవారికి లక్షా 60వేలు రూపాయిలు విలువ గల రెండున్నర తులాలు బంగారు శతమానం అమ్మవారికి కానుకగా సమర్పించారు. అమ్మవారిని స్వర్గీయ కోమాకుల నారాయణమూర్తిగారి వారసుడు ప్రముఖ సీనియర్ పాత్రికేయులు కోమాకుల మురళీకృష్ణ శ్రీమతి కిరణ్‌ప్రియ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## 11న రాజవొమ్మంగిలో ఉచిత కంటి వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త

ఈనెల 11 తేదీ శనివారం రాజవొమ్మంగి యంపిపి స్కూల్ ఆవరణలో కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. కంటి సమస్యతో బాధపడేవారు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దిరాజు కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన నేషనల్ స్కిల్ ఎక్స్‌పో

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త





ఉగాది పండుగ సందర్భంగా సరికొత్త స్కిల్ కాటన్ వస్త్రాలను చేర్చుకోవాలని ముచ్చటపడుతున్నారా నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఓ జాతీయ స్థాయిలో నేరుగా నేతన్నలు చేతుల్లో అత్యంత అందంగా రూపుదిద్దుకొని బీచ్ రోడ్డులోని హోటల్ నోవాటెల్ వేదికగా ప్రారంభమైంది. విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభించారు. అనేక రాష్ట్రల నుంచి వెడ్డింగ్ సీజన్ స్పెషల్ ప్రఖ్యాత పేరుగన్న 70మంది డిజైనర్స్ వీవర్స్ ది ఎక్స్‌పో లో ఫైనెస్ట స్కిల్ కాటన్, శారీ సూట్ డ్రెస్ మెటీరియల్ ఫ్యాషన్ జ్యూయలరీ మరెన్నో రకాలతో ప్రదర్శన నిర్వహిస్తున్నాం అని తెలిపారు. అద్భుత కళాఖండాలను ప్రదర్శనలో ఉండటంలో హైలెట్ తుస్సార్ సిల్క్ ఈ ఎక్స్ పో మార్చి 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించబడును. ఈ సందర్భంలో కొన్ని క్లాసి సిల్క్ కాటన్ రకాలు పార్టీవేర్స్‌లో హుందాతనం తెచ్చిపెట్టే రకాలు ప్రదర్శనలో ఉంచారు. అస్సాం ముంగా సిల్క్ అత్యంత ఖరీదైన రకాలు కూడా తక్కువ ధరలకు ఎక్స్‌ఫో లో లభిస్తాయి. గుజరాత్ నుంచి కలెక్షన్ చేయబడిన సాంప్రదాయ బంధిని పటోలా శారీ రకాలు గుజరాత్ చరిత్రను తెలియజేస్తాయన్నారు. బనారస్ సిల్క్ వెస్ట్ బెంగాల్ బలూచరీ, ధృకై, జమ్‌దాని కాంతావర్క్ బేలు , లెనిన్ శారీ, ముస్లిం తాంత్ తంగేరీ సిల్క్స్ ప్రదర్శనలో ఉంచబడ్డాయి. పంజాబీ ఫుల్‌కారి వర్క్ సూట్స్ కూడా ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలుస్తాయని తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు ఓటువేయాలని వినతి

జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు సూచనల మేరకు రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాలక సుజాత ఆధ్వర్యంలో 55వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును ఎమె ్మల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేయాలని అభ ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల (263 బూత్) ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మొదటి ప్రాధాన్యతను ఓటువేసి గెలిపించాల్సిందిగా ప్రచారం చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులుగంట్యాడ వరుబాబు, కార్యదర్శి ఎం.అప్పల నాయుడు,జె.ప్రకాష్, సెక్రటరీ ఎం.దేవి పాల్గొన్నారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం

అనకాపల్లి, మార్చి 9, ప్రభాతవార్త



అనకాపల్లి స్థానిక గవరపాలెంలో వేంచేసిఉన్న శ్రీనూకాంబిక అమ్మవారికొత్త అమావస్యజాతర మహోత్సవాలు ఈనెల 20 నుండి వచ్చేనెల 19వ తేదీ వరకు నెలరోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న జాతరను విజయవంతంగా నిర్వహించడానికి రెవెన్యూ డివిజనల్ అధికారితోపాటు వివిధ శాఖల అధికారులతో ఆలయప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.నెలరోజులపాటుజరిగే అమ్మవారి జాతరకుసుదీర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువటిఅసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత వివిధ శాఖలకు చెందిన అధికారులతో గురువారం సమీక్షించారు.దాడి జైవీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఎస్‌పి మళ్ళమహేస్, జిల్లా దేవాదాయ శాఖసహాయ కమిషనర్ బుద్ద మహాలక్ష్మీనాయుడు, ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, జివిఎంసి ఇఇ చిరంజీవి, ఎఇ సుమిత్ర, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీను, అగ్నిమాసక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన శ్రీమరిడిమాంబ జాతర అనుపు మహోత్సవం

అగనంపూడి, మార్చి 9, ప్రభాతవార్త



జివిఎంసి 85వ వార్డు కొండయ్య వలస గ్రామ ఆరాధ్య దేవత శ్రీమరిడిమాంబ జాతర మహోత్సవం సందర్భంగా తెల్లవారుజామునాలయం అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కొండయ్య వలస , పరిసర గ్రామాల భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలు ఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం దగ్గర వాసవి క్లబ్,యూత్ మజ్జిగ, పులిహోర్,బూంది,రస్నా ప్యాకెట్లు ఉచితంగా పంపిణీచేసారు. సాయంత్రం స్థానికంగా ఉన్న రామాలయం ప్రాంగణం నుండి అమ్మవారి ఘటాలూరేగింపు మేళ తాళాలు తప్పెటలు, కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, రంగురంగుల విద్యుత్‌దీపాలతో నిర్వహించారు. అనుపుమహోత్సవం ఘనంగా జరిగింది. గాజువాకనియోజకవర్గం వైఎస్సార్‌సిపి ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి 85వ వార్డు ఇన్‌చార్జి ఇల్లపుప్రసాద్, ఎపిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ,గ్రామ పెద్దలు పిల్లకొండలరావు, విందుల తాతారావు, ఎస్.అప్పారావు, విందుల పాపారావు, శ్రీమరిడిమాంబ బంగారమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు బలిరెడ్డి శ్రీను, పిల్లరమేష్, పామల వసంతరావు, కలవల అప్పారావు,బుదిరెడ్డి అప్పారావు, సిరదాసు దెబ్బరావు, బలిరెడ్డి శేఖర్ బుదిరెడ్డి కన్నారావు,రాము పిల్ల సురేష్ కరణం సంతోష్, పిల్లరామకృష్ణ, పువ్వు రమేష్ వద్దాది శ్రీను బుదిరెడ్డి, పైడిరాజు విందులు, నవీన్ కరణం సన్యాసిరావు, పొలారావు సర్వసిరావు, సాయిన సన్యాసిరావు, గ్రామ పెద్దలు, పురప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి మంత్రుల మాయమాటలు వలలో పడొద్దు-మరోసారి మోసపోవద్దు

## మాజీ ఎమ్మెల్యే బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, మార్చి 9,ప్రభాతవార్త



అనకాపల్లిలో ప్రముఖ మార్గదర్శి చిట్‌ఫండ్ ఉద్యోగులతో మాజీ ఎమ్మెల్యే బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుండిఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులనుమోసం చేసి ఇప్పుడు సవతి తల్లి ప్రేమ చూపించడం చాలా దుర్మార్గం అయినప్పటికి ఉద్యోగులు, నిరుద్యోగయువకులు, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మేపరిస్థితిలో లేరని ఈపరిస్థితుల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించి తీరుతామని జగదీష్ అన్నారు.ఎన్నికలువచ్చేసరికి ప్రజలు, కార్మికులు,ఉద్యోగులు జ్ఞాపకం వస్తారని మంత్రులందరూ అనేక రకాలుగా హామీలిచ్చి చేసుకుపోయి ఉద్యోగులనుమభ్యపెడుతున్నారని మాయమాటలు చెప్పినంతమాత్రాన మాట్లాడి ఏదో రూపంలోఓట్లను కాజేయడానికి చూస్తున్నారని జగదీష్ ఆవేదన వ్యక్తంచేసారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను ముందేరోజు వారిని రెగ్యులరైజేయలేదు.రాష్ట్రంలో రెండు లక్షల కుటుంబాలున్న సిపిఎస్ ఉద్యోగులను గందరగోళపరిస్థితులకు తీసుకొచ్చారు. వారంరోజుల్లోనే సిపిఎస్ రద్దుచేస్తానన్నమాట గాలికి వదిలేసిఇప్పుడు జిపిఎస్ అని ఓపిఎస్ అని అధికారుల కమిటీ అని కాలయాపన చేసుకుంటూ పోతున్నారని విమర్శించారు. ఇదివరకు దుర్మార్గం ప్రతి ఏడాదిజనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి అక్కన్నర ఉద్యోగాలువస్తాయని మాయమాటలుమాట్లాడి యువకుల ఓట్లన్నీ కాజేసారన్నారు. ఈరోజు నాలుగు సంవత్సరాలుగా జాబ్ క్యాలెండర్ ప్రకటించిన పాపాన పోలేదు. సమస్యలపై అవగాహన ఉన్నప్రతిభావంతులు విజ్ఞానవంతులు మేధావి శాసన మండలి వేపాడచిరంజీవిరావుని మీ సహకారంతో గెలిపించి సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు నాయకుడు కాండ్రేగుల సత్యనారాయణ పట్టణప్రధానకార్యదర్శి కొట్నీ రామకృష్ణ, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి బొద్దేడ మురళి పాల్గొన్నారు.

# శెట్టిపాలెంలో ఘనంగా మోదకొండమ్మ ఉత్సవాలు

మాకవరపాలెం మార్చి 9 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం శెట్టిపాలెం శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవోపేతంగా జరిగింది.ఉమేరకు మండలంలోని శెట్టిపాలెంలో వేంచేసిఉన్న మోదకొండమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఈప్రాంత ప్రజలు ప్రత్యేకంగా ఆరాధిస్తుంటారు.శెట్టిపాలెంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలను ఉదయం నుంచే అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు చేసి అమ్మవారికి తీర్థప్రసాదాలు సమర్పించారు. అనవాయితీ మారింది.పండుగలో ప్రత్యేకంగా గురువారం ఉదయం నుంచే మహిళలు భారీగా బారులుతీరి మరీ అమ్మవారిని దర్శించుకున్నారు.పండుగ సందర్భంగా శెట్టిపాలెం గ్రామం నుంచి అమ్మవారి ఆలయం వరకూ భారీ విద్యుత్‌దీపాలంకరణ అత్యంత ఆకర్షణీయంగా మారింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాములునాయుడు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే పండుగలో సాంప్రదాయ పద్ధతిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# సైకో ఫేక్ సీఎం జగన్ ఆగడాలు మితిమీరిపోయాయి

## వీడియో మార్పింగ్ ఫేక్‌నోటీసులతో నన్ను వైసీపీ భయపెట్టేప్రయత్నం చేస్తోంది

## టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

పాయకరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త



సీయం జగన్ రాష్ట్రంలో ఒక సైకో ఫేక్ సీయంగా వ్యవహరిస్తున్నారని అతని ఆగడాలు మితిమీరి పోయాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. గురువారం రాత్రి అనకాపల్లిజిల్లా పాయకరావుపేట పోలీస్‌స్టేషన్లో తాను మాట్లాడిన వీడియోను కొంతమంది మాటలు మార్పుచేసి ఫేక్‌వీడియోలు క్రియేట్ చేసారని అదేవిధంగా ఆఫేక్ వీడియోఆధారంగా తనకు రాష్ట్రపార్టీఅధ్యక్షులు అప్పలనాయుడు నోటీసులు జారీచేసినట్లు ఫేక్‌నోటీస్‌లను క్రియేట్‌చేసి వాట్సాప్ పేస్‌బుక్‌లలో పెట్టి తనను అవమానపరిచేవిధంగా వ్యవహరించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని

పిర్యాదుచేసారు. మహిళాదినోత్సవం సంధర్బంగా తాను అనినట్లు ఒక ఫేక్‌వీడియోను సభలో 2024లో చంద్రబాబును సీయం చేయాలని మహిళలకు పిలుపుఇచ్చానని అయితే ఆవీడియోను మార్పింగ్‌చేసి చంద్రబాబునాయుడుకు బదులుగా జగన్ అనేమాట చేర్చి జగన్ సియం చేయాలని తాను అనినట్లు ఒక ఫేక్ వీడియోను విడుదలచేసారని ఇందంతా వైసీపీ ఆడుతున్న ఫేక్ బాగోతమని విమర్శించారు. తనపై ఫేక్‌వీడియో సృష్టించడమే కాకుండా ఆవీడియోపై టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు అప్పలనాయుడు సంతకరం పోర్జరీచేసి మనోఫేక్‌నోటీస్ వాట్సాప్ పేస్ బుక్‌లలో పెట్టారని ఒకదళితమహిళను ఈవిధంగా అవమానించడం సీయం జగన్‌కు అతని వర్గీయులకు తగదని హెచ్చరించారు. తనలా మాట్లాడే దమ్మున్న మహిళ వైసీపీ పార్టీలో లేదని అందువల్లే నామాటలు మీపార్టీకి అనుకూలంగా మార్చుకుని సైకో ఆనందం పొందుతున్నారని ఇలాంటి తప్పుడు విధానాలకు పాల్పడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పోలీసులు తనకు న్యాయం చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, జూరెడ్డిప్రసాద్, పల్లావిలియంకేరి, వేములపూడి అప్పారావు, గుల్లానాగరాజు, చిక్కాలశ్రీను, కశింకోటసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పీవీఎన్ మాదవ్‌ను గెలిపించండిః రాష్ట్ర కార్యదర్శి మధుకర్‌జీ

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



గాజువాక కోర్టు, ఎంవీఆర్ కాలేజ్, ఏవీకె స్కూల్ వంటి పలు చోట్ల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఎన్నికల ఇంచార్జి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విస్తృత చేశారు. అనంతరం శ్రామిక్‌నగర్ ఎన్నికల కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మధుకర్‌జీ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం బీజెపి వలనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కోడూరు లక్ష్మీనారాయణ, సిరసపల్లి నూకరాజు, ప్రకాశ్‌రెడ్డి, సుబ్బిరామిరెడ్డి, కాశీరాజు, పృద్వీరాజు, గూటూరు శంకర్‌రావు, రోహిణి, లక్ష్మీప్రసన్న, శ్రీదేవి, తోట గంగరాజు, సురేంద్రనాధ్ బెనర్జీ, రాజేశ్వరి, శ్రీరామ్మూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో వైసీపీ జోరుగా ప్రచారం

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 87వ వార్డు వైసీపీ అధ్యక్షుడు బొడ్డ గోవింద్ కోరారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, చిత్రాడ రాజు, ఆడారి శ్రీను, డి.రామిరెడ్డి, ఎల్ఐసీ నాయుడు, గెద్దాడ నాగరాజు, బి.ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ విస్తృత ప్రచారం

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సారధ్యంలో 75వ వార్డు వైసీపీ అధ్యక్షుడు గొందెశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా గురువారం ప్రచారం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దేశ్వరం, ఎస్సీ కాలనీలో గురువారం ప్రచారం సాగింది. వైసీపీ బలపరిచిన అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌కు తమ మొదటి ఓటు ప్రాధాన్యత వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, ములకలపల్లి వెంకటేష్, తోకాడ అప్పారావు, గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, వానపల్లి ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# 'మైనర్లూ'..మీరుకారాదు ససేమిరా 'డ్రైవర్లు'

## రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలి-పోలీసులు

కొయ్యూరు, మార్చి 9, ప్రభాతవార్త



రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతీఒక్కరూ సహకరించాలని, ఇందులోభాగంగా తల్లిదండ్రులు మైనర్లయిన తమ పిల్లలకు డ్రైవింగ్‌కై వాహనాలు ఇవ్వరాదని కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని స్థానిక కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల ఎదురుగా వాహనతనిఖీలు నిర్వహించారు. వాహనాలను ఆపుచేసి క్షుణ్ణంగా రికార్డులను తనిఖీచేసారు. మైనర్లు వాహనాలను నడపరాదన్నారు. అలాగే మద్యంసేవించి ఏ ఒక్కరూ వాహనాలు నడపరాదని, మద్యంసేవించి డ్రైవింగ్‌చేస్తే చట్టరీత్యాచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనచోదకులు విధిగా హెల్మెట్లు ధరించాలని, ఇతర డ్రైవింగ్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబాకు విశేష హారతులు

జగదాంబ,మార్చి 9, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల బైరాగి మఠంలో వేంచేసిఉన్న దక్షిణ శిరిడిసాయిబాబామందిరంలో శ్రీశిరిడి సాయిబాబాకు సాంప్రదాయరీతిలో ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలువిశేష హారతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీషిరిడి సాయిబాబామందిరంప్రతినిధులుగోగుల నూకేశ్వరరావు,సిహెచ్ కృష్ణమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, భక్తులు,స్థానికులు బాబాను దర్శించుకున్నారు.విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు అందచేసారు.

# ధార్మిక సేవకు ఆదిలక్ష్మి ఆదర్శం

జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

శ్రీగీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవకురాలు పి.ఆదిలక్ష్మి సంస్మరణ సభ డాబాగార్డెన్స్ సిఎంఆర్ వెనుకగల సంస్థ కార్యాలయంలో జరగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వై.కృష్ణమూర్తి మాట్లాడుతూ భగవద్గీత, శ్రీవిష్ణుసహస్రనామం, శ్రీలలితా సహస్రనామం ప్రచారంలో ఆదిలక్ష్మి చేసిన ఆధ్యాత్మిక సేవలను మర్చిపోలేమన్నారు.ధార్మిక సేవకు ఆదిలక్ష్మి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీగీతా ప్రచారసమితి సభ్యులు భగవద్గీత శ్లోకాలను సామూహికంగా పారాయణం చేసారు. సంస్మరణ సభలో శ్రీగీతా ప్రచార సమితి ప్రతినిధులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.జగన్మోహనరావు, జివిఆర్ ప్రసాద్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అందర్నీ అరెస్టు చేయాలి

పాయకరావుపేట రూరల్, మార్చి 9 ప్రభాతవార్త

దళితయువకుడు నాగేంద్రను హత్యచేసిన హంతకులు అందర్నీ అరెస్టుచేయాలని సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్‌చేసారు. ఈ విషయంపై 10వ తేదీ శుక్రవారం దళితబహుజన పార్టీడిబిపి అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీసంఘాలు ఆధ్వర్యంలో పాయకరావుపేటలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక ఇందిరాకోలనీనుండి చిత్రమందిర్ ధియేటర్, పంచాయితీ కార్యాలయం మీదుగా జాతీయరహదారి వైజంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.

# రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కొత్తబాటలు

5వ పేజీ తరువాయి

ఉద్యోగాలు లభించనున్నాయని అన్నారు.

**చేయూత తో వ్యాపార బాట పట్టిన 8.6 లక్షల కుటుంబాలు:**

శాశ్వత జీవనపాధికి చేయూత పథకం అందించి అక్క చెల్లమ్మల జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొత్త వ్యాపారాల బాట పట్టాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న లబ్దికి తోడు ప్రముఖ వ్యాపార సంస్థల ద్వారా అదనపు తోడ్పాటు అందించడం జరుగుతోందని ఫలితంగా సంఘాలు 20లక్షల వరకు బ్యాంకు రుణాలు పొందే స్థాయికి చేరుకున్నాయని అన్నారు.

**ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటి వద్దకే వైద్య సేవలు:**

ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే వైద్య సేవలు తెచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి కొత్త భాష్యం చెప్పిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఫ్యామిలి డాక్టర్ విధానం ట్రయిల్ రన్ సూపర్ సక్సెస్ కావడంతో మార్చి 15న పథకం లాంఛనంగా ప్రారంబించనున్నారని అన్నారు.రాష్ట్రంలో 1149పీహెచ్ సీల్లో ఫుల్ టైం డాకర్లు నియమించినట్లు తెలిపారు.

# ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తోంది

5వ పేజీ తరువాయి...

మాట దేవుడెరుగు జీతాలు పొందతున్నారు అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు వల్ల ప్రజలకు కలిగే ఉపయోగం ఏమిటి అన్నది శ్వేత పత్రం ప్రకటించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు నుంచి బీజేపీ శ్రేణులు విజయం దిశగా పని చేస్తున్నాము అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును బీజేపీ కి అనుకూలంగా మార్చుకుంటున్నాము అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించ ప్రజల్లో ప్రచారం చేస్తాం అన్నారు. దేవాదాయశాఖను ప్రభుత్వం దేవ ఆదాయ శాఖగా మార్చేశారు అని ఎద్దేవా చేశారు. అన్నవరం సింహాచలం, శ్రీశైలం దేవస్థానంలకు నిధులు కేంద్రం ఇస్తుంది అని గుర్తు చేశారు. దేవాలయాలపై దాడులు చేసిన దేవాలయాలపై దాడులు చేసిన నిందింతులను అరెస్ట చేయడం లేదు అని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్‌రాజు, బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర, అనకాపల్లి ఇంచార్జి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

5వ పేజీ తరువాయి

అనకాపల్లి విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఎంపి ఎం వి వి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజుతోపాటుగా ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీలు ముస్లింకార్పొరేటర్‌లు ప్రముఖ ముస్లిం కార్పొరేటర్‌లు ప్రముఖ ముస్లిం నాయకులు ముస్లింమత పెద్దలు హాజరు కానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కె వి బాబా, ముస్తఫా దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి

5వ పేజీ తరువాయి

స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌తో మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని దానికి ఉదాహరణ ఈ మధ్య పెట్టుబడి దారుల సదస్సు నిదర్శనం అని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించడం వలన మన విశాఖని మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తాడని తప్పని సరిగా అందరూ మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కి వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారం కార్యక్రమంలో భీమిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా రాజధానిలో మరిన్ని వాణిజ్య సంస్థలు

5వ పేజీ తరువాయి

ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు. సీఎంఆర్ గ్రూప్ సిఎండి మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తొలిసారిగా బంగారు ఆభరణాల ఎక్స్లూజివ్ షోరూమ్‌ను ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఆధునికత వరకు అన్ని రకాల ఆభరణాలు ఇక్కడ అందుబాటులో ఉంచామని తెలిపారు. సీఎంఆర్ జ్యూలయరీ మాల్‌కి స్పెషల్ ఆఫ్ యట్రాక్షన్‌గా సినీనటి హనీ రోజ్ నిలిచారు. షోరూం ప్రారంభోత్సవంలో సందడి చేశారు. ఆమె చూపరులను ఆకట్టుకుని నూతన ఆభరణాలు ధరించి మీడియాకు ఫోజులిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పైడా విద్యాసంస్థల ఛైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఎమ్మెల్యే చిర్ల జగ్గారెడ్డి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు లక్కీ షాపింగ్ మాల్ అధినేత స్వామి మేఘాలయ ఎండి సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చందన బ్రదర్స్ వ్యవస్థాపకులు చందన మోహన్‌రావు, మావూరి వెంకటరమణ, కుమార్డు బాలాజీ, సీఎంఆర్ మేనేజర్ లింగం ప్రతినిధులు మాడ, ఫణి సీఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ప్రచారం చేసిన వై.వి.సుబ్బారెడ్డి

5వ పేజీ తరువాయి

విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రచారం నిర్వహించి సీఎండీ సంతోషరావును ఎలక్ట్రిక్ స్టాఫ్ ను కలిసి మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కిరణ్‌రాజు, దేముడు బాబు, మాస్టర్ అంబటి శైలేష్, అమర్, బల్ల శ్రీను, విశ్వనాదరాజు, శ్రీనివాసరాజు, నూకరాజు, ఆనంద్ చిన్న ధనరాజు, రాజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘ నాయకుడు మంత్రి మూర్తికి నివాళులు అర్పించిన ఎంపీ విజయసాయిరెడ్డి

5వ పేజీ తరువాయి

విజయసాయిరెడ్డి గురువారం సాయంత్రం ఇతర ప్రముఖులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మంత్రి మూర్తి చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. మంత్రి మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఎమె ్మల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైసీపీ వెస్ట్ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్, ఇతర నాయకులు, ఉక్కు కార్మికులు తదితరులు వున్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన బొండా జగన్

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో వడ్లపూడిలో శిధిలావస్థకు చేరిన రోడ్డును జీవీఎంసీ నిధులతో వేయించడం జరిగింది. ఆపనులను స్వయంగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి తను ఎప్పుడు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాతనాయుడు, బొండా అప్పలనాయుడు, కర్రి సన్యాసిరావు, నాగేశ్వరరావు, మింది గోవిందా, చిన్న, శ్రీధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమలనగర్‌లో వరల్డ్ కిడ్నీ డే దినోత్సవం

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



తిరుమలనగర్ సంక్షేమ సంఘం వారి సహకారం ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ యురాలజీ సౌజన్యంతో శ్రీ తిరుమలనగర్‌లో కిడ్నీ వ్యాధుల పై అవగాహన ఉచితంగా బీపీ, షుగర్, రక్తపరిక్షలు వైద్యుల సూచనలతో చేశారు. 250మంది ఈ స్క్రీనింగ్ పరిక్షలు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జోనల్ కమిషనర్ పి.సింహాచలం, వార్డు కార్పొరేటర్ బొండా జగన్, వైసీపీ వార్డు ఇంచార్జి కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జి.రవీంద్రవర్మ, ఎక్జిక్యూటీవ్ డైరక్టర్ డాక్టర్ అమిత్‌సాప్లే, మెడికల్ డైరక్టర్ డాక్టర్ పి.శ్రీధర్, నెఫ్రాలజీ డాక్టర్ వాణి, మార్కెటింగ్ మేనేజర్ అనిల్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం కిడ్నీ వ్యాధుల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు విశ్వేశ్వరరావు, పరమానందం, తోట గోవింద్, భాస్కర్‌రావు, వసంతరెడ్డి, విజయ్‌కుమార్, మహేష్, సత్యనారాయణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళలకు ఘనసత్కారం

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త



జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో ఉన్న వృద్ధ మహిళలను ఎంపిక చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తోట రత్నం మాట్లాడుతూ కష్టం విలువ తెలిసిన వాళ్లు కాబట్టి పేద మహిళలను ఎంపిక చేసానని వారి కష్టం ముందు ఏదీ ఎక్కువ కాదని అన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



పి.ఎం పాలెం, మార్చి 8 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన జిల్లా సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేస్తూ పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలని అన్ని రంగాలలో ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో మహిళలు 80 శాతం వరకు ఉద్యోగాలలో ఉన్నారని వారు ఆర్థికంగా, సామాజికంగా పెంపొందాలని కొనియాడారు. డా.ఎస్.కీవనరాణి మాట్లాడుతూ మహిళలు అస్తిత్వం కోల్పోకూడదని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాజకీయంగా, వైజ్ఞానిక పరంగా, సామాజిక పరంగా రాణించాలని తెలియచేశారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలోని, మహిళ, శిశు అభివృద్ధిశాఖలోని మహిళలు అధికంగా ఉద్యోగ అవకాశాలు కలిగి ఉన్నారని అంగన్వాడీ కార్యకర్తగాను తమ సేవలు నిరంతరం కుటుంబానికి, సమాజానికి అందచేస్తున్నారని తెలియచేశారు. నీలిమ, దిశ ఎస్.ఐ. మాట్లాడుతూ తల్లి దండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే అడ, మగ అనే వివక్ష లేకుండా సమానంగా చూస్తూ, సమానంగా పెంచుతూ సరైనటువంటి స్త్రీ పట్ల సామాజిక అవగాహన కలుగజేయాలని తెలిపారు. జిల్లా మీడియా అధికారి బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు తేడా లేదని, స్త్రీకి సహనం, అభిమానం, ఆత్మీయత ఎక్కువ అని స్త్రీ అనేది ఒక చెల్లి, ఒక అక్క ఒక అమ్మ అనేది ఎంత నిజమో తెలిపారు. ప్రథమ మహిళ ద్రౌపది ముర్ము ఒక స్త్రీ అని, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఒక స్త్రీ అని కొనియాడారు. డా.నిమత మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రకాలుగా ఉన్నతస్థానంలో ఉన్నారని తెలిపారు. డా.ఎన్.రమారెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందున్నారని విశాఖపట్నం మేయర్ ఒక స్త్రీ అని కొనియాడారు. డా.బి.ఉమావతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో, ఆశ కార్యకర్త, వైద్యులు అధికంగా మహిళలే అని కనుక అందరు తమ తమ బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. మహిళలో ఉత్తమ సేవలు అందించన వారు పలువురు మహిళలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చేతుల మీదుగా మెమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బి.జ్యోతి, ఎం.సత్యవతి, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్లు మాట్లాడుతూ తమ జీవితకాలంలో కుటుంబంలో మహిళ పాత్ర గురించి తెలిపారు. ప్రసాద్, రమణి, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త, పలువురు వక్తలు మహిళలు గురించి వారి సేవలు కొనియాడారు. ఎం.ప్రసాద్ పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఇంటర్నల్ విమెన్ కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ సెల్ వైద్య ఆరోగ్య శాఖలో గల మహిళ ఉద్యోగులు ఏమైనా వారి ఉద్యోగ రీత్యా లైంగిక వేధింపులు, మానసిక వేధింపులు వంటివి పరిష్కరించటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సెల్‌కు అధ్యక్షులుగా డా.ఎస్. జీవనరాణి, సెక్రటరీ డా.బి.ఉమావతి, మహిళ ఆరోగ్య అధికారి, మెంబర్లుగా డా.ఎన్.సమత, జిల్లా సమన్వయ కర్త, బి.జ్యోతి, ఎం.సత్యవతి, బి.ఎస్.సుమతి, సయ్యద్ బేగం, బి.నాగేశ్వరరావు, డెమో నిర్ణయించారు.

## గుండెపోటుతో గిరిజన వ్యక్తి మృతి... ఉమ్మడివరం గ్రామంలో విషాదం



వి.ఆర్.పురం, మార్చి 8, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉమ్మడివరం గ్రామంలో బుధవారం గుండెపోటుకు గురై కుర్సం కృష్ణమూర్తి(52) అనే గిరిజనుడు మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం కృష్ణమూర్తి రాత్రి భోజనం ముగించుకొని పడుకున్నాడు. తెల్లవారు జామున బాధితుడి శరీరమంతా చల్లగామారి అపస్మారక స్థితిలోకి వెళ్ళ టాన్ని భార్య జానకమ్మ గుర్తించింది. దీంతో కుటుంబసభ్యులు బాధితుడిని కోతులగుట్ట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించి కృష్ణమూర్తి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కృష్ణమూర్తి అకాల మరణంతో, ఉమ్మడివరం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య జానకమ్మ, ముగ్గురు పిల్లలు దీపిక, దివ్య, రాంబాబు ఉన్నారు.

## ప్రజలు వైసిపి నేతల అసత్యపు ప్రచారాలు నమ్మవద్దు

### రాబోయేది టిడిపి ప్రభుత్వమే...



వి.ఆర్.పురం, మార్చి 8,ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పలు రకాల ప్రజా సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందంటూ, వైసిపి నేతలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి నివాస గృహంలో ఆ పార్టీ ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచంట శ్రీనివాస్‌రావు పార్టీ నాయకులకు రానున్న రోజుల్లో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపై పలు సూచనలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ దొల్లతనాన్ని టిడిపి నాయకులు, కార్యాకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వైసిపి పట్ల రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుందన్నారు. ఇలాంటి తరుణంలో టిడిపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో టిడిపిని అధికారంలోకి తీసుకురావటానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, మెరుగైన ప్యాకేజి, పునరావాసం కల్పించి తీరుతామని జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రానికి ప్రతేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఈ మూడు నెరవేరబోవని, కలగానే మిగులుతాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ మూడు స్వప్నాలు శరవేగంగా జరిగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, సవలం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ళు తాగాలంటే ప్రాణం విడవాల్సిందే..!

### మూగ జీవుల పాలిట మృత్యుకుహోలుగా మారిన వాగులు, వంకలు



వి.ఆర్.పురం, మార్చి 8,ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండల పరిధిలోని వాగులు, వంకలు మూగజీవుల పాలిట మృత్యుకుహోలుగా మారాయి. పొలాల్లో మేతకు వెళ్తున్న మూగజీవులు ఎండకు తిరిగి దాహర్తి తీర్చుకోవటానికి వాగులు, వంకల్లోకి దిగితే, అక్కడ గోదావరి వరదల సమయంలో మేటవేసిన బురద, వండ్రులో చిక్కుకొనిపోయి, రోజుల తరబడి నీరులేక, మేతలేక కుంగి కృసించిపోయి చనిపోతున్నాయి. ఇలాంటి దయానీయ దృశ్యాలు వాగుల వెంబడి పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయని, గొర్రెల కాపరులు చెప్తున్నారు. ప్రస్తుతం మూగజీవులు వాగులు, వంకల వద్ద నీరు తాగాలంటే, ప్రాణం విడవాల్సిందేనన్న చందంగా గొర్రెల కాపరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం గోదావరి వరదల మాటున వచ్చిచేరిన వండ్రు ఇంకెన్ని మూగజీవులను బలితీసుకోనుందో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మాడగడలో ఘనంగా హెూలీ పండుగ.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





అరకులోయ మార్చి 8 ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని మాడగడ పంచాయితీ కేంద్రంలో మంగళ, బుధవారాల్లో హెూలీ పండుగ వైభవంగా జరిగింది. పంచాయితీ వైసీపీ నాయకుడు బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన హెూలీ పండుగలో యువకులతో పాటు గ్రామస్తులు పాల్గొని వైభవపేతంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కాగా హెూలీ సందర్భంగా గ్రామస్తులు స్థానిక పాత్రికేయులు ప్రజాప్రతినిధులకు, పోలీస్‌శాఖకు ఘన స్వాగతం పలికి, వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ వైసీపీ నాయకుడు ఎం.బాలరాజు మాట్లాడుతూ ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది కూడా మాడగడ గ్రామంలో హెూలీ పండుగ అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఇదిలా ఉండగా మాడగడ గ్రామం వద్ద నూతనంగా వెలిసిన పాలసముద్రాన్ని తలపించే మాడగడ హిల్ పాయింట్ దేశ, విదేశీ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. నేడు గూగుల్ మ్యాప్‌లో సైతం మాడగడ గ్రామం పేరు మారు మ్రోగుతుందని, ఇందుకు కారకులైనా పాత్రికేయులు, మీడియా ప్రతినిధులకు తమ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే పాడేరు ఐటిడిఏ తరుపున ప్రోత్సహించిన గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళికి, అలాగే ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిలో రామన్న ఇతర నాయకులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా వేడుకలో భాగంగా ఓల్ పొద్ద పండుగను ఆచార సాంప్రదాయాలతో వైభవంగా జరిపినట్లు తెలిపారు. కొత్త ఋతువుకు స్వాగతం పలుకుతూ గ్రామంలో ఈ వేడుకను జరుగుతామన్నారు. దీనిలో భాగంగా గ్రామం వద్ద నాలుగు వైపులా నాలుగు రాట్లను పాతుతామని, సెంటర్లో ఒక ప్రత్యేక రాటను ఏర్పాటు చేస్తామని, అది ఎటువైపు పడితే అటువైపు పంటలు పుష్కలంగా పండుతాయన్నది గ్రామస్తుల నమ్మకం అని చెప్పారు. రాట పడినవైపు గ్రామస్తులు వేటకు వెళ్లడం ఆనవాయితీ అన్నారు. గ్రామ కమిటీ నాయకుడు మహేష్, గ్రామ పెద్దలు, యూత్ కమిటీ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసిపి ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జిగా కిముడు శ్రీనివాస విశ్వ ప్రసాద్ నాయుడు



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం, విశాఖపట్నం, అనకా పల్లి జిల్లాల ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జిగా కిముడు శ్రీనివాస విశ్వ ప్రసాద్ నాయుడిని నియమిస్తూ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. జోనల్ ఇన్‌చార్జ్‌గా తనపై నమ్మకంతో నియమించిన సీఎం జగన్, పార్టీ అధిష్టానం పెద్దల కు ప్రత్యేక కృతజ్ఞతలు విశ్వ తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం




ఎటపాక మార్చి 8 ప్రభాతవార్త

మండల కేంద్రం ఎటపాక వైటి.సిలో ఏపీఎం స్వామి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు పురుషులతో పోటీపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మండల సమాఖ్య పాలక వర్గ సభ్యులు పార్వతి, శ్రీలత, చిన్నక్క, తమ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభను కనపరచిన గోళ్లగుట్ట సమాఖ్య ప్రెసిడెంట్ రాధని చింతలగూడెం గ్రామ సమాఖ్య పరిధిలోని చామంతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు భద్రమ్మని సిసి కృష్ణవేణి ఎం.ఎం.ఎస్ అకౌంటెంట్ సౌజన్యని శ్రీరామ్‌నగర్ కాలనీ గ్రామ సమాఖ్య విఓఎ భవాని దుశ్శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మండల కేంద్రాల్లో సిపిఎం ధర్నాలు



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం మార్చి 9,10 తేదీల్లో నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎం) పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స ప్రకటించారు. పాడేరు, సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దేశానికి మోదాని ముప్పు అనే పుస్తక కార్యక్రమాన్ని పాడేరు మండల కార్యదర్శి ఎల్.సుందరరావు, డి.బోజ్జన్నతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పి. అప్పలనర్స గిరిజన రిజర్వేషన్ కల్పించే జీఓ నెం.3ను రద్దు చేసి నేటికీ రెండున్నర సంవత్సరాల పూర్తి అవుతున్నా చట్టబద్ధత కల్పించలేదని గిరిజన సలహా మండల్లో తీర్మానం చేసినా, గిరిజన ఎమ్మెల్సీ అసమర్థత వల్ల రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తోందని అన్నారు. జాబ్ క్యాలండర్‌లో గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ నోటిఫికేషన్ లేక గిరిజన యువత తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లో ఎండబెట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రంలో జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటిస్తున్నాం. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారం రోజులలోపు సిపిఎస్ రద్దు చేస్తానని సిఎం జగన్ హామీ ఇచ్చిన హామీని అమలు చెయ్యాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. విశాఖ గ్లోబల్ సమిట్‌లో గ్రీన్ హైడ్రోపవర్ ప్రాజెక్టుపై ఒప్పందం ప్రక్రియను నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లింగేరి సుందర్‌రావు, నాయకులు దురు బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంరక్షణలో లోపాలుంటే ఉపేక్షించను

### విద్యార్థుల సంరక్షణ బాధ్యత హెచ్‌డబ్ల్యూఓలదే -ఆ మెనూ సక్రమంగా అమలు -విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశం



పాడేరు మార్చి 7 ప్రభాతవార్త

విద్యార్థుల సంరక్షణలో లోపాలుంటే ఉపేక్షించనని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ హెచ్చరించారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లాలో ఉన్న వసతి గృహాలు, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హెచ్‌డబ్ల్యూఓల విధులను, బాధ్యతలను స్పష్టంగా వివరించారు. హాస్టల్స్‌లో నిర్వహించవలసిన రిజిష్టర్లను వివరించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. హెచ్‌డబ్ల్యూఓలు ప్రధానోపాధ్యాయుని పరిధిలో విధులు నిర్వహించాలన్నారు. విధులపట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హెచ్‌డబ్ల్యూఓలు వారికి కేటాయించిన నివాస గృహంలో లేదా స్థానికంగా నివాసం ఉండి, విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. వంటగది వద్ద, డైనింగ్ హాలు వద్ద విధిగా మెనూ చార్టులను ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యూఓలు ఎల్.రజని, కె.వి.రమణ, సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలక్టర్ చొరవతో జిల్లా ఆసుపత్రిలోనే సికిలిసెల్ ఎనీమియా, తలసేమియా పరీక్షలు

## ట్రయిల్ రన్ ప్రారంభించిన కలక్టర్, ప్రాజెక్ట్ అధికారి

### స్క్రీనింగ్ నుండి కన్ఫర్మేషన్ వరకు ఆసుపత్రిలోనే -ఇక నుండి కెజిహెచ్‌కు పరుగులు అక్కర్లేదు -ఆసరా పథకం లబ్ధికి జిల్లా ఆసుపత్రి డాక్టర్ల నివేదిక ఫైనల్ చేసేందుకు కసరత్తు చేస్తున్న కలక్టర్



పాడేరు, మార్చి8, ప్రభాతవార్త

జిల్లాలో సికిలిసెల్ ఎనీమియా, తలసేమియా పరీక్షలు జిల్లా ఆసుపత్రిలోనే చేయటానికి అన్ని చర్యలు తీసుకున్నారు. ఇదివరకు ఆయా పరీక్షలకు విశాఖపట్నం కెజిహెచ్‌కు పరుగులు తీయాల్సి వచ్చేది. కెజిహెచ్ దూరం కావటం, జిల్లా గిరిజనులు అమాయకులు, పేదవారు కావటం వారి ఇబ్బందిని గుర్తించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ జిల్లా ఆసుపత్రికి జిల్లాలో సికిలిసెల్ ఎనీమియా, తలసేమియా పరీక్షలకు అవసరమైన మెషినరీ, రిఏజెంట్స్, మౌళిక సదుపాయాలు అందించారు. దానితో జిల్లా కేంద్ర ఆసుపత్రిలోనే స్క్రీనింగ్ నుండి కన్ఫర్మేషన్ వరకు పూర్తి స్థాయి పనులు నిర్వర్తించే అవకాశం కలిగింది. మంగళవారం జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆయా పరీక్షల ట్రయిల్ రన్‌ను ప్రారంభించారు. ప్రతి రోజు కనీసం 50 శాంపిల్స్ సేకరించి పరీక్షించి నిర్ధారణ చేసే స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ లేబరేటరీని చూసి అక్కడకు విచ్చేసిన రోగులు, వారి బంధువులు సంతోషం వ్యక్త పరుస్తూ కలక్టర్, ప్రాజెక్ట్ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి ఎటువంటి సహాయం అవసరమైన ఫోన్ కాల్ దూరంలోనే ఉంటానని, ఏ సమయంలోనైనా కాల్ చేసి మాట్లాడవచ్చని డాక్టర్లకు సూచించారు. జిల్లాలో నాలుగు కేటగిరీల వారిని ప్రాధాన్యతగా గుర్తించటానికి బృందాలను ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలు, 5 నుండి 18సం.ల పిల్లలు, గర్భిణులు, బాలింతలను తొలి ప్రాధాన్యతగా గుర్తించి పరీక్షలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఇప్పటివరకు 2,170 మందిని స్క్రీనింగ్ పరీక్షకు గుర్తించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ వార్డులను తనిఖీ చేసిన కలక్టర్, పిఒ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా ఎన్ఆర్‌సిలో పర్యటించి పసిపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, శిశు మరణాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భిణులు, బాలింతలకు పిల్లల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా.కృష్ణారావు, పేథాలజిస్ట్ డా.రూపకళ, జనరల్ సర్జన్ డా.రవికిరణ్, హెడ్ నర్స్, తదితర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల నిర్వాహకుల ఎంపిక రద్దు

పాడేరు, మార్చి 8,ప్రభాతవార్త

ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు నిర్వాహకుల ఎంపిక రద్దు చేస్తున్నామని ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలక్రిష్ణ తెలిపారు. అనంతగిరి, అరకువ్యాలి, ముంచింగిపుట్టు మండలాల్లో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకుల నిర్వహణకు కోసం ఎంపికను సంబంధించి, హెచ్.పి.సి.ఎల్ వారు నిర్దేశించిన బ్యాంకు గ్యారంటీ 30 లక్షలుగా నిర్దేశించియున్నారని స్థానిక గిరిజన యువతి, యువకులు తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఈ ప్రక్రియపై పలువురు అర్జీలు తెలపటంతో స్థానిక గిరిజన యువతి, యువకులు అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోని ఈ ప్రక్రియను రద్దు చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తులకు రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తిరిగి వారి రుసుమును ఐ.టి.డి.ఏ, కార్యాలయం వద్ద తీసుకోవలసినదిగా కోరుచున్నామని తెలిపారు.

## లగిశపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవం

పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

పాడేరు మండలం లగిసపల్లి గ్రామంలో పంచాయితీ సర్పంచ్ లకే పార్వతమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం అమృత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి, వారికున్న చట్టాలు గురించి మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఆడపిల్ల స్కూలుకి పంపించాలని, 18సం.లు నిండిన తర్వాతే అమ్మాయిలకు పెళ్లి చేయాలని పార్వతమ్మ చెప్పారు. లగిసపల్లి పంచాయితీ వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్, డ్వాక్రా సభ్యులు, అమృత స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసీ మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించిన డిఎం నాయుడు



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

పాడేరు డిపో మేనేజర్ ఆర్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు డిపోలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మహిళా ఉద్యోగులైన డి.ధనలక్ష్మి, పిఎస్ దేవి, ఎస్ పల్లవి, పి.ధనలక్ష్మి, పి సరోజిని, బర్కత్ నిషా, పి.ప్రజ్ఞలకు డిఎం నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఎన్ఎంయు నాయకులు సభ్యులు జిల్లా సెక్రెటరీ, టి రమణ, డిపో ప్రెసిడెంట్ కేఎస్ చలం, సెక్రెటరీ టిజి రావు, ఏఎస్ నారాయణ, వివిఎన్ దొర, బికె రావు, డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి మణికుమారి, మాజీ జిల్లా చైర్‌పర్సన్ కాంతమ్మ, విజయ రాణీలకు ఘనంగా సత్కారం



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో పాడేరులో ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. మాజీమంత్రి ఎం.మణికుమారి, మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి, ఎఎంసి మాజీ డైరెక్టర్ బొడ్డెటి వరలక్ష్మీలకు పూలబొకేలను అందజేసి, శాలువాలను కప్పి ఘనంగా బొర్రా నాగరాజు సత్కరిస్తూ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు.. గిరిజన ప్రాంత అభివృద్ధి మలుపు

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా పాడేరు మండల పాడేరు పట్టణంలోని గల పట్టభద్రులను 153 బూత్ ఇన్‌చార్జెస్ కురుసా రాజారావు, నందోలి ఉమా మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌కి1 ప్రాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ కేంద్ర ప్రభుత్వం ద్వారా పాడేరులో మెడికల్ కాలేజ్ 350 కోట్లతో, ఎన్‌హెచ్ 516 హైవే రోడ్ 370కి.మీ దూరం 1575 కోట్లతో, ఐటిడిఎకు గిరిజన ప్రాంత అభివృద్ధికి నాన్ సబ్ ప్లాన్ నిధులు 850 కోట్లతో మంజూరు చేయించడం జరిగిందని మళ్ళీ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌కి గెలిపిస్తే ఆయిన ద్వారా మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బి.కొండబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



పాడేరు, మార్చి8,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వవనుము చిట్టబ్బాయి ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే ను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.చిట్టిబ్బాయి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువులో, క్రీడలలో, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్.చంద్రకళ, ఇతర మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం

### ఈ కార్యాలయంలో అన్ని సమస్యలే -పెచ్చులూడి పడుతున్న స్లాబ్‌తో పొంచి ఉన్న ప్రమాదం -తిరగని పంకాలు, తోస్తే పడిపోయే కిటికీలు -వర్షం వస్తే అంతా నీటిమయం



కూనవరం, మార్చి 8, ప్రభాతవార్త

కూనవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది. ఈ కార్యాలయంలో అన్ని సమస్యలే తిష్ట వేస్తున్నాయి. స్లాబ్ పెచ్చులు నిత్యం ఊడిపోవడంతో పొంచి ఉన్న ప్రమాదం తోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఇక తిరగని పంకాలు, తోస్తే పడిపోయే కిటికీలు పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఈ కార్యాలయం సిబ్బందితోపాటు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది కూడా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని నిత్యం ప్రజాప్రతినిధుల రాక, సమస్యలతో వచ్చే సర్పంచులు ప్రజలతో రద్దీ గానే ఉంటుందని మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరవుతుంటారని మండల సమస్యలు పరిష్కారానికి, మండల అభివృద్ధికి తీర్మానాలు చేసే ఈ కార్యాలయం సమస్యలతో కొనసాగుతుందని వర్షం వస్తే ఈ కార్యాలయం పూర్తి నీటిమయం అవుతోందని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందోనని భయాందోళనతో ఉద్యోగులు విధులు నిర్వహి స్తున్నారని ఇక ఎంపీడీవో ఛాంబర్, మీటింగ్ హాల్, ప్రజాప్రతినిధులైన జడ్పిటిసి, ఎంపీపీలకు ప్రత్యేక గదులు కూడా అధ్వానంగా ఉన్నాయని స్లాబ్ పెంకులుగా ఊడి పోయి ఊసలు సైతం దర్శనమిస్తున్నా యని గత వరదల్లో పూర్తిగా మునిగిపోయిన ఈ కార్యాలయానికి కనీసం రంగులు కూడా వేయలేదని కాలం తీరిన ఈ భవనానికి కనీసం మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మరమ్మత్తుల పనులకు నిధులు విడుదల చేసి పనులు కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఫణింద్ర రెడ్డిని వివరణ కోరగా మరమ్మత్తుల నిధుల కోసం కలెక్టరేట్‌కు, జిల్లా పరిషత్‌కు అర్జీ పెట్టామని తెలిపారు.

## 38వ రోజు అన్న క్యాంటీన్



యలమంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పార్టీ కార్యాలయం ఎదురుగా 38వ రోజు అన్న క్యాంటీన్ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి ఎన్నారై మహిళ విభాగం వారి ఆర్థిక సాయంతో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు కృషితో మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు సూచనలతో నిర్వహిస్తున్నారు. ఐదు రూపాయలకే తిన్నంత భోజనం అందించడం మాకు చాలా ఆనందంగా ఉందని ఈ పథకం 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నిర్వహించారని మరలా ముఖ్యమంత్రి అయితే అన్న క్యాంటీన్ తెరుస్తారని ప్రజలు ఆశిస్తున్నారన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రకట నాగేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి కే విజయబాబు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, గొర్లె బాబురావు కోన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పార్టీ అధినేత నారా చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్



యలమంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

పట్టణంలో తెలుగుదేశం కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న మహిళ నాయకులు కార్యకర్తల యలమంచిలి తెలుగుదేశం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మహిళలు అందరి చేత కేక్ కటింగ్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ అప్పల చలపతిరావు జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు రాష్ట్ర తెలుగు మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి కడియం అనురాధ నియోజకవర్గ తెలుగు మహిళ పుష్పలత దేవి లాలం శాంతి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



యలమంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలోని బుధవారం మండల మహిళా సమైక్య మెస్సార్ క్రాంతి పథకం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సమైక్య ఈసీ మెంబర్స్ యలమంచిలి కోర్టు టైపిస్ట్ నిర్మలను సన్మానించారు. సమైక్య ఈసీ మెంబర్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్ పాటల పోటీలు రంగోలి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసీ సభ్యులు రుత్తల వరలక్ష్మి జి.రాణి ఏపీఎం అధ్యక్షతన ఈ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని సమైక్య సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



యలమంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిసి కాలేజ్ బాలికల వసతి గృహంలో ఎస్సీ బాలికల గృహంలో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి ఎస్ఎఫ్ఐ మహిళా సెక్రెటరీ ఎం.వెంకట మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఎందుకు జరుపుకోవాలని వాటి ప్రాధాన్యత ఏంటి అనే విషయంపై చర్చించారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ సామాజిక సుధరాన వ్యక్తి పాఠశాల కవి సావిత్రిబాయి 1831 జనవరి 3న భారతదేశంలోని నయాగంలో జన్మించారు. ఆవిడ 1897 మార్చి 10న పూణేలో మరణించారు. సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే పాఠశాల యొక్క మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. దేశంలో మహిళా శిక్షణ కోసం ఒక ప్రధాన పురుషుడు తన భర్త జ్యోతి రామ్ పూలతో కలిసి వారి కింది వర్గాలు ఉన్నతికి అభ్యున్నతికి పనిచేశారని మహిళల హక్కులు విద్యా కోసం పోరాడారని సమాజం సుధారాణి చట్టాలను మహిళలకు మరెన్నో అవకాశాలు కల్పించాలంటూ అదే విధంగా మహిళలు ఎదుర్కొన్న సమస్యలుపై కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలంటూ బాల్య వివాహాలు అత్యాచారాలు అరికట్టాలంటే చెప్పడం జరిగిందని తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ వైస్ ప్రెసిడెంట్ ఎం బాలాజీ ఎస్ఎఫ్ఐ యలమంచిలి మహిళా సెక్రెటరీ జ్యోతి వందన పల్లవి భవాని శ్రావణి మల్లేశ్వరి ఆర్ కేశవ సిహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా జగన్ పాలన



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :** దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రేమపూర్వకమైన పాలనను అందిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షురాలు మారిరెడ్డి ఆశా జాన్ అన్నారు. పార్టీ క్రైస్తవ మైనార్టీ సెల్ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో నగరంలోని సిమ్స్ చర్చిలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్లకు రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి నెలకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ పారితోషికాన్ని ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. అదేవిధంగా విదేశీ విద్యను అభ్యసిస్తున్న క్రైస్తవ మైనార్టీ విద్యార్థులకు ఏడాదికి 5 లక్షల రూపాయలను ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అలాగే జెరూసలేమ్ యాత్ర నిమిత్తం కూడా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో జగన్ లక్ష్యం రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలను గెలిపించడంలో క్రైస్తవ సమాజ మంతా ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అలాగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైకాపా తరపున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి గెలిపించ చాల న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆశా జాన్ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమా వేశంలో జిల్లా సంఘ కాపరుల అధ్యక్షులు కె.జె.ఫిలోమాన్, సిమ్స్ చర్చి అధ్యక్షులు పి.ఆనంద్, నగర అధ్యక్షులు సునీల్, ఎం.ఎ. నాయుడు, కె.మేరీబాయి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 09 మార్చి 2023

## మహిళా సాధికారితే జనసేన లక్ష్యం : గురాన అయ్యలు



**విజయనగరంటౌన్, మార్చి08 (ప్రభాత వార్త) :** సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు స్వావలంబన సాధించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జీఎస్ఆర్ హోటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది స్వర్ణ, వైద్యురాలు కాంచన, ఉపాధ్యాయురాలు పెనుమత్స జయ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా, మహిళా సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. మహిళ అంటే చిన్న చూపు తగదని, సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర అన్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకల భావం (థీం) జెండర్ సమానత్వమని, ఈ ఉద్దేశ్యాన్ని అందరూ పాటించాలని, ప్రతి ఇంటిలో మహిళను పురుషులతో సమానంగా చూడాలన్నారు. ఆడ, మగ పిల్లల్ని తేడాలు లేకుండా పెంచాలన్నారు. సమాన అవకాశాలు, విద్యను, నైపుణ్యాన్ని ఆడ పిల్లలకు ఇచ్చినప్పుడే ఈ థీంను సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణ (బాలు), ఎంటి రాజేష్, ఎ.పవన్ కుమార్, కోలగట్ల తేజ, కంది సురేష్, బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజారావాణా సంస్థ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు జిల్లా ప్రజారావాణా సంస్థ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నేషనల్ మజ్దూర్ యూనియన్, ఎస్‌డబ్ల్యుఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విజయనగరం డిపోమేనేజర్ శ్రీనివాసరావు, ఎస్.కోట డిపో మేనేజర్ రమేష్ పాల్గొని ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడారు. విజయనగరం డిపోమేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. విధి నిర్వహణలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.జి.రాఫిల్, బి.ఎస్.రాములు, డిపో కార్యదర్శి చంద్రమౌళి, డిపో అధ్యక్షులు బి.రామా రావు, యూనియన్ నాయకులు కె.సత్యం, కె.దుర్గరాజు పాల్గొన్నారు. డిపోలో జరిగిన కార్యక్ర మంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ హిమబిందు పాల్గొని మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బి.ఆదినారాయణ, ఎస్.టి.ఐ దుర్యోదన ఎస్.డబ్ల్యు.ఎఫ్ నాయకులు రాములు పాల్గొన్నారు.

## సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటెయ్యండి



**గజపతినగరం మార్చి 8 ప్రభాతవార్త :** వైకాపా పార్టీ బలపరిచిన ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైకాపా పార్టీ నాయకులు, గజపతి నగరం ఉప సర్పంచ్ కర్రి రామ్ నాయుడు, కర్రి నానాజీ కోరారు. బుధవారం పట్టణంలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి ఓటు కోసం వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి.కృష్ణ బి.సత్యనారాయణ, కర్రీ శ్రీను పాల్గొన్నారు. అలాగే పురిటిపెంట పంచాయతీ పరిధిలోని పట్టభద్ర ఓటర్లను ఉప సర్పంచ్ మండల సురేష్ ,మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణము ఆదినారాయణ తదితరులు ఇంటింటికి వెళ్లి పట్టబద్రులను కలిసి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రేగ సురేష్, సన్యాసిరావు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు



**పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాచిపెంట మండలంలో పనుకువలస గిరిజన గ్రామంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం స్ఫూర్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాలూరు రూరల్ సీ.ఐ. ఎస్ ధనంజయరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ మహిళలు యొక్క ప్రాధాన్యత్ను వివరిస్తూ వారి హక్కులను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో తమ తమ ప్రావీణ్యతను కనపరుస్తూ పురుషులకు పోటీగా నిలబడిన మహిళలు ఎంతోమంది ఉన్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మహిళలు అనేక చోట్ల గృహహింసలకు వరకట్నాల వేధింపుల్లో బలైపోతున్నారని వాటిని అధిగమించడానికి మహిళలు నడుంబిగించి పోరాడవలసిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అలాగే బాల్య వివాహాల వలన అనర్థాలను ఆయన వివరించారు. అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారని ఆయన మహిళలు గుర్తు చేశారు. వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉందని వీరికి అండగా పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడు ఉంటుందని సిఐ అన్నారు. స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా మహిళలను ఉద్దేశించి కుమారి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలే ఆమె అన్నారు. ప్రతి మహిళ తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులను చెప్పి క్రమశిక్షణతో మెలిగే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్, సిఐ ధనంజయరావుకు దుస్సాలుతో సన్మానం చేపట్టారు. మాజీ జెడ్పిటిసి మంచాల పారమ్మలకు దుస్సాలువ కప్పి పుష్పగుచ్చాలిస్తూ ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : కేసలి అప్పారావు



**గుర్ల, మార్చి 8ప్రభాతవార్త :** మహిళా మనులంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేశలి అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక కేజీబీవి పాఠశాలను సందర్శించి ఆయన ప్రిన్సిపాల్ ఉపాద్యాయ సిబ్బంది ఉపాద్యాయేతర సిబ్బందినీ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని కోరారు.సమాజంలో అందరూ మహిళలకి అధిక ప్రాధాన్యత, గౌరవం ఇవ్వాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు. మహిళల భద్రతకు అందరూ బరోసా కల్పించాలని కోరారు. ప్రస్తుతం మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రతీ మహిళా తమ తమ రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్యను అభ్యసిస్తున్న బాలలును ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళికా బద్దంగా చదువుకొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపల్ జానకి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను

## మర్యాదపూర్వకంగా కలిసిన అవనాపు విక్రమ్



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :** శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన నేపథ్యంలో అవనాపు విక్రమ్ రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్‌ను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. తాను పార్టీకి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా యూత్ వింగ్ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధిష్టా నానికి అవనాపు విక్రమ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలతో పార్టీని బలోపేతం చేయడంలో యువశక్తిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిపేందుకు కృషి చేస్తానని విక్రమ్ తెలిపారు. యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన అవనాపు విక్రమ్‌ని ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారామ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మెంటాడ స్వరూప్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## టైలరింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**కొత్తవలస, మార్చి 8 ప్రభాతవార్త :** వియ్యంపేట గ్రామపంచాయతీ కొట్టావానిపాలెం గ్రామంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో సబల సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శిక్షణా పరికరాలను కుట్టుమిషన్‌లను రస్త కుంటబాయి వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి సహకరం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ టి ఎస్ ఎస్ కె.పాత్ర పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందాయని తెలియజేశారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఖర్చు దృష్ట్యా కుటుంబంలో భార్యభర్తలు కూడా సంపాదన చాలా అవసరమని తెలియజేశారు. ఈ నేపథ్యంలో మహిళలు శిక్షణ వైపు మొగ్గు చూపాలని ఈ విధంగా వృత్తి నైపుణ్యాలలో శిక్షణలో పొందినప్పుడు ఆదాయం సంపాదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి జెడ్ సీఈవో రామ్ గోపాల్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి ఋణ సదుపాయం కల్పించడానికి బ్యాంకులు సిద్దంగా ఉన్నాయని, బ్యాంకులో గాని ప్రభుత్వరంగ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటవానిపాలెం శిక్షణ యువతలు, సబల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చట్టాల కోసం తెలుసుకోవాలి

### కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రోహిణిరావు




**కురుపాం, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలు చట్టాలు కోసం ముఖ్యంగా తెలుసుకోవాలని కురుపాం ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ మద్ది రోహిణిరావు అన్నారు. బుధవారం మహిళ దినోత్సవం సందర్భంగా కురుపాం కోర్టులో మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పలు చట్టాలపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బరటం చంద్రమౌళి, స్వామి,లీగల్ వలంటీరి లు అందవరపు కోటేశ్వరరావు, గోవింద, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే యూత్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కురుపాం మండలం గ్రామంలో మహిళా దినోత్సవ ఆదివాసీ సంప్రదాయ నృత్యాల,పాటలతో మహిళ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బియ్యాలవలస పంచాయితీ సర్పంచ్ పువ్వల అజ్జరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా శెట్టి పద్మావతి, జి.సుజాత, కురుపాం మేజర్ పంచాయితీ సర్పంచ్ గార్ల సుజాత, కురుపాం మండలం వ్యవసాయ అధికారి పువ్వుల.నాగేశ్వరరావు హాజరయ్యారు, వక్తలు అందరూ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్దికంగా, రాజకీయంగా చైతన్య వంతులుగా తయారైన రోజే దేశం అభివద్ధిచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీయ్యాల వలస పంచాయితీలోని మహిళా సంఘాలు, సొసైటీ కార్యదర్శి షేక్‌గౌస్, మాజీ సర్పంచ్ పత్తి, పాల్గొన్నారు.

## నవధాన్యం సాగు చేద్దాం.. నేల తల్లికి జీవం పోద్దాం



**బొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాలు సాగుతోనే నేలతల్లి సారవంతమైన రైతులకు పంటల ఉత్పత్తి పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ రొంగలి బంగారం తెలిపారు. బుధవారం మండలంలోని దేవుపల్లి, గొల్లుపాలెం, జె.గుమడాం గ్రామాలలో రైతులకు నవధాన్య సాగు చేద్దాం -నేలతల్లికి జీవం పోద్దామనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రొంగలి బంగారం మాట్లాడుతూ మండల వ్యవసాయాధికారి మల్లికార్జునరావు, డిపిఎం ఎం.ఆనందరావు ఆదేశాలు మేరకు ఈ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి పంట వేయడానికి 45 రోజులు ముందు, ఒక ఎకరాకు 13 కేజీలు నవధాన్యాలు వేయడం వల్ల భూమి గుల్ల బారడమే కాకుండా నీటిని బాగా పీల్చుకుంటుందని గుర్తు చేశారు. రబీలో నీటి ఎద్దడికి పంట నిలబడుతుందని, భూమిలో సేంద్రీయ కార్బనం పెరిగి సూక్ష్మ జీవులు వృద్ధి చెంది సహజ పద్ధతిలో పంటకు పోషకలు అందిస్తాయన్నారు. పోషకాలు భూమిలో కలపడం వల్ల భూమికి 30 రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు అందుతాయని దీనివల్ల వరి అన్నం, కూరగాయల తినన వారికి పోషకాలు అంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతోందన్నారు. వ్యవసాయంలో రైతులకు సాగు ఖర్చు తగ్గుతుందని ఆమె అన్నారు. భూమిని నవధాన్యాలతో కప్పి ఉంచడం వల్ల పచ్చని మొక్కలు వాతా వరణంలోని కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి భూమిలోకి చేరవేయడం వల్ల భూతాపం తగ్గుతుందని అన్నారు. అనంతరం నవధాన్యాలు సాగునేల తల్లికి బాగు, నవధాన్యాలు వేయండి భూసారం పెంచండి, నవధాన్యాలు వేయండి అదిక దిగుబడులు సాధించండనే నినాదాలతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాపాక అచ్చంనాయుడు, ఐసిఆర్‌పి మీనాకుమారి, సౌమ్య, రామునాయుడు, కృష్ణ, గ్రామ పెద్దలు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గరుగుబిల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, ఎంపిటిసి నారా యణమ్మ, మండల సమాఖ్య అధ్యక్షుడు గంట లక్ష్మి, ఓఎలు స్వాతి, గౌరి, వరలక్ష్మి, సుజాత, ఉష, కల్యాణి, మండల అకౌంటెంట్ శాంతిలను దుశ్శాలువాతో సన్మానించి మోమెంటోలు అందజేశారు.

## ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ



**శృంగవరపుకోట, మార్చి08 (ప్రభాత వార్త) :** ఎస్.కోట వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావుపై నియోజకవర్గంలో రోజు రోజుకూ అసమ్మతి సెగ పెరుగుతుంది. మొన్నటి వరకు ఎస్.కోట మండలంలో ఇప్పుడు లక్కవరపుకోట మండలంలో అలాగే జామి, వేపాడ, కొత్తవలస మండలాల్లో కూడా ఎమ్మెల్యే కడుబండిపై కనపడని అసమ్మతి నెలకొంది. అలాగే ఎమ్మెల్సీ రఘురాజు వర్గంతోనూ విభేదాలు ఇలా అన్ని విధాలుగా ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ ఒకరకంగా తారాస్థాయికి చేరింది. ఇక పార్టీకి సంబంధించి సీనియర్ నేతలను పట్టించుకోకపోవడం పార్టీ సమావేశాలకు పిలవకపోవడం వర్గవిభేధాలతో ఎమ్మెల్యే కడుబండికి అసమ్మతి సెగ రాజుకుంటుంటోంది. ఈమేరకు లక్కవరపుకోటలో బుధవారం ఎమ్మెల్యే కడుబండిపై మండలంలో పార్టీ సీనియర్ నాయకులు కురాకుల సూర్యారావు (సూరితాత) ఆధ్వర్యంలో ఆయన ఇంటివద్ద నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అసమ్మతి నేతలు, కార్యకర్తలతో అసమ్మతి సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కడుబండి తీరుపై అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళేందుకు అసమ్మతి సభను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కడుబండి తీరుమారకపోతే తరువాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సభలో పార్టీ నేతలు, కార్యకర్తలు నుంచి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అయితే ఈ విషయం ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి తెలియడంతో ఆయన ఆదేశాలు మేరకు ఎమ్మెల్సీ రఘురాజు చొరవతో అసమ్మతి సభ వాయిదా వేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరగ నుండడంతో సభ వాయిదా పడిందని, ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత ఎస్.కోట నియోజకవర్గం అసమ్మతి నేతలు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారని సమాచారం. మొత్తం మీద ఎస్.కోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండిపై చాపకింద నీరులా అసమ్మతి సెగ రోజురోజుకు తారస్థాయికి చేరుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి ముందుముందు ఎమ్మెల్యే కడుబండిపై ఈ అసమ్మతి సెగ ఏస్థాయికి చేరుకుంటుందో చూడాల్సిందే.

### మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులను చేయడమే

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :** మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులను చేయడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని పథకాలను మహిళల పేరిట మంజూరు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. మహిళా సాధికారతకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి జరుగు తుందన్నారు. అందువల్లనే మహిళలు ఎంతో ఆనందంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంత భరోసా గా ఉన్నారన్నారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టాన్ని తెచ్చి, ప్రత్యేకంగా జిల్లాకొక దిశా పోలీస్ స్టేషన్లను నెలకొల్పారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసిన చంద్రబాబు మోసం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత డ్వాక్రా రుణాలను దశలవారీగా మాఫీ చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. అందువల్లనే జగన్మోహన్ రెడ్డి పట్ల మహిళలకు నమ్మకం ఏర్పడిందని అన్నారు. పొదుపు సంఘాలను విస్తృత పరిచి మహిళల కుటుంబాలలో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని అధికం చేసిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైయస్సార్ ఆసరా, చేయూత, భరోసా వంటి పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రతి ఒక్క పేదవానికి సొంతటికలను సహకారం చేసే దిశగా మహిళల పేరిటే ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మనసున్న ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. సుమారు 3 కోట్ల 54 లక్షల మంది మహిళల ఖాతాలకు నేరుగా 83,590 కోట్ల రూపాయల నగదును జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేశారని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా 50 శాతం కన్నా పైగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని గుర్తు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మహిళలందరూ ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. జిల్లాకు చెందిన మహిళకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడమే కాకుండా ??ం మంత్రులుగా మహిళలనే ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించేందుకు అవసరమైన అన్ని చర్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్నారని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మూకల కస్తూరి, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా పయనించాలి



**పార్వతీపురం, మార్చి 8 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అను గుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సహాయంగా మహిళ సాధికారతే లక్ష్యంగా పయనించాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామో దర రావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌సిఎం కార్యాలయ ఆవరణలో సమాజంలో మహిళల కీలక పాత్ర, వరకట్నం నిషేదం, మహిళల హక్కులు, లింగ వివక్షత, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ ఒక గృహిణి మాత్రమే అనే పదానికి తావు లేకుండా సమాజంలో అందరూ సమానమే అనె విధంగా ప్రతి రంగంలోనూ మహిళలు ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక మానసిక బలహీనత లను అధిగమిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పోటీ తత్వం పెంచుకోవాలన్నారు. రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను అమలుపరిచే విధంగా అన్యాయం జరిగిన ప్రతి ప్రాంతంలో సంఘటితంగా ఎదుర్కోనాలని సూచించారు. మహిళకు చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కేతిరెడ్డి విజయ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని అన్నారు . మహిళల హక్కులు వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞ నారాయణ, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, న్యాయవాదులు ,ఐసిడిఎస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్



**గుర్ల, మార్చి 9ప్రభాతవార్త :** మండలం గుజ్జింగివలస గ్రామంలో శ్రీ సంపత్ గణపతి శ్రీ సుబ్రహ్మణ్య సహిత శ్రీ రామ దర్బార్ ఆలయం ప్రతిష్టా మహోత్సవం గత మూడు రోజులుగా ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో గురువారం ఆలయంలో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను ఆలయ వ్యవస్థాపకులు అట్టాడ చిన్నంనాయుడు,ఆదిలక్ష్మి దంపతులు, సాదర స్వాగతం పలికారు. అర్చకులు పుల్లేటి మోహనారావు శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఈ కార్యక్రమం నకు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మీ, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను ప్రత్యేక జానపద నృత్యాలతో ఊరేగించారు. కార్యక్రమంలో పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులిరాజు) ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు , డిఎల్ డిఎ చైర్మన్ బంగారు నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిది చిన్నారావు, తోట తిరుపతిరావు, గ్రామ పెద్దలు అట్టాడ రామ కృష్ణ, రెడ్డి అప్పలనరసయ్య, రెడ్డి మురళిధరరావు, వెంపడాపు సూర్య నారాయణ, గొర్లి రామునాయుడు, అట్టాడ అప్పల రాజు తదితర ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వివాహితపై లైంగిక దాడి



**రాజాం, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలో వి.ఆర్.అగ్రహారం గ్రామంలో నివాసముంటున్న వివాహితపై అదే గ్రామానికి చెందిన యువకుడు అఘా యత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. వి.ఆర్.అగ్రహారం గ్రామంలో ధర్మాన లలిత (25), వివాహిత భర్త పిల్లలతో సజీవనం సాగిస్తుంది. అదే గ్రామానికి చెందిన గెడ్డపు మోహన్‌రావు గత కొంత కాలంగా ఆమెను లైంగికంగా వేధిస్తుండేవాడు. గురువారం ఎవరూలేని సమయంలో అదును చూసుకుని ఇంటిలోనికి చొరబడి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఆమెను గాయపరిచి పారిపోయాడు. పక్కనే ఉన్న సమీప బంధువులు ఆమెను చూసి దగ్గరున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై వైసీపీ నాయకులు ముమ్మర ప్రచారం



**సాలూరు, మార్చి 9 ప్రభాతవార్త :** ఈ నెల 13 తేదీన జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జేసిఎస్ పట్టణ కన్వీనర్ గిరి రఘు ఆధ్వర్యంలో 22వ వార్డు తెలగావీధిలో వైసీపీ శ్రేణు లతో కలసి విస్తృత ప్రచారం చేపట్టారు. గురువారం ఉదయం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయిన్‌లో వార్డులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి పట్టభద్రులను కలిసి రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు అలాగే పేద ప్రజలకు సంక్షేమ పథకాలపై వివరించారు. అంతేకాకుండా వైఎస్సార్ పార్టీ తరఫున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్స్ రాపాక మాధవ రావు, గొర్లె వెంకటరమణ, బలభద్రుని. శ్రీను, పప్పల లక్ష్మణ, వైకాపా సీనియర్ నాయకులు, జరజాపు సూరిబాబు, యర్రా దాలినాయుడు, కస్తూరి రామకృష్ణ పిరిడి రామకృష్ణ కొలకోటి రమేష్, మద్దిల గోవింద, రౌతు సురేష్, పిట్టా వాసు, గిరి చిన్నిదొర, పట్టణ వైస్సార్సీపీ అధికార ప్రతినిధి మండవిల్లి బద్రి పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గెలుపునకు సహకరించాలి

### – జనసేన నాయకులు అయ్యలను కోరిన బీజేపీ నాయకులు



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 9 ప్రభాతవార్త :** విజయనగరంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ నగరం జిల్లా జనసేన నాయకులు గురాన అయ్యలను విజయనగరం భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి పావనీ, అసెంబ్లీ బీజేపీ ఎన్నికల కన్వీనర్ ఇమంది సుధీర్ కలిశారు. ఈనెల 13న జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో జనసేన బలపరచిన భారతీయ జనతాపార్టీ అభ్యర్థి మాధవ్‌కు మద్దతుగా సహకరించాలని కోరారు. దానికి గురాన అయ్యలు సానుకూలంగా స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, బిజెపి పొత్తులో భాగంగా మాధవ్ గెలుపునకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అయ్యలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



**సంతకవిటి, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలో కృష్ణంరాజు గ్రామానికి చెందిన దాసరి పవన్ (20) విద్యార్థి పాలకొండ గ్యాస్‌ఆఫీస్ దగ్గరలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆయన స్వగ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పాలకొండ పట్టణంలో ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. పాలకొండ పట్టణంలో స్నేహితు లతో కలిసి కేటరింగ్ వ్యాపారం చేస్తూ చదువుతున్నాడు. అయితే రోడ్డు పక్కనే నిలబడి ఉన్న పవన్‌ను లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. పాలకొండ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పవన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు తీవ్ర విషాదానికి గురయ్యారు. మృత్యుడికి తల్లి తండ్రి ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు.

## రాకోడులో సామూహిక సీమంతాలు



**విజయనగరం రూరల్ మార్చి 9 ప్రభాతవార్త :** రాకోడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా గురువారం సామూహిక సీమంతాలు జరిగాయి. సత్యసాయి సేవా ట్రస్ట్ (ఉడా కాలనీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 90 మంది గర్భిణీలకు సీమాంతాలు చేశారు. పిహెచ్‌సి వైద్యాధికారులు. ఎం.జగదీష్, శ్రావణి, సిహెచ్‌ఓ మాణిక్యం, ఎంపిహెచ్‌ఇఓ రాజు, పిహెచ్ఎన్ రాముడమ్మ ,సూపర వైజర్లు శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు, జయ, కళావతి, సత్యవతి, హెల్త్ అసిస్టెంట్లు చిన్నారావు,కృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ ట్రస్ట్ సభ్యులు విందు ఏర్పాటు చేశారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**వీరఘట్టం, మార్చి 9 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలోని చిట్టపుడి వలస జంక్షన్ వద్ద గల సత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా కేంద్రం ద్వారా మండలంలోని గర్భిణీ స్త్రీలకు భోజనంతో పాటు బలమైన పౌష్టికాహారాన్ని అందించి వారి పట్ల తమకున్న ఔన్నత్యాన్ని చాటుకున్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ప్రాథమిక తనిఖీలు నిర్వహించిన అనంతరం 60 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు పౌష్టాకాహారాన్ని అందజేశారు. శ్రీకాకుళంకు చెందిన గురజాడ విద్యాసంస్థల అధినేత గుంట్రెడ్డిస్వామి నాయుడు ఆధ్వర్యంలో గల ఐదు నెలలుగా గర్భిణీల ఆరోగ్యానికి అండగా ఉండి ఈ ప్రాంత ప్రజలు మన్ననలు అందుకుని ఆయన చేస్తున్న సామాజిక సేవలకు జేసేలు పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్, డాక్టర్ పి.ఉమామహేశ్వరితో పాటు సత్యసాయి సభ్యులు పాల్గొన్నారు.

## స్కూటీ అంతర్భాగంలో నాటు సారా రవాణా

### నాటు సారా, స్కూటీ వాహనం స్వాధీనం – ఇద్దరు అరెస్ట్, మరో వ్యక్తిపై కేసు నమోదు



**పార్వతీపురం రూరల్, మార్చి 9 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ యల్.ఉపేంద్ర ఆధ్వర్యంలో పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామానికి చెందిన సంతోష్ అలియాస్ వంశీ అను వ్యక్తి ఒడిసా రాష్ట్రం అలమండ నుంచి నాటు సారాప్యాకెట్లును తీసుకొని వచ్చి సదురు గ్రామంలో అమ్ముతున్నాడనే సమాచారం మేరకు గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టి వంశీ అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్కూటీని తనిఖీ చేయగా ఎవరికీ అనుమానం రాకుండా డిక్కీలో కాకుండా స్కూటీ బాడీ ముందు బాగంలో, ఇంజిన్ దగ్గర అడుగు బాగంలో చాలా తెలివిగా నాటు సారా ప్యాకెట్లు అమిర్చి రవాణా చేస్తూ అమ్ముతున్నాడు. సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి 250 నాటుసారా ప్యాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని, కేసుకు సంబంధించిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్రిష్ణపల్లి సమీపంలో పాతరెల్లివీదికి చెందిన సొండి సాయి అను వ్యక్తిని అరెస్ట్ చేసి 100 సారా ప్యాకెట్లు, 20 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర, ఎస్ఐలు శేఖరం, రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



**గరివిడి, మార్చి 9 ప్రభాతవార్త :** పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గరివిడి మండల పెన్షనర్ల అసోసి యేషన్ అధ్యక్షుడు యజ్జిపురపు సత్యం ఆధ్వర్యంలో గురువారం గరివిడి తహ శీల్దార్ టి.గోవింద్‌కి, చీపురుపల్లి సబ్‌ట్రెజరీ అధికారికి పెన్షనర్ల సంఘ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పిలుపు మేరకు మెమోరాండం సమర్పించిన పెన్షనర్లు ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సకాలంలో పెన్షర్లు అందివ్వాలని, బకాయి కరువుభత్యం, వైద్య సౌకర్యం కల్పించాలని విన్నవించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కల్యాణం పాపారావు ఉన్నారు.

## సీఎం జగన్‌నే ఎన్నికల కమిషనర్‌గా నియమించాలి

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, మార్చి 9 ప్రభాతవార్త :** సీఎం జగన్‌నే ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తే బాగుంటుందని ఇటు సీఎంగా అటు ఎన్నికల కమిషనర్‌గా రెండు పదవులు ఉంటే రాష్ట్రాన్ని వందేళ్లు పరిపాలించుకోవచ్చునని మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే కోళ్ల విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అతి అవినీతి,దౌర్జన్య,రాక్షస పరిపాలన సాగిస్తుందని ఆమె ఆరోపించారు. జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీపార్టీ అప్పుడే బోగస్ ఓట్ల చేర్పులకు అక్రమాలకు పాల్పడు తుందని ఆమె ఆరోపించారు.చదువులేనివారిని అలాగే ఆటో డ్రైవర్లను పట్టభద్రుల ఓటర్లుగా నకిలీ ఓట్లను సృష్టిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండడంతో ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవలేక వైసీపీ పార్టీ బోగస్ ఓట్లను సృష్టిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్, అలాగే ఎమ్మెల్యే, ఎంపీ ఉప ఎన్నికల్లో కూడా వైసీపీ అక్రమాలకు పాల్పడి అభ్యర్థులను గెలుపించుకున్నారని ఆరోపించారు. అయితే అప్పుడు వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ ఎన్నికల అధికారులు కనీసం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తిరుపతి, ప్రకాశం, తూర్పు రాయలసీమ జిల్లాల్లో కూడా వైసీపీ ప్రభుత్వం నకిలీ ఓట్లు సృష్టిస్తున్నా ఇప్పుడు కూడా ఎన్నికల అధికారులు చోద్యం చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మరి ఇటు సీఎంగా అటు ఎన్నికల కమిషనర్‌గా జగనన్నే రెండు పదవులు నిర్వహిస్తే బాగుంటుందని ఇక ప్రతిపక్షం ఉండదని రాష్ట్రంలో సీఎం జగన్ నచ్చిన విధంగా పరిపాలించు కోవచ్చునన్నారు. వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం అక్రమంగా చేర్పించిన బోగస్ ఓట్లును తొలిగించాలని లేకపోతే టీడీపీపార్టీ ఉధ్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, నాయకులు ఇందుకూరి శ్రీనువాసురాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపే ప్రధాన ధ్యేయం

### జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రతిభా భారతి



**వంగర మార్చి09 (ప్రభాతవార్త) :** తెలుగు దేశం పార్టీగెలుపే ప్రధాన ధ్యేయమని, చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎంఎల్‌సి వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలని కావలి ప్రతిభా భారతి అన్నారు. విభేదాలను పక్కన పెట్టి టీడీపీ గెలుపే ప్రధానమన్నారు. గురువారం ఆమె శివ్వాంలో వివహ వేడుకల్లోను, టీడీపీ గ్రాడ్యుటి ఎమ్మెల్సీ అభ్యర్థిని చిరంజీవిని గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, చంద్ర బాబునాయుడు ఎవరికి సీటు ఇస్తే వారిని గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. ఎంఎల్‌సిగా వాకాడ చిరంజీవిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నాయకులకు సూచించామన్నారు. బాగా చదువుకున్న, మంచి వ్యక్తి, అందుబాటులో ఉన్నటు చిరంజీవిని అందరం కలిసికట్టుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ప్రజలను, రైతులను జగన్ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వకుండాను, ప్రభుత్వ పెన్సనర్లకు సకాలంలో పెన్షను అందివ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందరికీ ఇబ్బంది పెడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. టీడీపీ ప్రజల పార్టీ అని, చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఆయన పెట్టిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా ఎం.శీతారాంపురం, శివ్వాం, తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవికి ఓటు వేయాలని ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఈమండలంలో గల శివ్వం గ్రామంలో ఉనుకురు మాజీ సర్పంచ్ తెంటు కృష్ణంనాయుడు, భూలక్ష్మి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ప్రతాప్,అనురాధ నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ పైల వెంకటరమణ, రేగిడి మాజీ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కిమిడి వినయ్‌కుమార్, పోనుగుటవలస మాజీ సర్పంచ్ శాసపు కేశవనాయుడు, మారేడుబాకా సర్పంచ్ దుప్పలపూడి నాగేశ్వరరావు, గేదెల అప్పలనాయుడు, శ్రీధర్‌నాయుడు, తాడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

### – రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి



**సాలూరు, మార్చి 9 ప్రభాతవార్త :** సాలూరు మండలం చాపరాయివలస గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశామని రూరల్ ఎస్.ఐ.ప్రయోగమూర్తి స్థానిక విలేకరులకు తెయజేశారు. గురువారం ఆయన చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి చాపరాయివలస గ్రామం సరి హద్దులో గత రాత్రి కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమా చారం మేరకు సిబ్బందితో అక్కడికి వెళ్లామన్నారు. జూదం ఆడుతున్న సాలూరు పట్టణానికి చెందిన ఎస్.ఈశ్వరరావు ఎం.శ్రీనివాసరావు, పి.ఎన్.బొడ్డవలసకు చెందిన టి.సురేష్, రామభద్రపురానికి చెందిన కె.లక్ష్మణ, సీతానగరానికి చెందిన యు.సురేష్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 35, 690 రూపాయలు, 5 సెల్ ఫోన్లు, 4 బైకులు సీజ్ చేశామని తెలిపారు. ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలియజేశారు.

## పలు పోలీస్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ ఎస్పీ



**రాజాం, మార్చి 9 ప్రభాతవార్త :** రాజాంలో ఉన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్‌ను గురువారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్ సందర్శించి మహిళా పోలీసులకు తమ బాధ్యతలు పట్ల పలు సూచనలు వివరించడం జరిగింది. నాటుసారా, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వాటిపై ఏమైనా సమాచారం ఉంటే ఎస్ఈబీ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అనతరం మహిళా పోలీసులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.




**విజయనగరం, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను రాజకీయపక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయా? ఈ ఎన్నికలు ప్రజాభిప్రాయానికి ప్రామాణికంగా భావిస్తున్నాయా? ఈ ఎన్నికలతో తమ సత్తాని అధికార పక్షానికి చూపేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయించాయా? ఈ ప్రశ్నలకి సమాధానం అవుననే వస్తోంది. ఎందుకంటే రాజకీయ పక్షాలన్నీ నిర్వహిస్తున్న ప్రచారం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. మునుపెన్నడూ లేనివిధంగా రాజకీయ పార్టీల నేతలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలంటే ఎవరికీ తెలిసేది కాదు. అసలు ఓటు వేసే వారు కూడా ఆసక్తి చూపేవారు కాదు. ఎన్నికల రోజున మాత్రమే కొంచెం హడావుడి కనిపించేది. అది కూడా పోటీ చేసే అభ్యర్థులు మాత్రమే కనిపించేవారు. రాజకీయ పక్షాల ప్రమేయం అంతంత మాత్రంగానే ఉండేది. ఎక్కడా కూడా రాజకీయ పక్షాల జాడ కనిపించేది కాదు. ఫలానా రాజకీయ పక్షం బలపరిచిన అభ్యర్థి పోటీ చేస్తున్నారనే వాదన వినిపించేది. అంతకుమించి ఎన్నికల హడావుడి కనిపించేది కాదు. కాని ప్రస్తుతం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. రాజకీయ పక్షాలు ప్రత్యక్షంగా బరిలోకి దిగడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

**ప్రతిష్టాత్మకం :**

అధికారపక్షంతో సహా మిగిలిన రాజకీయ పక్షాలన్నీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ఎన్నడూలేని విధంగా అధికారపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రధానమైనవిగా భావిస్తోంది. సాక్షాత్తూ వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్ ఈ విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అనివార్యంగా, అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఆయా ఇన్‌ఛార్జిలకు, ప్రజాప్రతినిధులకు అప్పగించారు. ఎగువసభలో సంఖ్యాబలాన్ని పెంచుకునే ఉద్దేశ్యంతోనే ఈ ప్రయత్నంగా కనిపిస్తోంది. ఎందుకంటే గతంలో పలు బిల్లులు ఎగువసభలో నిలిచిపోయాయి. ఎగువసభలో కూడా బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని జగన్ గుర్తించారు. ఈ కారణంగానే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలపై దృష్టిసారించారు. అభ్యర్థి ఎంపిక విషయంలో కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చివరికి సీతంరాజు సుధాకర్‌ను బరిలో దింపారు. పార్టీ శ్రేణులకు ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా రంగ ప్రవేశం చేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ శ్రేణులను నియమించారు. ఓటర్ల నమోదు విషయంలో కూడా జాగ్రత్తపడ్డారు. పోటాపోటీగా ఓటర్లను చేర్పించారు. వారందరీ జాబితాను సిద్ధం చేశారు. ఇంటింటి ప్రచారం కూడా చేపట్టారు. స్లిప్‌లు చేతబట్టారు. వివరాలు సేకరిస్తున్నారు. పోలింగ్ రోజున ప్రతీ వంద మంది ఓటర్లకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను కేటాయించారు.

మరోవైపు విపక్షమైన తెలుగు దేశంపార్టీ కూడా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ కారణంగానే చిరంజీవులను బరిలోకి దింపాయి. పార్టీశ్రేణులు కూడా రంగప్రవేశం చేశాయి. ఉత్తరాంధ్ర పరిధిలో తెలుగుదేశం పార్టీ కీలక నేతలు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలుగుదేశం భావిస్తోంది. అంతేకాకుండా ప్రభుత్వంపై మేధావి వర్గం వ్యతిరేకంగా ఉందని ఈ ఎన్నికలతో నిరూపించాలని కృషి చేస్తోంది. దీనిక తగ్గట్లుగానే తెలుగుదేశంపార్టీ శ్రేణులుసైతం వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నారు. మరోవైపు బీజేపీ కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించింది. సిట్టింగ్ అభ్యర్థి మాధవ్‌కు అవకాశం ఇచ్చింది. జనసేన మద్దతుతో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపడుతోంది. సదస్సులు, సమావేశాలు నిర్వహి స్తోంది. ఇంకోవైపు వామపక్షాల తరపున పిడిఎఫ్ అభ్యర్థిగా రమాప్రభ రంగంలోకి దిగారు. 250 ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల మద్దతుతో పిడిఎఫ్ తరపున ఆయా వామపక్షాల నాయకులు అభ్యర్థి గెలుపుకోసం విస్తృత ప్రచారాన్ని చేపడు తున్నారు. ఇప్పటికే ఉద్యోగ సంఘాలను కలిశారు. అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు, డిగ్రీ కళాశాలల్లో సమావేశాలు నిర్వహించారు.

**ఇంటింటి ప్రచారం :**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎప్పుడూ కూడా ఇంటింటి ప్రచారం ఉండదు. ఎందుకంటే ఒక ప్రత్యేక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అయినందున ఈ ఎన్నికల్లో కేవలం డిగ్రీ పూర్తి చేసిన వారు మాత్రమే ఓటర్లుగా ఉంటారు. దీనివల్ల ఎక్కువగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు ఓటర్లు జాబితాలో ముందుంటారు. వీరికి అదనంగా ఉత్తరాంధ్ర పరిధిలో పట్టభద్రులైన వారు ఓటు హక్కును నమోదు చేసుకుంటారు. కాబట్టి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులను అభ్యర్థులు కలిసి ప్రచారం చేపడతారు. కానీ ఈ సారి ఎన్నికల్లో ఇంటింటి ప్రచారం కనిపిస్తోంది. అన్నీ రాజకీయపక్షాలు పోటాపోటీగా ఇంటింటికి వెళ్ళి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి ప్రచారం చేపడు తున్నారు. వైకాపా, తెలుగుదేశం పార్టీ, బీజేపీలకు చెందిన ముఖ్యనేతలు ప్రతీరోజూ కూడా ఇంటింటికి వెళ్ళి అభ్యర్థుల తరపున ప్రచారం చేపడుతున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే ఎన్నికల మాదిరిగా ప్రచారం హోరు జోరుగా సాగుతోంది.

**రెఫరండం!**

ఈ ఎన్నికలను రెఫరండంగా భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మేధావి వర్గం మద్దతు తమకే ఉందని అధికారపక్షమైన వైకాపా నిరూపించేందుకు కృషి చేస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు వైకాపాకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఉద్యోగులెవరూ సంతృప్తిగా లేరు. ఉపాధ్యాయులెవరూ ప్రభుత్వానికి అనుకూలంగా లేరు. కోరుండి వైకాపా ప్రభుత్వాన్ని మీరు గెలిపించుకున్నారు కానీ వారు ఆలోచనలకు భిన్నంగా వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. ఈ నేపథ్యంలో వారందరీ మద్దతు తమకే ఉందని నిరూపించుకోవడానికి వైకాపా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఉపాధ్యాయ సంఘాలవారితో ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరిపారు. వారికి ముందుస్తు తాయిలాలు ప్రకటించారు. మరి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఈ తాయిలాలకు లొంగుతాయా? ఎన్నికల్లో తాత్కాలింగా లబ్ది పొందడానికి వైకాపా ప్రభుత్వం పన్నిన కుట్రగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు గ్రహిస్తాయా అన్నది వేచి చూడాల్సిందే. మరోవైపు తెలుగుదేశంపార్టీ మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఉపాధ్యాయులు తమకి అనుకూలంగా ఉన్నారని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఎందుకంటే ఈ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగానే ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల వారు గత ఎన్నికల్లో పనిచేశారు. మరోవైపు ఎప్పటిలాగే వామపక్షాల బాటలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు ఉన్నాయని నిరూపించుకోవడానికి పిడిఎఫ్ ప్రయత్నిస్తోంది. ఇలా ఎవరికి వారు ఈ ఎన్నికలను ఒక రెఫరండంగా భావిస్తున్నారు. ఈ రెఫరండం రానున్న ఎన్నికల్లో అధికార పక్షం జాతకాన్ని, రాజకీయ భవిష్యత్‌ని తేల్చేస్తుందని అనుకుంటున్నారు. ఏదిఏమైన పోలింగ్ పూర్తయి ఫలితాలు వస్తానే అసలు విషయం స్పష్టం కాదు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని 50, 51వ వార్డుల పార్టీ శ్రేణులకు సూచించారు. ఈమేరకు మాధవదార కనకదుర్గ కళ్యాణ మండపంలో పొన్నాడ అప్పారావు మాస్టర్ పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనపల చంద్రమౌళి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, తమ్మినేని నరసింగరావు, సనపల నరసింహస్వామి బుడుమురి తిరుమలరావు, ధర్మవతి అన్నెపు సన్యాసినాయుడు, సనపల నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సమరయోధులను స్మరించుకుందాం



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్రియ వీరులు వీర వనితలు పుస్తకాన్ని ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు జివి ఎల్ నరసింహారావు. ఆజాదికి అమృత్ మహోత్సవ 75వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని భారతప్రధాని నరే oద్ర మోడీ నిర్వహించిన ప్రధాన మంత్రి యువ మెంటార్ షిప్ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్‌కుమార్ రచించిన ఆంధ్రాలో ఆజ్ఞాత స్వాతంత్రియ వీరులు వీర వనితలు పుస్తకాన్ని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవిఎల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది సమరయోధుల త్యాగధనుల పోరాట ఫలితం బలిదానమే నేటి మన స్వేచ్ఛ భారతమని అన్నారు. ప్రధాని మోడీ తలపెట్టిన నాటి త్యాగధనులను స్మరించుకొని వీరి పోరాట పటిమను నేటి యువతరానికి ఆదర్శవంతంగా తెలియజేయాలని సంకల్పంతో ప్రారంభించిన ఈ యజ్ఞంలో పదహారు వేలమంది యువ రచయితులు పాల్గొనగా వీరిలో దేశ వ్యాప్తంగా 75మందిని ఎంపిక చేశారు. ఏపీలో ముప్పయిమంది ఆజ్ఞాత సమరయోధుల చరిత్రను ఈ పుస్తకంలో పొందుపర్చారు. ఈ సందర్భంగా పుస్తక రచియితను జీవిఎల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28న సింగల్ వికెట్ టోర్నీ ప్రారంభం

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా సంస్థ స్కోడా సింగల్ వికెట్ (ఎస్-ఎస్‌డబ్ల్యూ) టోర్నమెంట్ సిజన్2ని ప్రకటించింది. భారతదేశమంతటా 59 నగరాల్లో 32వేలకు పైగా యువ క్రికెటర్లను కవర్ చేయాలనే లక్ష్యంతో ఉందని, ఈ టోర్నమెంట్ వచ్చే నెల ఏప్రిల్ 28న ప్రారంభమవుతోందని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సోల్క్ తెలిపారు. ఈ సీజన్‌లో బాలికల అండర్-16 విభాగాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. సిటీ ట్రయల్స్, ఫైనల్స్ అన్ని విభాగాలకు ఈ ఏడాది ఏప్రిల్, మే నెల్లో అంతటా జరుగుతాయన్నారు. మేలో ముంబయిలో జరిగే జాతీయ ఫైనల్స్‌లో మొత్తం 180 మంది బాలురు. బాలికలు ఆడతారని, 59 నగరాల్లో నిర్దేశిత జోన్లలో ఈ పోటీ జరుగుతోందన్నారు.

## 12వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

మార్చి 13వ తేదీన జరగనున్న పట్టభద్రులు ఎన్నికల్లో తెదేపా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 12వ వార్డు ఇంచార్జ ఒమ్మి అప్పలరాజు అన్నారు. ఈమేరకు గురువారం ఆరిలోవ సెక్టర్ - 3లో గల లీలా సుందరయ్య నగర్‌లో ఉన్న సెంటెన్స్ నవజీవన్ ఆరోగ్య కేంద్రం, విశాఖ మేరియా మ్యూట్యుల్లీ ఎయిడెడ్ మహిళా సొసైటీ బ్యాంకులో ఉన్న పట్టభద్రులైన సిస్టర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి వేపాడ చిరంజీవిరావు గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, నమ్మి గణేష్, ఇళ్ళా లక్ష్మి, బండారు శంకరరావు, కొత్తలి గోపాల్, రేపాక బసవ దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా అరికట్టవచ్చు

### అపోలో సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా॥ టి. రవిరాజు




ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆరిలోవ అపోలో హాస్పటల్స్‌లో సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి రవిరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించినట్లయితే డయాలసిస్ వరకు వెళ్ళనవసరం లేదని, చికిత్స ద్వారా అరికట్టవచ్చునన్నారు. ముఖ్యంగా డయాబెటిక్, బిపిని నియంత్రించకపోవడం, జంక్ ఫుడ్స్ తీసుకోవడం వలన కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇతరేతర కారణాలతో కూడా అన్ని వయస్సుల వారికి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం నుండి బయటపడాలంటే అవగాహన ప్రధాన మార్గమన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా డయాలసిస్ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడం సుభపరిణామన్నారు. ఈ సమావేశంలో నెఫ్రాలజిస్టులు డాక్టర్ పిఎస్ వంశీధర్, అనిల్ కుమార్ మహాపాత్ర, యూరాలజీ విభాగం వైద్యులు పాల్గొన్నారు.

## గ్లకోమాపై అవగాహన అవసరం



ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

కంటిలో ఒత్తిడి పెరుగుదలతో వచ్చే గ్లకోమా అంధత్వానికి దారితీస్తుందని, దీన్ని నివారించడానికి ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు డా॥ సాయి అశ్వంత్ , డాక్టర్ శివాని అన్నారు. ఈమేరకు ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ గ్లకోమా చాలా వరకు సాధారణంగా 40 ఏళ్ల వయస్సు పైబడినవారికి ముఖ్యంగా తీవ్రమైన మయోపియా లేదా మధుమేహం ఉన్న వారిని ప్రభావితం చేస్తుందన్నారు. గ్లకోమా కుటుంబ చరిత్ర ఉన్న వారికి లేదా కంటికి గాయాలు అయిన వారికి లేదా కంటి శస్త్రచికిత్సలు జరిగిన వారికి వచ్చే అవకాశాలున్నాయన్నారు. గ్లకోమా వ్యాధి తెలుసుకునేందుకు ప్రతి ఏడాది కంటి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. గ్లకోమా కంటి వ్యాధిని త్వరితంగా గుర్తించడం మరియు చికిత్స చేయడం పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ నెల 12వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్ఐఎన్ఎల్‌లో వైభవంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు

### -మహిళా ఉద్యోగులు ఆర్ఐఎన్ఎల్ కే గర్వకారణం

### : స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఆర్ఎన్ఐఎల్ లో డిజిట్ ఆల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ లింగ సమానత్వం పేరుతో లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆడిటోరియంలో ఘనంగా జరుపుకున్నారు. సిజిఎం (హెచ్ఆర్) జి గాంధీ కార్పరేట్ సేవలు ఈ సమావేశానికి స్వాగతం పలికారు. విఐపిఎస్ కోఆర్డినేటర్ స్మితా చంద్రావతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన నివేదికను అందిజేసి బహుమతి విజేతలందరికీ అభినందనలు తెలిపారు. కెజివి సరిత సూపరింటెండెంట ఆఫ్ పోలీస్ (మహిళా రక్షణ సెల్) సిఐడి ప్రభుత్వం ఈ వేడుకల్లో గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె తన అనుభవాలను పంచుకుని మహిళా ఉద్యోగులందరిలో ప్రేరణ కలిగించారు. కెజివి సరిత మాట్లాడుతూ సంక్షోభ నిర్వహణ బహువిధి సహకార కృషి వంటి విశిష్ట లక్షణాలు మహిళకు సహజసిద్ధమైన ఆభరణాలను పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్ ప్రగతిలో మహిళా ఉద్యోగుల ప్రయత్నాలను ఆమె విశేషంగా అభినందించారు. వారు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి క్లిష్టమైన జోన్‌లలో పోస్ట్ చేయబడి సంస్థ పురోగతిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందుకు విశాఖ ఉక్కు మహిళా ఉద్యోగులను ఆమె కొనియాడారు. అతుల్‌భట్ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మనమందరం లింగ సమానత్వం కోసం మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం అని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. ఆర్ఐఎన్ఎల్ లో మహిళా ఉద్యోగులు దాదాపు అన్ని డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. వారి వారి ప్రాంతాలలో చాలా మంది మహిళా ఉద్యోగులు వ్యవహారాలకు నాయకత్వం వహించడం అలాగే కొంత మంది మహిళా ఉద్యోగులు ఆర్ఐఎన్ఎల్ లో డిపార్ట్‌మెంట్ హెడ్‌లుగా కూడా పనిచేయడం చాలా గర్వించదగ్గ విషయం అంటూ తెలిపారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపించిన మహిళలకు బహుమతి ప్రదానం, అందరికి అంతర్జాతీయ స్థాయిలో సంస్థకు గుర్తింపు తెచ్చిన 19మంది మహిళలకు అతుల్‌భట్, డైరెక్టర్స్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో చీఫ్ విజిలెన్స ఆఫీసర్ సీవో కెజివి సరిత , (ఫోరమ్ ఆఫ్ ఉమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్) విప్స్ ఆర్ఐఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మహిళా ఉద్యోగుల విజయాలను వివరిస్తూ ముద్రించిన వార్షిక పత్రిక దిశను విడుదల చేశారు. విస్టీల్ మహిళా సమితి ప్రెసిడెంట్ నుపుర్ భట్, ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ కేజీవీ సరిత ను ఘనంగా సన్మానించారు. డి కె మొహంతి కమర్షియల్ డైరెక్టర్, డైర (ప్రాజెక్ట్) అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్కే రాజు, ఐఎస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ నుపుర్ భట్, విస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు ఆర్ఐఎన్ఎల్ సీనియర్ అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విస్టీల్ మహిళా సమితి సభ్యులు ఓబీసీ స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత జగన్ తల్లి అనారోగ్యంతో మృతి

### ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలు నిర్వహించి ఆర్థిక సహాయం అందించిన పోలీసులు

గూడెం కొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కొమ్ములవాడ గ్రామంలో మావోయిస్టు అగ్రనేత కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత 25సం.లుగా కుమారుడు మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ కుటుంబానికి దూరమయ్యాడు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమెను పోలీసు శాఖ అధికారులు పలుమార్లు గ్రామానికి వెళ్లి సందర్శించి ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమె తుది శ్వాస విడిచింది. సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ గూడెంకొత్తవీధి మండలం పోలీసులకు అంత్యక్రియలకు హాజరు కావాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వెంటనే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సంఘటన స్థలానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీలేరు ఎస్సై రామకృష్ణ గ్రామస్తుల సహాయంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత దృక్పధంతో మావోయిస్టు తల్లి అనే భావన లేకుండా పోలీసులు సహాయం అందించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణా కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న గెద్దాడ అరుణ్‌కుమార్ కు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్య సంధ్యా శ్రీదేవి ఆచార్య పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ద రోల్ ఆఫ్ వర్క్ కల్చర్ ఇన్ ఇన్ను యోన్సింగ్ ద ఫర్ఫార్మెన్స్ ఆఫ్ టీచర్స్ ఇన్ డిగ్రీ కాలేజెస్ ఇన్ విశాఖ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేసినందులకకు గాను ఏయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, అదే విధంగా కళాశాల స్టాఫ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి డా.పోలా ఉమామహేశ్వరరావు అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ లలిత వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, డా. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మూత్ర పిండాల వ్యాధి దినోత్సవంపై అవగాహన సదస్సు



జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం అంటే మూత్రపిండాల ప్రాధాన్యతపై దృష్టి సారించి వాటి ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన, ప్రచారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడమను.ఈనెల 9వతేదీన ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా జరుపుకొన్నారు. ఈ ఏడాది కిడ్నీ దినోత్సవం యొక్క అంశంగా'ఊహించని వాటికిసిద్ధపడు తుంది, ఆపదలో ఉన్నవారికి మద్దతు ఇస్తుంది.(ప్రిపేరింగ్ ఫర్ ది అన్‌ఎక్స్‌పెక్టెడ్, సపోర్టింగ్ ది వాల్యూనరబుల్) ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌నెఫ్రాలజీ అండ్ యూరాలజి హాస్పిటల్ మూత్రపిండాల సంరక్షణకు సమగ్రమైన ఉత్తమ కేంద్రం వారు ప్రపంచ కిడ్నీ దినోత్సవంను పురస్కరించుకుని మూత్ర పిండాలపై అవగాహన కల్గించే చొరవను కార్యక్రమాలనుచేపట్టారు. ఆరోగ్య జీవనం సాగించడంలో ప్రజలకు తోడ్పాటును అందించాలనే దానికి కట్టుబడి ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజి హాస్పిటల్‌లో ఈ మూత్రపిండాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అనేక మంది హాజరై మూత్రపిండాల వ్యాధులకు సంబంధించిన అనుమానాలను నివృత్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రముఖ యూరాలజిస్టు, ఎండి డాక్టర్‌జి.రవీంద్రవర్మ మూత్రపిండాల వ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన చికిత్సను అందిస్తే ఈ వ్యాధితో భాధపడుతున్న రోగుల నూరోగ్యకరమైన జీవన మార్గంలో పయనింపచేయవచ్చునని, విజయవంతమైన జీవితంతోపాటు విలువలు, లక్ష్యాలు సంబంధించిన సామాజికవిధులను కొనసాగించవచ్చునన్నారు.హెల్త్‌కేర్ సిస్టమ్‌సనుంచి అధికఫలితాలను పొందే విధంగా వారికి మంచి వాతావరణం కల్పించటం ప్రతి ఒక్కరి భాధ్యత అని గుర్తుచేసారు. ఆరోగ్యకరమైనాహారం తీసుకొవడం, రక్తంలోని చక్కెరను పరీక్షంచడం, నియంత్రించడం, రక్తపోటును పరీక్షించడం, నియంత్రించడం, రోగి తగినంత పరిమాణంలో ద్రవపదార్థాలు తీసుకోవడం, మూత్రపిండాల పనితీరును పరీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యూరాలజిస్ట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సప్లే, హాస్పిటల్ డాక్టర్ డి.వాణి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ఎఐఎన్‌యు హాస్పిటల్, సాధారణ ప్రజానీకం పలువురు సిబ్బంది ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బి ఫామ్ పత్రాలు సమర్పించిన కోలాగురువులు



జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

విజయవాడ తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రస్తుత మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలాగురువులుకు ఎమ్మెల్సీ బి-ఫాం పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డితో కలిసి కోలాగురువులు శాసనసభ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## గీతంలో న్యాయ అవగాహన సదస్సు




రుషికొండ, మార్చి 9, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ, న్యాయ విభాగం గీతం స్కూల్ ఆఫ్ లా మరియు భోపాల్‌లోని న్యాయరంగ ఈ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న న్యాయ అవగాహన సదస్సు గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ప్రాథమికంగా పౌరుల తెలుసుకోవలసిన న్యాయ పరమైన అంశాలు పౌరుల బాధ్యతలపై సమత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు రవి రెబ్బాప్రగడ ప్రసంగించగా సైబర్ నేరాలు వాటిన నియంత్రించే చట్టాలపై సిబిఐ విశ్రాంతి ఐపిఎస్ అధికారి వి వి లక్ష్మీనారాయణ, గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయ అవగాహన పై వివిధ నినాధాలు, సచిత్ర అంశాలతో ఎగ్జిబిసన్‌తో పాటు న్యాయ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. సమకాలీన అంశాలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు ప్రదర్శించిన వీధినాటిక ప్రజలను చైతన్య పరిచేదిగా ఉంది. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెలకవులపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ ని బి అనితారావు తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైబ్ రూ.10వేల కోట్ల రుణ వితరణ మైలురాయి

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ తన 7వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ వినియోగదారులకు కంపెనీ రూ. 10వేల కోట్ల విలువైన 4మిలియన్ల రుణాలను వితరణచేసింది. కమ్యూనికేషన్ ఆధారిత యూ ఐ కలిగి ఉన్న తన 3.0 యాప్ వెర్షన్‌ను కూడా కంపెనీ విడుదల చేసింది. ఫిన్‌టెక్ స్పేస్‌లో అతిపెద్ద గేమిఫైడ్ ప్లాట్‌ఫారమ్ ఫైబ్ కార్నివాల్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త యాప్‌లో కార్నివాల్ ఆఫ్‌ఆప్‌గ్రేడ్స్‌కు అనుగుణంగా ఈ థీమ్ వుంటుంది. ఉత్సాహభరితమైన వినోదభరితమైన గ్రాఫిక్‌లతో పాటు క్యాంపెయిన్ ఉంటుంది. ఫైబ్ అందించే రుణ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారాన్ని పొందుతారు. ఫైబ్ సహవ్యవస్థాపకులు, సిఈఓ అక్షయ్ మెహ్రోత్రా ధన్యవాదాలు తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కి నగదు రుణాలు ఇచ్చే అంశంలో మేము మాకస్టమర్స్‌కి డేటాకకు మెరుగైన సాంకేతికత భద్రతను అందించేందుకు మేము నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మెరుగుపరచబడతాయి.

## మైనర్ వివాహం అడ్డగింత

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్తి

స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ ఓ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న మైనర్ వివాహాన్ని చైల్డ్ లైన్ అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే పలాసకు చెందిన ఓ కుటుంబం తన అమ్మాయిని వైజాగ్ రవీంద్రనగర్‌ప్రాంతానికి చెందిన అబ్బాయికిచ్చి వివాహం చేసేందుకు పెద్దలు నిశ్చయించి గురువారం పెళ్లి జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మరో కొద్ది గంటల్లో జరగవల్సిన వివాహాన్ని చైల్డ్ లైన్ అధికారులకు అడ్డుకున్నారు. మైనర్ బాలికకు వివాహం చేస్తున్నారని హెల్ప్ లైన్ 1098 ద్వారా పిర్యాధి రావడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. సరిత, చైల్డ్ లైన్ (ఎస్ఇఐడి) జి. మీనాకుమారి, సుబ్బలక్ష్మీ, ఆర్.ఐ. ప్రవీణ్‌కుమార్, ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకొని వివాహాన్ని అడ్డుకున్నారు. 18 ఏళ్ళ నిండకుండా అమ్మాయికి పెళ్ళి జరవకుండాదని అమ్మాయి తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రుల వద్ద నుండి 18ఏళ్ళు నిండిన తరువాతే వివాహం జరుపిస్తామని నివేదిక తీసుకున్నారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింటున్న విశాఖ జిల్లా పాయకరావుపేట కాపురస్తులు శ్రీమతి మేడిశెట్టి వెంకటలక్ష్మి భర్త అప్పారావు గారు నాకిచ్చిన భోగట్టాపైని ఇందుమూలంగా మీకు తెలియచేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని క్రయం పొందగోరి తేదీ 19/11/2022న సదరు గ్రామస్థులైన 1 కొణపల కనకదుర్గ విజయకుమార్ S/o సత్యనారాయణ, 2 కొణపల వారినాథ్ S/o సూర్యనారాయణ గార్లవల్ల క్రయ అగ్రిమెంటు వ్రాయించుకుని యున్నారనిన్ని, అందువలన సదరాస్థిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో ఈతేదీ లగాయితూ 10 దినములలోగా నా క్లయింటుకు తెలియ చేయగలరనిన్నీ, అట్లుకాని పక్షంలో సదరాస్థిని కాక్లయింటు నిరాటంకంగా క్రయం పొందగలరనిన్నీ సదరు విషయమై ఎటువంటి అభ్యంతరములు నా క్లయింటును బైండుచేయజాలవని తెలియ చేయడమైనది.

షెడ్యూలు

విశాఖ జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నక్కపల్లి స,,రి,,లో చేరిన పాయకరావుపేట గ్రామపంచాయితీ పాయకరావుపేట గ్రామం తాలూకు 7వ వార్డు పోసినవారి వీధి7-46 దాఖలా నివేసిన స్థలం అందలి పెంకుటిల్లు అందలి సుమారు చ,గ 98.58లు గల ఇల్లుస్థలం కొలతలు, హద్దులు

తూర్పు : అ 39.0లు పంచాయితీరోడ్డు

దక్షిణం : అ 22.0లు రోడ్డు

పడమర : అ 39.0లు దారా అప్పారావు గారి ఇల్లుస్థలం

ఉత్తరం : అ 23.0లు ఇతరుల ఖాళీస్థలం

ధూళినూకరాజు

MA..MA..BL న్యాయవాది

అడ్డురోడ్డు తిమ్మాపురం.

ఎస్‌రాయవరం మండలం అనకాపల్లి జిల్లా

ఫోన్‌నెంబర్లు 9247144894

యలమంచిలి 9010810640

తేదీ 9-3-2023



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

**O.A. 1002/2022**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Canara Bank, Chataparru Branch, West Godavari District**

**VS**

**Kakarlamudi R Kiran, Kakarlamudi Sreehari**

To

1. **Kakarlamudi R Kiran, S/o. Sri Hari,** H. No. 4-4-102, Gudalabasthi, Old Road, Hayathanagar, K.V. Rangareddy, Telangana-501505.
2. **Kakarlamudi Sreehari, S/o. Kakarlamudi Venkata Das,** 31-29-7/13, Near Nirmala School, Vadlapudi, Visakhapatnam-530048.

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS OA/299/2023 was listed before Hon'ble Presiding Officer/Registrar on 16.03.2023.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 90,04,940.00/- (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **16.03.2023** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 28th day of February 2023.**

**Signature of Officer Authorized to issue Summons**
**Debts Recovery Tribunal, Visakhapatnam**



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ ముగి మోహన కుమార్, తండ్రి : ముగి సత్యనారాయణ, సహ-ఋణగ్రహీత : శ్రీ ముగి కృష్ణారావు, తండ్రి : శ్రీ ముగి సత్యనారాయణ & హామీదారు: శ్రీ ముగి సత్యనారాయణ, తండ్రి : శ్రీ ముగి శివనారాయణ,** డి.నెం.9-61/2, వసంత్ విహార్, ఫ్లాట్ నెం.507, డి-బ్లాక్, కొమ్మాది, మధురవాడ, జివిఎమ్‌సి పరిధి, విశాఖపట్నం - 530048. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,71,995.11/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + **తేది.13-06-2022** నుండి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి, డిమాండ్ నోటీసు తేదీ నాటికి మీరు చెల్లించిన **రూ.68,100/-** మినహాయించి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-10-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము **తేది.04-03-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.29,71,995.11/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + **తేది.13-06-2022** నుండి వడ్డీ మరియు స్వాధీనత తేది నాటికి మీరు చెల్లించిన **రూ.1,58,100/-** మినహాయించి, ఇతర ఖర్చులు సంభవనీయ ఖర్చులకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్ - 530048, విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, మధురవాడ, కొమ్మాది, సర్వే నెం.19/1 & 19/2 లోని "వసంత్ విహార్", డి-బ్లాక్, 5వ అంతస్తులోని డోర్ నెం.9-61/2తో గల ఫ్లాట్ నెం.507 ఇంటి ఆస్తి శ్రీ ముగి మోహన కుమార్ గారి పేరున కలదు. **ఫ్లాట్ హద్దులు: ఉత్తరం:** వెడల్పు వరండా, **తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఫ్లాట్ నెం.508, **పడమర :** ఫ్లాట్ నెం.506. **అపార్ట్‌మెంట్ హద్దులు: ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** శ్రీమతి రఘుపాత్రుని సరోజిని గారికి చెందిన భూమి, **దక్షిణం :** సర్వే నెం.19/4లోని భూమి, **పడమర :** గెడ్డ.

**తేది: 04-03-2023**

**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

## వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి టిడిపి అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావులో గెలిపించు కునే విషయంలో సహకరించాలని పట్టభద్రులను రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కలసి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారిని కలసి చిరంజీవి రావు మాస్టారు గెలుపు కోసం ఓటును వెయ్యాలని విన్నవించుకున్నారు. ఎస్.రాయవరం మండలంలో పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవిందుల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు సారధ్యంలో పట్టభద్రులను కలసి చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిం చాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పిక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, మడదా రాం బాబు, వాసపల్లి శివ, వాసపల్లి రాము, చేపల రామకృష్ణ, కారే నల్ల తదితరులు ఉన్నారు.

## ఉప్మాక తీర్థంలో ఉచిత వైద్య శిబిరం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశాఖ లయన్స్ క్లబ్, అడ్డరోడ్డుకు చెందిన డాక్టర్ పి.అనిల్ వర్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో అనేక మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా విలువైన మందుల పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా రోగులకు డాక్టర్ అనిల్ వర్మ పలు సూచనలు చేశారు. మారిన వాతావరణం నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కనీస ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కచ్చితంగా మాస్క్ ధరించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎతుమ్మడం, దగ్గడం చేయ కూడదని సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ కనబర్చాలని సూచించారు



## వైఎస్సార్సీపి ఐటీ విభాగపు జిల్లా అధ్యక్షులుగా పోతంశెట్టి రాజేష్

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగపు జిల్లా అధ్యక్షులుగా మండలంలోని కాగిత సర్పంచ్ పోతంశెట్టి రాజేష్‌ను రాష్ట్ర పార్టీ నాయకత్వం నియమించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రకటించారు. తన నియమకానికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రాజేష్‌ని మండలానికి చెందిన పార్టీ నాయకులు అభినందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం



ఎస్.రాయవరం. మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళలకు సన్మానం చేశారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రమా కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్ని సమస్యలు ఎదురైనా వీరోచితంగా పోరాడి మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని ఆమె అన్నారు. అనంతరం సుమారు 15 మంది తెలుగు మహిళా నాయకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, వెంకట్రాజు, నక్కపల్లి మండల తెదేపా అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, కోన అప్పలరాజు, అనకాపల్లి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజుల, నర్సీపట్నం జెడ్.పి.టి.సి. రమణమ్మ, ఇతర మహిళలు, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో... భేటీ పడావో నినాదాలతో ర్యాలీ..



ఎస్.రాయవరం, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్లు డా.ఎస్.ఎస్. శక్తి ప్రియ, డా.ఎన్.వాసంతి ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పఢావో అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. డా.శక్తి ప్రియ మాట్లాడుతూ అన్ని రంగాల్లో పురుషులతో సమానమైన ప్రతిభ పాఠవాలు చూపెడుతున్న మహిళలు ఇప్పటికి కొన్ని చోట్ల వివక్షతను ఎదుర్కొంటున్నారని, స్త్రీ లేని సమాజం దేవుడు లేని గుడి వంటిదని, స్త్రీలను గౌరవించడం అనేది ప్రపంచానికి నేర్పిన మన దేశం ఇప్పటికైనా స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరావు, సత్యన్నారాయణ, హెల్త్ విజిటర్ రమణ, ఫ్యామిలీ డా.కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీ, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ విద్యార్థినులతో ర్యాలీ...

సైతారుపేట గ్రామంలో గల జెడ్.పి. హైస్కూల్ విద్యార్థినులు కాపాడండి.. కాపాడండి.. ఆడపిల్లను కాపాడండి అంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసంతి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి ఉన్న ఏకైక మార్గం విద్య మాత్రమేనని, చదువు మాత్రమే మహిళల సాధికారతను నిలుపుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కోటవురట్ల, మార్చి 8 ప్రభాతవార్త

కోట ఉరట్ల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మండల సమాఖ్య మీటింగ్ హాల్‌లో ఏపీఎం. రమణికుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అందరూ మానసికంగా ఆరోగ్యంగా బాగుండాలని, ఆ విధంగా ఉన్నప్పుడే మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని ఏపీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల సమాఖ్య పాలకవర్గం సభ్యులు, ఈసీ సభ్యులు, సీసీలు, అకౌంటెంట్, వివోఎలు హాజరయ్యారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపిద్దాం

### ఎమ్మెల్యే బాబూరావు గ్రామాల్లో ప్రచారం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడ, డిఎల్ పురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దఎత్తున ప్రచార నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు దృష్టిలో పెట్టుకొని సుధాకర్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. సీతారాజు సుధాకర్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శీరం నరసింహమూర్తి, లోదగల చంద్రరావు, సర్పంచ్‌లు కిల్లాడ రామకృష్ణ, బొలెం బాబ్జి, సూరాకాసుల గోవింద్, పోతంశెట్టి రాజేష్, జంబో రాజు, ఏరుపల్లి నాగేశ్వరావు, బచ్చల రాజు, ఏడిది సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతు ఇవ్వండి



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి వైకాపా అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించారని తన గెలుపు విషయంలో పట్టభద్రులను ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ నక్కపల్లి పట్టణంలోని పట్టభద్రులను వైకాపా నాయకులు కలుస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు ప్రచార నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్ వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కొల్లాటి తాతాజీ, నానాజీ, దేశెట్టి గంగా నాగేశ్వరావు, మామిడి వరహాలు, మహేష్ ప్రచారంలో ఉన్నారు.



ఎస్.రాయవరం మండలంలో పనిచేస్తున్న మహిళా పోలీసులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ప్రసాద్, సిబ్బంది ఉన్న దృశ్యం (ఎస్.రాయవరం, ప్రభాతవార్త)

## మహిళలను గౌరవిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది : వైకాపా నేత వీసం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఎక్కడైతే మహిళ గౌరవిస్తామో అక్కడ దేవతలు ఉంటారని శాస్త్రాలు చెబుతుంటాయి. ఆ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకునే మహిళలను గౌరవిస్తే సమాజం వర్ధిల్లుతుందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పిటిసి కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మాజీ సర్పంచ్ తుమ్మ కల్పనలను ఘనంగా సత్కరించి వారికి అభివాదం చేశారు. ఈ దేశానికి రైతు వెన్నుముక అయితే సమాజానికి కుటుంబ వ్యవస్థకు మహి ళలే కీలకమని అన్నారు. మండల పట్టణ నాయకులు గంట తిరుపతిరావు భార్గవ్, వీసం అచ్చిరాజు, అల్లాడ కొండబాబు, గంగా నాగేశ్వరరావు, ముద్ద శ్రీను, ఎల్లేటి సత్యనారాయణ, గొడుగులు బంగార్రా జు, కొల్లాటి నానాజీ, కొప్పిశెట్టి హరిబాబు, వెదుళ్ళ పాపారావు, గొర్ల గోవిందు, పండు సురేష్ తదితరులున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నర్సీపట్నం, మార్చి 8 ప్రభాతవార్త

నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ ఫెడరేషన్ (లియాఫీ) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలను పురస్కరించుకొని గత వారం రోజులుగా, నర్సీపట్నంలో కాలేజీ స్థాయిలో, సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశాలపై వ్యాసరచన పోటీలు, కరెంట్ అఫైర్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. అలాగే స్టార్ వనిత, పరిపూర్ణ మహిళ, అనే పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతిగా పదివేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు, తృతీయ బహుమతిగా రూ.6వేల నగదు, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు, 16వవార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, (లియాపి) సెక్రటరీ దేవాడ సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేశారని చెప్పారు. మహిళా సాధికారత, మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా నవరత్న పథకాలు, మహిళల పేరుతోనే పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. రాజకీయ పదవుల్లో సైతం మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అనిత, నర్సీపట్నం ఎంపీపీ రాజేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్లు సుబ్బలక్ష్మి భేతిరెడ్డి రత్నం అయ్యర్క కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మెరక ప్రాంతాల్లో వీసం విస్తృత ప్రచారం

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం...



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించవలసినదిగా కోరుతూ బుధవారం మండలంలోని రేబాక, రమణయ్యపేట, దోసలపాడు, గుల్లిపాడు గ్రామంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణం నియోజక వర్గ పరిశీలకులు వీసం రామకృష్ణ జడ్పీటీసీ గోసల కాసులమ్మ, పొడగట్ల వెంకటేశ్వరావు వైస్ ఎంపీపీ ఈశ్వరావు, రేబాక సర్పంచ్ శ్రీను, చందనాడ సర్పంచ్ భార్గవ్, సర్పంచ్ కర్రి శ్రీను, ఎంపీటీసీ కాసు, ఎంపీటీసీ తిరుపతి రావు, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు హరిబాబు, ఎంపీటీసీ గొర్ల గోవిందు, మాజీ ఎంపీటీసీ వీర్ల ఏసుబాబు, సింహాద్రి, కాకర వెంకట్రావు, తుమ్మ సత్యనారాయణ, సర్పంచ్ వెదుళ్ళ రమణ, ఎదుల పాపారావు ఎంపీటీసీ పక్కుర్తి రమణ, మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు ఆయనతోపాటు ప్రచారంలో పాల్గొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని రామకృష్ణ మెరక ప్రాంతంలో ఉన్న పట్టభద్రులకు కలసి విన్నవించుకున్నారు.

## గ్రామీణ బ్యాంకులో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



మాడుగుల మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాడుగుల గ్రామీణ వికాస్ బ్యాంకులో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ డి.సుబ్బుకృష్ణ ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల పాత్ర పట్ల అభినందనలు తెలియజేసి సమాజంలో మహిళలు పాత్ర కీలకమని మేనేజర్ చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళలకు బ్యాంకు సేవ మహిళలకు బ్యాంకు తరపున బహుమతిగా సమావేశం హాజరైన మహిళా ప్రతినిధులకు బ్యాంకుకు వచ్చిన మహిళ కస్టమర్లకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. మాడుగుల వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవికి ఉత్తమ మహిళా అవార్డు అందజేయగా, వెలుగు ప్రతినిధులు లక్ష్మి, బి.సత్య, బ్యాంకు మిత్ర లక్ష్మి ఇంకా పలువురు మహిళలను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. వచ్చే ఏడాది బ్యాంకు తరపున మహిళా దినోత్సవ వేడుకలు మనతో ఘనంగా నిర్వహిస్తామని మేనేజర్ సుబ్బు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అధికారి, క్యాషియర్, వెంకటేశ్వరరావు, దిలీప్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పూజ కార్యక్రమాలు



చోడవరం మార్చి 8 ప్రభాతవార్త

శ్రీ లక్ష్మీ జయంతి సందర్భంగా బుధవారం చోడవరం వాసవి యూత్ ఆధ్వర్యంలో శ్రీ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చోడవరం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు వారి విద్యా, వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తూ వాటి తాళాలను పూజలో పెట్టిపూజ చేయించి భక్తులకు తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ శ్రీ పూజకు 576 మంది భక్తులు తమ పేర్లతో పూజలు నిర్వహించుకున్నారు. వారి గోత్రనామాలతో దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ పూజలు నిర్వహించారు. పూజ చేయించిన భక్తులకు శ్రీ పూజ పురస్కరించుకొని లక్ష్మీదేవి, వాసవి అమ్మవారుల ప్రతిమలు గల వెండి కాసులను కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కల గర్ల శేషగిరిరావు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పల్లపోతుల సంతోష్ కుమార్, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, ఐపిపి పూసర్ల రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గున్నయ్య శెట్టి, వికెఎస్‌పి ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాస్, చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, శ్రీ పూజ ప్రాజెక్ట్ చైర్మన్ బత్తుల శేఖర్, యూత్ డైరెక్టర్స్ యూత్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలు



చోడవరం మార్చి 8 ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంక్ ఆఫీసులో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సెంట్రల్ బ్యాంకు మహిళా ఎంప్లాయిస్ అందరూ కలిసి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ అనిత ని సెంట్రల్ బ్యాంక్ సీనియర్ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావుని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్‌తో పాటు బెన్నవోలు గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు పాల్గొన్నారు.

## దళిత మహిళా శక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చోడవరం మార్చి 8ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం చోడవరం మండలం కేంద్రంలో గ్రామీణ మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాలుగు మండలాల మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అధ్యక్షులు మరియమ్మ మాట్లాడుతూ మహిళలు దేశవ్యాప్తంగా తమ తమ హక్కులను కాపాడుకుంటూ మహిళలు ఏ రంగంలోనైనా గ్రామ స్థాయి నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు స్థాయి వరకు ముందుండాలని దేనికి శ్రీ శక్తి తక్కువ కాదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చోడవరం ఎస్ఐ బి అప్పలనాయుడు పాల్గొని మహిళల సమస్యలపై మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనకాపల్లి అనిత, ఎంపీపీ కాసులమ్మ, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, రాము, బాలయోగి, గంగాధర్, మరువాడ ఈశ్వరరావు, సియాద్రి శ్రీను తాడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి కుట్టు శిక్షణా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు, ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిధులు కె.శ్రీనివాస రావు, కె.వి.భానోజి రావు, ఇన్‌ఛార్జ్ సి.హెచ్. పావని, శిక్షకులు షేక్ సుభాని, ఎన్.రత్న, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## 14న నర్సీపట్నంకు శ్రీశంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి రాక



నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకంచి కామకోటి పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశంకరాచార్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఈ నెల 14వ తేదీ సాయంత్రం నర్సీపట్నం విచ్చేయనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. బుధవారం శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకన్య జంక్షన్ నుంచి శోభయాత్ర ప్రారంభమైన టిటిడి కల్యాణ మండపం చేరుకొని సాయంత్రం 6గంటలకు భక్తులకు అనుగ్రహభాషణం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు, ప్రముఖ న్యాయవాది మెట్టా ప్రభాకర్, పురోహితుల సంఘం అధ్యక్షులు రామం, వైద్యులు డాక్టర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద కంటి వైద్య శిబిరం



నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

నర్సీపట్నం సాయిబాబా మందిరం ప్రాంగణంలో బుధవారం షిర్డిసాయి సేవా సమాజ్ వారి నేతృత్వంలో వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు మద్దు వెంకటరమణ ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 150 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 40 మందికి ఆపరేషన్లు అవసరమైందని గుర్తించారు. ఈ 40 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయించేందుకు విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర చికిత్సాలయంనకు సొంత వాహనంలో తీసుకువెళ్లడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మరలా ఆపరేషన్ అనంతరం స్వయంగా ఇక్కడకు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ప్రెసిడెంట్ కర్రి రాంగోపాల్, సెక్రటరీ వి.రామచంద్రాజు, కోశాధికారి లంక ఈశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ పోతుల సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ నంబూరి సత్తిబాబు కమిటీ సభ్యులు ఎస్ఐసి వెంకటేశ్వరరావు కర్రి దుర్గాప్రసాద్, మీసాల సత్యనారాయణ, మంతెన రమణారావు, త్రినాధరావు, కె.శ్రీనివాసరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారిత కోసం సీఎం కృషి

### మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ

నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా సాధికారితపై దృష్టి పెట్టి సంక్షేమ పథకాలను వారి పేరు మీదనే అందజేస్తున్నారని నర్సీపట్నం మున్సిపల్ చైర్మపర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని సమాజంలో మహిళల అభివృద్ధి ఎంతో మంది త్యాగధనులు తమ జీవితాలు త్యాగం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాల్లోనూ పెద్దపీట వేస్తుందన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గా గణేష్ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

నర్సీపట్నం నారాయణ స్కూల్‌లో బుధవారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రిన్సిపాల్ రెడ్డి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ భారతీయ సాంప్రాయం స్త్రీలకు ప్రాధాన్యత ఇస్తూ ఉందన్నారు. స్త్రీ సృష్టికి మూలం అని, అలాంటి స్త్రీ లేకపోతే జన్మ, జీవనం గమనం లేదన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని విషయాలలోనూ పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలియజేస్తూ మహిళందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ కాము, రవికుమార్, అకడమిక్ డీన్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వరరావు, శ్రీ లక్ష్మీ, గంగాదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభకు ఓటు వెయ్యండి

### గిరిజన సంఘం జిల్లా వర్కంగ్ ప్రెసిడెంటు బొనంగి చిన్నయ్యపడాలు



చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభకు ఓటు వెయ్యాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. బుధవారం హెూలీ పండుగ సెలవు దినం కావడంతో చింతపల్లి మండలంలోని పట్టభద్రుల ఓటర్ల దగ్గరకు ఇంటింటికి వెళ్లి రమాప్రభకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. విజ్ఞాన వంతురాలు సామాజిక సేవ దృక్పధం ఉన్న మహిళ, ఉద్యమ పటిమ ఉన్న నేపథ్యం సమస్యలపై స్పందించే గుణం ఉన్నాయని అందుకే పట్టభద్రులందరూ రమాప్రభను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

జోన్-1 జీవీఎంసీ అధ్వర్యంలో జోనల్ కమిషనర్ వారి అధ్యక్షతన బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు 3వ వార్డు, రెల్లి వీధి వద్ద గల మస్థర్ పాయింట్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఎఫ్.రిసోర్స్ పర్సన్స్ అందరినీ, యూపీహెచ్‌సి సిబ్బందిని జోనల్ కమిషనర్ వారు సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, డా.అఖిల, జీవీఎంసీ యుసిడి సిబ్బంది, ఎస్ఎల్ఎఫ్ ఆర్‌పి పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

మహిళా దినోత్సవ సందర్భంగా ఎర్నింటి పద్మావతి కొంత మంది స్త్రీ మూర్తులను ఎంపిక చేసి వారిని ఆదర్శ గృహిణిగా గుర్తించారు. పూర్వం ఈమె విజయనగరం జిల్లాలో గల జర్జాపుపేటలో ఉషోదయ మహిళా మండలి సెక్రటరీగా వ్యవహరించారు. ఆ రోజుల్లో ఎన్నో కార్యక్రమాల్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, అనియత విద్యా కేంద్రం ఇంకా విద్యార్థులకు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించే వారు. ఆ ఉత్సాహంతో నేడు స్త్రీమూర్తులను గుర్తించి వారికి బొట్టు పెట్టి చీర, జాకెట్ ఇచ్చి లచ్చుబుగ త పద్మావతి, ఎర్నింటి కుసుమాంజలి, బుగత ప్రియాంక, పోలు బోతు జయలక్ష్మి, తాలాడ ఆశాలతల ను సత్కరించారు. ఆమెకు స్త్రీల పట్ల ఉన్న ప్రేమ, అభిమానం, గౌరవ, ఆప్యాయతను తెలియజేస్తుంది.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగం గా సేవల్లో క్రీడల్లో రాణించిన మహిళలను అవంతి శ్రీనివాసరావు సన్మానించారు. అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజ్యాంగంలో డా.బిఆర్ అంబే ద్కర్ పొందుపరిచిన మహిళా హక్కులతో పాటు రిజర్వేషన్‌లు వలన ఎంతో మంది మహిళలు రాజకీయ విద్యా వ్యాపార దిగ్గజాలు గా ఎదిగారని నేలలోనే అంతరిక్షంలో అడుగిడిగే స్థాయికి వెళ్ళారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలు పక్షపాతి అని పదవుల్లో రిజర్వేషన్‌లతో పెద్దపీట వేయడమే కాక ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళా సాధికారక ముఖ్యమంత్రి అయ్యారని పుట్టిక ఆరంభం నుంచి అంతం వరుకూ అనుక్షణం జీవితాల్లో వెలుగులు నింపి తోడై ఉండి నడిపించే భూమి మీద కనిపించే దైవం ఎవరంటే అది మహిళే అని ఎంతైనా వారి రుణం తీర్చుకోలేనిదని మాట్లాడుతూ మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపారు. జీవిఎంసి మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధన ఉల్లంఘించిన ఎంఈఓపై సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

ఆనందపురం, మార్చి8 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలను ఉల్లంఘించినందున ఆనందపురం మండల విద్యాశాఖాధికారిణి ఎస్ఎస్ పద్మావతి గత నెల 28న ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం అని పిలిచి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని సమావేశంలో తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలు, పలు ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలక్టరు ఎంఈఓను సస్పెన్షన్ చేస్తూ ప్రకటన జారీ అయినట్లు పలు ప్రజా సంఘ నాయకులు తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లిఖార్జున తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## వైద్య సిబ్బందిపై కొరడా ఝుళిపించిన ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

### దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
### -విధులకు హాజరు కానీ సిబ్బందికి షోకజ్ నోటీసులు జారీ



గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బందిపై కొరడా ఝుళిపించారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి కె.వి.నాగభూషణం, సీనియర్ అసిస్టెంట్ ఎన్‌వివి నారాయణరావు, విధులకు హాజరు కాకపోవడంతో మార్చి నెల జీతాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. మూమెంట్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేయలేదని ఎంపిహెచ్‌ఎలు ఎం.ఈశ్వరమ్మ, వి.సుభాష్నమ్మలకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న బర్త్ వెయిటింగ్ హాలు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిఈని ఆదేశించారు. అక్కడే శిధిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి అన్నివేళలు అందుబాటులో ఉంటూ ప్రజలకు పూర్తిస్థాయి వైద్యాన్ని అందించాలని డాక్టర్ డీకే హిమబిందుకు సూచించారు. పెదవలసలో నిర్మించిన సిసి రోడ్డును, చింతపల్లిలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గిరిజన సంక్షేమశాఖ డిఈ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలకు చర్యలు : ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఎల్.మహేంద్రనాధ్

గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎల్.మహేంద్ర నాథ్ పర్యటించారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నటువంటి పనులను పరిశీలించారు. చింతపల్లి, జీకేవీధి మండలాలలో శిధిలావస్థకు చేరిన 530 విద్యుత్ స్తంభాలు మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జరుగుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రమణ, లైన్ ఇన్‌స్పెక్టర్ గంగరాజు, జీకేవిధి లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిమ్లా టూర్‌కి తరలింపు



గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త

సిఆర్పిఎఫ్ పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 నెహ్రూ నేషనల్ ట్రైబల్ యూత్ యక్షన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం జీకే వీధి మండలం నుండి 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి సిమ్లా టూర్‌కి పంపించడం జరిగిందని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి తెలిపారు. ఈ టూర్లో వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొని వారం రోజులపాటు సిమ్లా పరిసర ప్రాంతాలను సందర్శించి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సాంస్కృతి విధానాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ డి.ఎస్.పి బిరేంద్ర కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు మద్దతు పలకాలి

### జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు

గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించుటకు మద్దతు పలకాలని జీకేవిధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ఉద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రులను టిఎన్ఎస్ఎఫ్ తరపున విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యల కోసం పోరాడే వేపాడ చిరంజీవిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు అభ్యర్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, మాజీ ఎంపిటిసి అంబురంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ భాస్కర్ రెడ్డి సుడిగాలి పర్యటన



ఆనందపురం, మార్చి 9, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి మండలంలో పలు పంచాయితీలు సందర్శించారు. అందులో భాగంగా శిర్లపాలెం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న 260 ఎకరాల అన్ సెటిల్ విలేజ్ భూములు సందర్శించి సర్వేర్ల పనితీరు ఎంతవరకు వచ్చిందని తహాశీల్దార్ రామారావు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సొంత్యం రవిరాజు పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఈ బంకు పక్కన ఖాళీ స్థలంలో పాకలు వేసుకున్న లబ్ధిదారులను బంకు యజమాని అర్ధరాత్రి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనందపురం తహాశీల్దార్ లోకవరపు రామారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, గ్రామ సచివాలయ సర్వేలు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతాంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త



జి.మాడుగుల మండల కేంద్రంలో ఈనెల 13న జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రాడ్యుయేట్‌నీ కలిసి వైఎస్ ఆర్సిపి అభ్యర్థి సీతాంరాజు సుధాకర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జి.మాడుగుల వైఎస్సార్సీపి మండల నాయకులు నర్మనీ మత్య కొండం నాయుడు, అబ్జర్వర్ ఎస్వి రమణమూర్తి, గబ్బాడి సన్యాసి దొర, మండల కన్వినర్ కె.కళ్యాణ్, సూర్యప్రకాష్, సాగిన లక్ష్మణ్, కోరాబు కొండాబాబు, మత్యరాస గాయిత్రి మాజీ మార్కెట్ కమిటీ, చైర్మన్ ఎంపీటీసీ మత్యరాస విజయకుమారి, ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్‌కు ఓట్లు వేసి గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యరి పివిఎన్ మాధవ్ గ్రాడ్యుయేట్ ఎలక్షన్, వంజరి, గేమ్మిలి పంచాయితీ పరిధిలో గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్ గ్రాడ్యుయేట్ ఓటర్లును కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు బుజ్జిరెడ్డి, కిసాన్ మండల మోర్చా అధ్యక్షులు గెమ్మెలి వెంకటరమణ, మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు కవడం సోమలింగం, బీజేపీ మండల కార్యదర్శి అంగనాయిని సూర్య ప్రకాష్, బీజేపీ సీనియర్ నాయకులు సలుగు పెద్దిపడాల్ పాల్గొన్నారు.

## 14న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 9 ప్రభాతవార్త



జిల్లా సంయుక్త కలెక్టర్ విశాఖపట్నం వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు బృందంతో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జిల్లా కాన్ఫరెన్స్, సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 14న జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలో గల 1నుండి 19 సం.ల వయస్సు గల బాల బాలికలకు అంగన్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాల లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు, పాఠశాలలకు వెళ్లని వారు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం అల్బెండజోల్ మాత్రలను అన్ని విద్యా సంస్థల్లోను, అంగన్వాడీ కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ నియమావళి గోడ పత్రికను సంయుక్త కలెక్టర్, డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులతో ఆవిష్కరించారు. ఈ మాత్రలను ఒక సం.నుంచి రెండు సం.ల వయస్సు గల పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి తాగించాలి 2-3సం వయస్సు కల పిల్లలకు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేటట్టు చూడాలి. రెండో త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు అల్బెండజోల్ 400ఎంజి ఇవ్వబడునని, దీనికి జిల్లా యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలగ వని 14న ఈ మాత్రలు తీసుకోనివారికి ఈ నెల 18న జరిగే మాపప్ రౌండ్ కార్యక్రమంలో తప్పని సరిగా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు విద్యాశాఖ, మహిళ, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ, ఇతర శాఖల సహకారంతో నిర్వహించు చున్నారని అర్హులైన వారు అందరూ విధిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సంయుక్త కలెక్టర్, విశాఖపట్నం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారు కోరుతున్నారు. ఈ సమావేశానికి డా.రమేష్ కిషోర్, జిల్లా సమన్వయకర్త, డా.ఎస్.జీవనరాణి, డా.సమత, జిల్లా సమన్వయకర్త ఆర్‌బిఎస్‌కె సంబంధిత వైద్యులు, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, ఆరోగ్య సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

## పివిఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త

జి.మాడుగుల మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా బీజేపీ బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి పివిఎన్ మాధవ్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జాతీయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ జయప్రకాష్ నారాయణ మండల బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, బీజేపీ మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చి రెడ్డీ, ఏపీ మీడియా కన్వీనర్ గంగాధర్, రవి కుమార్ పబ్లిషర్ ఫ్లోర్ లీడర్, (రాష్ట్ర కార్య వర్గ సభ్యులు), లకే బాలయ్య దొరరేగం మత్యలింగం (బిజెవైఎం మండల కార్యదర్శి), కోటరి పార్వతమ్మ (జిల్లా మహిళా కార్యదర్శి), కవడం సోమలింగం (మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు), కవడం ఈశ్వర్‌రావు (మండలం కిసాన్ మోర్చా కార్యదర్శి), కొర్ర రాజేశ్వరి (మహిళా మండల కార్యదర్శి) పాల్గొన్నారు.

## కోడల్ని హతమార్చిన అత్త

### మద్యం సేవించి వచ్చి దాడి -తరచూ గొడవలే కారణం

ముంచంగిపుట్టు, మార్చి 9 ప్రభాతవార్త

మద్యం మత్తులో ఓ అత్త కత్తితో దాడి చేసి కోడల్ని హతమార్చిన సంఘటన మండలంలోని జర్రెల పంచాయితీ సెల్లుంపుట్టు గ్రామంలో చోటుచేసుకుంది. జి.మాడుగుల సీఐ సత్యనారాయణ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సెల్లుంపుట్టు గ్రామానికి చెందిన భార్యభర్తలు కోడా గోపాల్, బృంద నివసిస్తున్నారు. వీరికి ఎదురింటిలో గోపాల్ తల్లి దుహర్ని ఉంటోంది. ఆమె తరచూ మద్యం, జీలుగ కల్లు తాగి కోడలు బృందతో గొడవ పడుతుండేది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి 9గంటల సమయంలో అత్త దుహర్ని పూటుగా మద్యం సేవించింది. కోడలు బృంద ఇంటికి కత్తి పట్టుకొని వెళ్లి గొడవపడింది. చేతిలో ఉన్న కత్తితో కోడలు తల, వీపు, చేతి భాగాల్లో బలంగా దాడి చేసింది. దీంతో కోడలు బృందకు రక్తస్రావం కావడంతో స్పృహ కోల్పోయింది. దీంతో భర్త గోపాల్, కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. బృందను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్థారించారు. పోలీసు కేసు నమోదు కాకుండా ఉండేందుకుగాను మేడపై నుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడిందని వైద్యసిబ్బందికి చెప్పి మృతదేహాన్ని ఆస్పత్రి అంబులెన్సులో ఇంటికి తీసుకువెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి తమ్ముడు డొంబ్రు గురువారం ఉదయం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని ఎస్ఐ రవీంద్ర, జి.మాడుగుల సీఐ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సీఐ సెల్లుంపుట్టు వెళ్లి భర్త గోపాల్, అత్త దుహర్ని, కుటుంబ సభ్యులను విచారించారు. గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. స్థానిక సీహెచ్‌సీలో పోస్టుమార్టం అనంతరం బృంద మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, మార్చి 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) కొమ్మాది, మధురవాడ నందు 2023-24 విద్యా సం.కు గాను 5వ తరగతి, ఇంటర్‌మీడియట్ మొదటి సం.కి ప్రవేశం కోరు విద్యార్థులు ఈ నెల 24 మార్చి వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి తెలిపారు.

## ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం...

### గ్రామాల్లో టీడీపీ విస్తృత ప్రచారం



నక్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిరావు గెలుపు ఉత్తరాంధ్రకు ఎంతో అవసరమని దాన్ని దృష్టిలో ఉంచుకుని మొదటి ప్రాధాన్యత ఓటు చిరంజీవిరావుకు వేయాలని కోరుతూ మండలంలోని టీడీపీ శ్రేణులు అయాయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పార్టీ నాయకులు పట్టభద్రులను కలుస్తూ చిరంజీవి రావును గెలిపించకుండా మంటూ ప్రచారం సాగిస్తున్నారు. జానకయ్యపేట, రేబాక, డిఎల్ పురం, నక్కపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అడ్డూరి లోవరాజు, పెదిరెడ్డి రమేష్, మీసాల బాబులు, శభాక రమేష్, పొడగట్ల రమణ, వైయిబోయిన రమణలతో పాటు దేవావరంలో మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణలు ప్రచారం నిర్వహించారు.

## ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌కు మెజార్టీ రావాలి : ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు అత్యధిక రీతిలో మెజార్టీ రావాలంటే పట్టభద్రులందరూ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని శాసనసభ్యులు గొల్లబాబూరావు పిలుపునిచ్చారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున మండలంలోని చినదొడ్డిగల్లు, బంగారమ్మపేట, ఉద్దండపురం తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందు, గొర్ల బాబూరావు, గోసల రమణ, కొవిరి రమణ, ప్రసాదుల శ్రీను ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత

### -పోలింగు బూత్‌లను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర పట్టుభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట పోలీస్ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, స్పెషల్‌ఏ బ్రాంచ్ ఏడీసీపీ డీ.గంగాధర్ ఇతర అధికారులతో కలిసి నగరంలో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో పోలింగు బూత్‌లను సందర్శించారు. స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి, ఓటింగ్, కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు ఏర్పాటుకు తగిన సూచనలు అందజేశారు.

## నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు



### పవార్‌పై ఒవైసి తీవ్ర విమర్శలు

**కొహిమా, మార్చి 9:** నాగాలాండ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి, బిజెపి కూటమి విజ యం సాధించిన విషయం విదితమే. 60 సీట్లు ఉన్న అసెంబ్లీలో 37 సీట్లను కూటమి గెలు చు కుంది. ఈ నేపథ్యంలో ఎన్‌డిపిపి నేత, ముఖ్య మంత్రి నీఫ్యూ రియోకు మద్దతు ఇస్తున్నట్లు కాం గ్రెస్ మిత్రపక్షమైన ఎన్సీపీ ప్రకటించింది. దీనిపై ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి మండి పడ్డారు. ఎన్సీపీఅధినేత శరద్ పవార్‌ను విమర్శి స్తూ ట్వీట్ చేశారు. 'శరద్' ఒకవేళ్‌ షాదాబ్' అయ్యుంటే బిజెపికి బీటీమ్' అనే వారని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో లౌకికవాదులకు అంటరాని వాళ్లుగా మారిపోయే వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నును బిజెపి ప్రభుత్వానికి ఎన్నడూ మద్దతు ఇవ్వలేదు. ఇకపైనా ఇవ్వబోను. బిజెపికి ఎన్సీపీ మద్దతు ఇవ్వడం ఇది రెండో సారి. ఇదే చివరిది కాకపోవచ్చు కూడా' అని ట్వీట్‌చేశారు. తన సొంత పార్టీ నేత నవాబ్ మాలిక్‌ను జైలులో పెట్టించిన వారికి మద్దతు ఇస్తున్నారని ఒవైసి విమర్శించారు. నాగాలాండ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నీఫ్యూ రియోకు మద్దతు ఇవ్వాలని శరద్ పవార్ నిర్ణయించారని ఎన్సీపీ నార్త ఈస్ట్ ఇన్‌ఛార్జ్ వ్యాఖ్యానించారు. సిఎం రియోకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసివెళ్లాలని కూడా సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసి విమర్శలు చేశారు.

## పాన్..ఆధార్ 31 వరకల్లా లింక్ చేయాలి

### లేదంటే లావాదేవీలకు ఆటంకం: సెబి

**న్యూఢిల్లీ, మార్చి 9:** పాన్ కార్డును ఆధార్‌తో ఈ నెల 31 వరకెల్లా అనుసం ధానం(లింక్) చేసుకో వాలని, లేదంటే పాన్ కార్డు పని చేయదని స్టాక్ మార్కెట్ నియంత్రణసంస్థ సెబీ ఆదేశించింది. లింక్ చేసినవారికి స్టాక్‌మార్కెట్‌లో లావా దేవీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచిం చింది. గతేడాది మార్చిలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సిబిడిటి) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ యేడాది మార్చి 31 కల్లా పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్‌తో లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదు. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వారిపై చర్యలుంటాయి. ఒకవేళ ఎవరైనా ఆధార్‌తో పాన్ కార్డు లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదని, వారిని కెవైసి పూర్తి చేయని వారిగా (నాన్ కెవైసిగా) పరిగణించడంతోపాటు వారి లావాదేవీలపై పరిమితులు విధిస్తామని సెబీ పేర్కొంది. ఈ నెల 31లోగా లింక్ చేయడానికి రూ.1000ఆలస్య రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి2021ఆర్థికబిల్లులో కేంద్రప్రభుత్వంకొత్తసెక్షన్ 234హెచ్‌ను ప్రవేశపెట్టింది.

## అమిత్‌షా కాన్వాయ్‌లోకి దూసుకెళ్లిన కారు

### త్రిపురలో జరిగిన ఘటనపై దర్యాప్తు

**అగర్తలా, మార్చి 9:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రిపుర పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోకి ఓ కారు వేగంగా దూసుకు రావడం తీవ్ర అలజడి సృష్టించింది. అమిత్ షా అగర్తలా ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నపుడు ఈ ఘటన జరిగింది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ప్రమాణస్వీకార కార్యక్రమానికి అమిత్‌షా బుధవారంహాజరయ్యారు. ఆ కార్య క్రమం ముగించుకొని తిరిగి వెళ్తుండగా భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. గెస్ట్ హౌస్ నుంచి అగర్తలా విమానాశ్రయానికి అమిత్‌షా కాన్వాయ్ వెళ్తుండగా..ఆ మార్గంలో అధికారులు సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా, ఓ వ్యక్తి మాత్రం ఆగకుండా తనకారులో ముందుకొచ్చాడు. పోలీసులు ఆ కారును అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అతడువేగంగా కాన్వాయ్‌లోకి దూసుకురావడం కలకలంరేపింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుస్తోంది.ఘటనపై పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా ఈ ఘటనపై దృష్టి సారించాయి. దీనిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించినట్లు తెలు స్తోంది. మాణిక్ సాహా రెండోసారి త్రిపుర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారన్నది గమనార్హం.

## ఒక్కరోజులో కరోనా కేసులు 379, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,89,072

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 379 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,072కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,119 మంది కోలుకోగా 3177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,776కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89, 207 మంది వరకు కోలుకు న్నారు. 1,48, 423 మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,193కి చేరింది. అందులో 67,58,153మంది కోలు కున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,327కి చేరింది. అందులో 40,33,585 మంది కోలుకున్నారు. 40,311మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,089కి చేరింది. అందులో 35,56,854 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.10 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 68.08 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్న దేశాల్లో అయితే వైరస్ ఆందోళన మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.10కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.08 లక్షలమంది చనిపోయారు. మరో 40,467 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.67 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమంది చనిపోయారు. మరో 6474 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.14 లక్షల మందిచనిపోయారు. మరో 7468 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.37 లక్షలమందిచనిపోయారు. మరో 15,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,188 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,04,176 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమంది వైరస్‌తో పోరాడుతుంటే వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,338 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకివారిలో 26,221 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి

### పలు నగరాల్లో విద్యుత్ వ్యవస్థల ధ్వంసం

**కీవ్, మార్చి 9:** ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల వర్షం కురి పించింది. ఒక్కరోజులోనే పలు నగరాలపై 81 క్షిప ణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో మొత్తం ఆరుగురు పౌరులు మరణించారు. క్షిపణి దాడుల్ని ఉక్రెయిన్ రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము 34 క్షిపణులతోపాటు షాహిద్ డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. రష్యా ల్వీవ్‌పై జరిపిన రాకెట్ దాడిలో ఐదుగురు చనిపోయారు. డెనిప్రోపెట్రోవస్క్‌పై జరిగిన క్షిపణి దాడిలో మరో వ్యక్తి చనిపోయాడు. ఈ క్షిపణి దాడుల సంద ర్భంగా జపోరిజియా అణు విద్యుత్ కేంద్రానికి ఉక్రెయిన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కేంద్రానికి విద్యుత్ సరఫరాను ఉక్రెయిన్ అధికారులే నిలిపి వేశారని రష్యా ఆరోపిస్తోంది. జపోరిజియాను గతంలోనే రష్యా ఆక్రమించుకొని ఈ కేంద్రాన్ని రష్యా అధికారులే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డీజిల్ ద్వారా ఈ కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తున్నామని రష్యా వెల్లడించింది. అణు విద్యుత్ కేంద్రం నడవాలంటే నిరంతర విద్యుత్ సరఫరా అవసరమన్నది గమనార్హం.

**కీవ్‌పైనా క్షిపణులు, 40 శాతం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా:** గురువారం ఉదయం కూడా రష్యా దాడులు జరిపింది. క్షిపణులతోపాటు డ్రోన్లతో కీవ్‌లోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలపై రష్యాదాడులు జరిపింది. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు షెల్టర్లలోనే ఉండాలని కీవ్ మేయర్ విజ్ఞప్తి చేశారు. కీవ్‌లోని ప్రతి 10 ఇళ్లలో నాలుగు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రేవు నగరమైన ఒడెస్సాలోనూ విద్యుత్ వ్యవస్థలపై భారీగా క్షిపణి దాడులు జరిగాయి. దాంతో,చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఖర్కివ్ నగరంపైనా రష్యా క్షిపణులు పడ్డాయి. పలుభవనాలు ధ్వంసమయ్యాయి.

ఈ యేడాది జనవరి తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ యుద్ధాన్ని కొన్నేళ్లపాటు సాగదీస్తారని అమెరికాకు చెందిన నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఆవ్రియల్ హైనస్ వెల్లడించారు. భారీ దాడులు చేసే సామర్థ్యం రష్యా వద్ద లేదని, అందుకే విరామాలతో కూడిన సుదీర్ఘయుద్ధమే రష్యా ముందున్న ప్రత్యామ్నాయమని ఆమె పేర్కొన్నారు. బక్ముత్‌నగరంపై ఆధిక్యం కోసం రష్యా సేనలు పోరాడుతున్నాయి. తాజాగా రష్యా దళాలు ఈ నగరంలోకి కొంతమేర ముందుకు సాగాయి.













ఈవెంట్ పిక్స్: హోలీ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# 'మీటర్' టీజర్ లాంచ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకడు బాబీ మాట్లాడారు.. నిర్మాత చెర్రీగారు చాలా క్లాస్‌గా కన్పిస్తారుగానీ, లోపల మాసన మీటర్ ఉందన్నారు. మా అసోసియేషన్ రమేష్‌పై నమ్మకం ఉంచి ఈసినిమా ఇచ్చిన చెర్రీ, మైత్రీ



మూవీ మేకర్స్ కిరణ్ అబ్బవరంకు ధన్యవాదాలు అన్నారు. ఈసినిమాతో కిరణ్ అబ్బవరంకు మాస్ మీటర్‌ను సెట్ చేస్తుందన్నారు. టీజర్ చూస్తుంటే పక్కా మాస్ కమర్షియల్ మీటర్ అన్పిస్తోందన్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చిన్నపుడు ఎలాంటి సినిమాలు చూసి థియేటర్‌లో విజిల్స్ కొట్టి గోఎల చేశానో అలాంటి సబ్జెక్టు ఉన్న సినిమా అన్నారు. ఒక యంగ్ హీరోని నమ్మి ఇంత పెట్టుబడి పెట్టటం చిన్న విషయం కాదన్నారు. నన్ను నమ్మి ఇంత పెట్టుబడి పెట్టిన నిర్మాత చెర్రీగారికి ధన్యవాదాలు అన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీశారన్నారు..ఈచిత్రం అందరినీ ఆకుట్టకునేలా ఉంటుందన్నారు. నిర్మాత చెర్రి, మైత్రీ మూవీ మేకర్స్ సిఇఒ చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు..

# గౌతమ్ కార్తీక్ 'ఆగస్టు 16, 1947'

దేశ స్వాతంత్ర్యం గురించి ఇప్పటి వరకు ఎవరూ చెప్పని షాకింగ్ కథతో ఏఆర్ మురుగదాస్ ప్రొడక్షన్ ఆగస్టు 16, 1947 సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తోంది. గౌతమ్ కార్తీక్ హీోగా వర్పుల్‌బుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏఆర్ రెహమాన్ ప్రొడక్షన్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై ఏఆర్ మురుగదాస్, ఓం ప్రకాష్ బట్, నర్సీరామ్‌చౌదరి సంయుక్తంగా నిర్మించిన



చిత్రమిది.. ఏప్రిల్ 7న ఆగస్టు 16, 1947 చిత్రాన్ని ప్రేక్షకులముందుకు ఈచిత్రాన్ని తీసుకువస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. తమిళంతోపాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు భాషల్లో ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ప్రేక్షకులను స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి ఈసినిమా తీసుకువెళ్తుందని, యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నిర్మాతలు తెలిపారు.పోన్‌కుమార్ దర్శకత్వం వహించారు.. గౌతమ్ కార్తీక్ సరసన రేవతి నటించారు.. హీరోయిన్‌గా ఆమెకిది తొలి చిత్రం.. ఈసందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోని ఒక పల్లెటూరిలో జరిగే కథతో రూపొందించిన హిస్టారికల్ సినిమా అని

# పాట విజయం సంతోషాన్నిచ్చింది

ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. నాగశౌర్య, మాళవిక నాయర్ జంటగా నటిస్తున్నారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందిస్తున్నారు. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మీడియాతో మాట్లాడారు.



ఆయన మాటల్లోనే.. చెక్ సినిమా తర్వాత కోవిడ్ కారణంగా కాస్త విరామం వచ్చింది.. కానీ 2022 ద్వితీయార్థం నుంచి జీవింలో ఎపుడూ లేనంత సంతోషంగా ఉన్నాను.. ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి మార్చి 17న విడుదల కానుంది.. దాని తర్వాత ఇంటింటి రామాయఱణం, విద్యవాసుల అహం రానున్నా యి. వీటితోపాటు మరో రెండు వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాను.. ప్రస్తుతం వర్క్‌పరంగా సంతృప్తిగా ఉన్నాను. ఇటీవల విడుదలైన కనుల చాటు మేఘమా పాటకు వస్తున్న స్పందన నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది.. ప్రేమలు చాలా రకాలుగా ఉంటాయి. ఇది మోహం లేని మధురమైన ప్రేమ.. ఇటువంటి సంద్భంలో వచ్చినప్రేమ పాటను నేను ఇప్పటి వరకు చేయలేదు.. శ్రీనివాస్‌గారి అభిరుచికి తగ్గట్టుగా స్వరపరచటం జరిగింది.. కేవలం ట్యూన్ మాత్రమే కాదు.. లక్ష్మీభూపాల్ రాసిన లిరిక్స్, అభాస్ జోషి గాత్రం ఎంతో నచ్చాయి. ఈ పాట హిట్ అవ్వటంతో వాళ్ల ప్రమేయం చాలా ఉంది. రూపుదిద్దుకుంటున్నపుడే ఈ పాట హిట్ అవుతుందని నాకు తెలుసు.. అందుకు ముందు నుంచే ఆ పాట పట్ల ప్రేమ పెంచుకుంటూ వచ్చాను.. దానికి తగ్గట్టుగానే విడుదలవ్వగానే అందరికీ నచ్చటం సంతోషాన్నిచ్చింది. కాగా నిజానికి ఈ సినిమాకు మందుగా వివేక్‌సాగర్ సంగీత దర్శ కుడు. ఐదుపాటల్లో ఆయనొక పాట స్వరపరిచారు. ఈసినిమా 2019లోనే మొదలైంది.. కానీ కోవిడ్ కారణంగా దాదాపు రెండేళ్ల గ్యాప్ వచ్చింది.. ఆ తర్వాత వివేక్‌గారు, శ్రీనివాస్‌గారు అడగటంతో నేను ఈ ప్రాజెక్టులోని వచ్చాను. వివేక్ సాగర్ స్వరపరిచిన పాట అప్పటికే షూటింగ్ అయిపోవటంతో మిగతా నాలుగు పాటలు, నేపథ్య సంగీతం నేను అందించాను. అవకాశమొస్తే కమర్షియల్ సినిమాలు కచ్చితంగా చేస్తాను.. అధినాయకుడు, బాస్ సినిమాలు చేశాను.. కానీ ఆశించినస్థాయిలో ఆడలేదు. అవి సూపర్‌హిట్ అయ్యుంటే వరుస అవకాశాలు వచ్చేవి అనుకుం టున్నాను.. సంగీతం విషయంలో అధిక భాగం దర్శకులదే పాత్ర ఉంటుంది.. దర్శకుడి అభిరుచిని బట్టే సినిమా, సంగీతం ఉంటాయి.. మనం చేసే పనిలో మన స్వభావం కన్పిస్తుంది.. నా సంగీతం బాగుందంటే అందులో చాలా వరకు నా దర్శకులకే క్రెడిట్ ఇస్తాను.




స్వీటీ బ్యూటీ అనుష్క శెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతోంది. ఈచిత్రానికి మహేష్ కుమార్ దర్శకుడు. తాజాగా ఈచిత్రం నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా అనుష్క శెట్టి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో అనుష్క చాలా అందంగా కన్పిస్తోంది. విదేశీ లొకేషన్‌లో ఓ బిజీ రోడ్ తనదైన శైలిలో నవ్వుతూ రోడ్ దాటుతున్నట్టుగా ఉంది.. తన లుక్ కూడ చాలా హాట్‌గా ఉంది.. తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోప్లి విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేయబోతున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు..

# 'గీత సాక్షిగా' రిలీజ్ డేట్ ఫిక్స్

నిజఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్‌డ్రామా గీత సాక్షిగా.. ఆదర్శ్, చిత్రా శుక్లా జంటగా నటించారు. ఈచిత్రం ప్రకటించినప్పటి నుంచి అందరిలో తెలియని ఆసక్తిని క్రియేట్ చేసింది. అంతేకాకుండా ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది...



ఇటీవల విడుదలైన మూవీ ఫస్ట్‌లుక్, టీజర్, సాంగ్‌తో సినిమాపై మంచి వైబ్ క్రియేట్ అయ్యిం ది.. హోలీ సందర్భంగా తాజాగా మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈసినిమాను మార్చి 22న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్టు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రం తెలుగుతో పాటు హిందీలోనూ రిలీజ్ కానుంది.. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పటికీ ఆదరిస్తారని గీతసాక్షిగా మరోసారి ప్రూవ్ చేసింది.. నిజజీవిత ఘటనల ఆధారంగా మంచి కంటెంట్ ఓరియెంటెడ్ కథను అందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈ చిత్రంలో చరిష్మా కీరోల్ పోషించింది. ఆమె చుట్టూనే కథాంశం తిరుగుతుందని మేకర్స్ తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, రూపేష్ శెట్టి, చరిష్మా, భరణిశంకర్ తదితరులు నటిస్తున్నారు. చేతన్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై చేతన్ రాజ్ ఈసినిమాను నిర్మించటమే కాకుండా స్టోరీ కూడ రాశారు.

# ఎంటర్‌టైనర్‌గా సిఎస్ఐ సనాతన్

చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి సునిత సమర్పణలో అజయ్ శ్రీనివాస్ నిర్మించిన చిత్రం సిఎస్ఐ సనాతన్.. ఆది సాయికుమార్, మిషా నారంగ్, నందినీరాయ్, వాసంతి, తారక్ పొన్నప్ప, ఆలీ రజా, ఖయ్యూమ్ నటిస్తున్నారు. ఈ శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత డిఎస్‌రావు మాట్లాడారు. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులకు బాగా నచ్చుతాయన్నారు. శాంతయ్యగారు కథలను నమ్మే వ్యక్తి అన్నారు. నేను



నిర్మించిన సినిమాలకు కథల విషయంలో సలహాలు ఇచ్చేవారన్నారు. ఇపుడుప్రేక్షకుల ట్రెండ్ మారిందని,హీరోలను బట్టి కాక కంటెంట్‌కే ఓటు వేస్తున్నారన్నారు. ఆ కంటెంట్ ట్రైలర్‌లోనే చూపించగలిగితే కచ్చితంగా థియేటర్ వరకూ వస్తారన్నారు.. నిర్మాత అజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆది అన్నకు ఈ కథచెప్పగానే ఆయన చాలా ఎగ్జయిట్ అయ్యారన్నారు. ఈ సినిమాపై నమ్మకంతో థియేటర్‌కు వచ్చే ఆడియెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ డిజప్పాయింట్ కారని కచ్చితంగా చెప్పగలను అన్నారు. కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి వాసంతి, యాంకర్ కమ్ యాక్టర్ రోజా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కుమార్, శివ కార్తిక్, నటుడు నాగేశ్వరరావు, దర్శకుడు శివశంకర్ దేవ్ మాట్లాడారు,.

# 'దసరా' నుంచి మూడో పాట

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, మొదటి రెండు పాటలకు అన్ని భాషల్లో అద్భుతమైన స్పందన వచ్చిది. సంతోష్ నారాయణ్ విభిన్న ట్రాక్‌లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. మూడవ సింగిల్ చమ్కీల అంగి లేసి పాట ఇపుడు విడుదలైంది.. ఈ పాట ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కి సెట్ అయ్యేలా మెలోడీ, సంతోష్ నారాయణ్



డీప్ రూటెడ్ సాంగ్‌ని స్కోర్ చేశారు. ఈ పాటలో నాని దసరా బుల్లోడులా కన్పించారు. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది.. భార్యాభర్తలకు ఒకరిపై మరొకరు ఉండే అభిప్రా యాలను కాసర్ల శ్యామ్ తనసాహిత్యంతో అందంగా ఆవిష్కరించారు.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానంపై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'యాంగర్ టేల్స్'కు రిలేట్ అవుతారు

సుహాస్, తరుణ్‌భాస్కర్, బిందుమాధవి, మడోన్నా సెబాస్టియన్ తదితరులు నటిం చిన వెబ్‌సిరీసన యాంగర్ టేల్స్.. ఫ్యాన్‌మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నాలుగు భిన్నమైన కథలతో రూపొందిన ఈఅంథాలజీ డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్‌లో ఈనెల 9 నుంచి స్ట్రీమ్ కాబోతోంది.. నితిన్ ప్రభల తిలక్ డైరెక్టు చేసిన ఈసిరీకు సంబం ధించిన నాలుగు కథలను నలుగురు సినిమాటోగ్రాఫ ర్లు పనిచేయటం విశేషం.. ఈసందర్భంగా ఈసిరీస్‌కు సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్




జరిగింది.. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు.. దర్శకుడు నితిన్ ఈ కథ చెప్పిన పుడు బాగా నచ్చిందన్నారు. ఈసిరీస్ నిర్మాణంలో ఆర్టిస్టుతోపాటు టెక్నీషియన్లు అంతా బాగా కోఆపరేట్ చేశారని అన్నారు. షూటింగ్ అంతా చాలా కూల్‌గా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కథలతో వస్తామన్నారు. కార్యక్రమంలో రచయిత, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్ కార్తికేయ, సంగీత దర్శకుడు స్మరణ్ సాయి, యాంగర్ టేల్స్ సిరీస్‌తో నటుడిగా పరిచయం అవుతున్న ఫణి ఆచార్య, దర్శకుడు నుంచి నటుడిగా మారిన వెంకటేష్ మహా, రాధ పాత్రలో నటించిన బిందుమాధవి, ప్రముఖ దర్శకుడు సందీప్ రాజ్, ప్రముఖ నిర్మాత శరత్, సుహాస్, ప్రభల నితిన్ తికల్, షణ్ముఖ్ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# రామబాణం .. భైరవిగా డింపుల్ హాయతి



గోపీచంద్, దర్శకుడు శ్రీవాసన కలిసి రెండు బ్లాక్‌బస్టర్స్ అందించారు. ఇపుడు వారి మూడోచిత్రం రామబాణం..తో హ్యాట్రిక్ పూర్తి చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచొభొట్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గోపీచంద్‌కు జోడీగా డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది. హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా ఈసినిమా నుంచి డింపుల్ హాయతి పాత్రను పరిచయం చేయశారు.. ఎత్నిక్ వేర్‌లో అద్భుతంగా కన్పించిన డింపుల్. భైరవిగా స్టైల్‌గా ఎంట్రీ ఇచ్చింది.. మిక్కీ జే మేయర్ ఈ వీడియోకు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌చేశారు.. ఈచిత్రంలో జగపతి బాబు, ఖుష్బూ, గోపీచంద్ అన్నా వదినల పాత్రలు పోషించారు.. సోషల్ మెసేజ్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవించిన బలమైన కథాంశంతో రూపొందిన చిత్రం రామబాణం.. గోపీచంద్ పూర్తిభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. సమ్మర్ కానుకగా ఈచిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'సత్తిగాని రెండెకరాలు' టీజర్

తెలుగు ఓటిటి మాధ్యమం ఆహా సరికొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ఇపుడు సత్తిగాని రెండు ఎకరాలు.సినిమా స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. ఆహా. మైత్రీ మూవీ మేకర్స్ కలిసి నిర్మించిన చిత్రమిది.. అభినవ్ దండా దర్శకుడు ఈసినిమా మార్చి 17 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది.. ఇటీవల ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈసినిమాలో పుష్పఫేం కేశవ్ హీరోగా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, రాజ్ తిరందాసు, అనీషా దామా



ఇతర కీలకపాత్రల్లో టిస్తున్నారు.. గ్రామీణ ప్రాంతాల జీవితాలకు అద్దంపట్టేలా కన్పిస్తోంది టీజర్... జగదీష్ ప్రతాప్ ఇప్పటి వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కన్పించనున్నారు.. కూతురు కోసం సర్వస్వం త్యాగం చేయాలనుకునే తండ్రి పాత్రలో ఓ బలమైన ఎమోషన్ సినిమాలో రన్ అవుతుంది అర్థమవుతుంది.. అలాగే ఆద్యంతం నవ్వులతో , ఆనూహ్యామైన మలుపులతో అలరిస్తుందని తెలుస్తోంది.. నిర్మాత మైత్రీ మూవీమేకర్స్ వై.రవిశంకర్ మాట్లాడుతూ, ఎంతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌ను మిక్స్‌చేసి సత్తిగాని రెండెకరాలు స్క్రిప్టు చేశామన్నారు. ప్రేక్షకులకు ఎపుడూ ఏదో కొత్తగా చెప్పాలని వారిని వినోదింపజేయాలని ఫిల్మ్‌మేకర్‌గా నా ఆలోచన అందులో భాగంగానే ఆహాతో కలిసి ఈసినిమాను నిర్మించామన్నారు. మార్చి 17న విడుదల చేస్తామన్నారు..

## ముగిసిన డోలోత్సవాలు



గార, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకూర్మంలోని శ్రీకూర్మనాథుని డోలోత్సవాలు బుధవారంతో ముగిసాయి. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని డోల మండపం వద్ద ఊయలసేవలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు సిహెచ్.సీతారామ నృసింహాచార్యులు ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ ఇఒ జి.గురునాధరావు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గార ఎస్సై పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## పశువులకు టీకాలు



గార, మార్చి 8 ప్రభాతవార్త

అంపోలు పశువైద్యశాలలో పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధికి సంబంధించి టీకాలు బుధవారం వేశారు. సుమారు 150 పశువులకు ఈ టీకాలు వేసినట్లు డాక్టర్ జి.సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి



వీరఘట్టం, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలంటూ బుధవారం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్యేపాలవలస విక్రాంత్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు పట్టభద్రుల నివాసాలకు వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం జగన్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందులో భాగంగా విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మార్చబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశ, విదేశాల నుంచి పెద్దఎత్తున దిగ్గజ పారిశ్రామికవేత్తలు విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు తరలి వచ్చారని వారు గుర్తు చేశారు. వెనుకబడిన కులాలు, దళితులు, మైనార్టీలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, రైతు సంఘ అధ్యక్షులు కర్రి లీలాప్రసాదరావు, వైకాపా సీనియర్ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, పట్టణశాఖ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, భోగి లతామాణిక్య చంద్రశేఖరరావు, పోరెడ్డి వెంకటనాయుడు, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త

వైసీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు కోట గోవిందరావు అన్నారు. బుధవారం సరుబుజ్జిలి మండలంలో కూనజమ్మనపేట, విజయరాంపురం, బప్పడం, గోనెపాడు, పెద్దసవళాపురం, సిందువాడ, షళంత్రి పంచాయతీలలో పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి పట్టభద్రుని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట గోవిందరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గొంతు బలంగా వినిపించాలన్న ఈ ప్రాంతం సమస్యలపై మండలంలో చర్చ జరగాలన్నా సుధాకర్ లాంటి వ్యక్తులు అవసరమన్నారు. చరిత్రలో ఎన్నడు జరగని విధంగా ఏపిలో చక్కని పాలన ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారని అన్నారు. ప్రజల్లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఉన్న సానుకూల ధోరణికి ఓట్ల రూపంలో తెలియపర్చాలని ఓటర్లుకు సూచించారు. ఆయన వెంట కోట జస్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం



మెళియాపుట్టి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని సుందరాడ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్స్‌ను కలిసి వైస్ ఎంపీపీ సవర ఆదినాయుడు, సర్పంచ్ మామిడి ధర్మారావు, మాజీ సర్పంచ్‌మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి పడాల శ్రీను ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జనపరెడ్డి కన్నబాబు, పెద్దింటి చంద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ శంకర్ బోరాడో, ఉపాధ్యాయులు ప్రకాష్ జెన్నా మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి



మందస, మార్చి 8 ప్రభాతవార్త

76 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒకేసారి ఒక లక్ష యాభైవేలు ప్రభుత్వ సచివాలయం ఉద్యోగాలు నోటిఫికేషన్ తీసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించినందుకు, నిరుద్యోగ భృతి అంటూ మోసం చేసిన టీడీపీకి తలదన్నేలా రెండు లక్షల యాభై వేల మందికి వాలంటీర్ ఉద్యోగం ఇచ్చి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించినందుకు, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తున్న హోంగార్డు జీతాలు పెంచినందుకు, ఆశా కార్యకర్తల జీతాలు 3వేలు నుంచి 10వేలు జీతం పెంచినందుకు, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసినందుకు, మూడు నెలలు ముందు 6వేల పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాలు తీసినందుకు, ప్రభుత్వ ఆసుపత్రిలలో 40వేలు ప్రభుత్వ ఉద్యోగాలు తీసినందుకు, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసినందుకు, ఇప్పుడు మళ్లీ 13వేల మంది సచివాలయం ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి వీరందరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు ద్వారా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి తద్వారా రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని గర్వంగా ఉంది. ఈకార్యక్రమంలో బత్తిని లక్ష్మణ్, జుత్తు పాపారావు పాల్గొన్నారు.


## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



రేగిడి, మార్చి 8 ప్రభావార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన రాజాం నియోజకవర్గం రేగిడి మండలం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ స్టేష న్‌ల్లో పని చేస్తున్న నలుగురు మహిళా ఉద్యోగినిలకు మహి ళా దినోత్సవం సందర్భంగా దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అలాగే మంచి పేరు ప్రఖ్యాతలు పొందే విధంగా ఉద్యోగం చేసి కీర్తి ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. తమ వృత్తికి న్యాయం చేసినట్లయితే దానంతట అవేపేరు ప్రఖ్యాతలు, కీర్తిప్రతిష్టలు ప్రజల్లో వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేగిడి పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మగపిల్లలతో పాటు ఆడపిల్లలందరినీ చదివించాలి



ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎపిఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో మహిళలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల మహిళా సమాఖ్యలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎపిఎం మాట్లాడుతూ మహిళలు అంతా మగ పిల్లలతో పాటు ఆడపిల్లలందరినీ చక్కగా చదివించాలని, కుటుంబంలో, సమాజంలో మహిళలు మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా చైతన్యవంతులై గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామస్థాయి మహిళా ప్రతినిధులు, సిబ్బందిని సన్మానించారు. మండలస్థాయి ముగ్గుల పోటీ, వంటల పోటీ, పాటల పోటీ, మ్యూజికల్ చైర్స్ తదితర విజేతలందరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ సంఘాల విఓఎలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, తదితర మహిళా సంఘ ప్రతినిధులంతా పాల్గొన్నారు.

## సరికొత్త ఉషస్సుకు నాంది పలకాలి

ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త

మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటుకు సద్వినియోగం చేసుకుని సరికొత్త ఉషస్సుకు మహిళలు నాంది పలకాలని కమిషనర్ కె.అప్పలనాయుడు (పూ.అ.భా) పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సాధికారతలో భాగంగా సంక్షేమ పథకాల అమలులో మహిళలకే అగ్రతాంబూలం కల్పిస్తున్న విషయం గమనించాలని సూచించారు. ఈ దిశగా రాష్ట్రంలో దిశ చట్టం చేసి మహిళా భద్రతకు కల్పిస్తున్న ప్రాధాన్యం దేశానికే తలమానికమన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎవి శ్రీనివాస్, తదితర మెప్మా, మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ఎకో డాట్ ఫిఫ్త్ జన్

సరుబుజ్జిలి, మార్చి 8 ప్రభాతవార్త

భారతదేశంలో అలెక్స ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకుని అమెజాన్ తమ పూర్తి సరికొత్త ఎకో డాట్ ఫిఫ్త్‌జన్‌ను మెరుగైన ఆడియో, అల్ట్రా సౌండ్ మోషన్ డిటెక్షన్, ఉష్ణోగ్రత సెన్సార్, ట్యాప్ గెశ్చర్ కంట్రోల్‌తో విడుదల చేసింది. అత్యుత్తమ సౌండింగ్ ఎకో డాట్ ఫిఫ్త్ జన్ నిలుస్తుందని అమెజాన్ డివైసెస్ డైరెక్టర్ పరాగ్ గుప్తా చెప్పారు. ఇది స్పష్టమైన ఒకల్స్ అందించడంతో పాటుగా తమ గత తరాలతో పోలిస్తే రెట్టింపు బాస్‌ను అందిస్తుందని, అంతర్గతంగా నిర్మించిన అల్ట్రా సౌండ్ మోషన్ డిటెక్షన్ టెంపరేచర్ సెన్సార్‌తో ఇది వినియోగదారులు తమకు ఉపయుక్తమైన స్మార్ట్ హోం రొటీన్స్‌ను అనుకూలమైన ఎలక్ట్రానిక్స్ నుంచి స్వయంచాలకంగా గదిలోని దీపాలను గదిలో ప్రవేశించినంతనే స్విచ్‌ఆన్ చేయడం మరియు గది మరీ వేడిగా ఉంటే ఏసీలను స్విచ్ ఆన్ చేయడం వంటివి చేయవచ్చున్నారు. అమెజాన్‌పై అత్యుత్తమంగా విక్రయించబడుతున్న స్మార్ట్ స్పీకర్ ఎకోడాట్ వినియోగదారులు కేవలం తమ గొంతు వినియోగించి, అలెక్సాను ఇంగ్లీష్, హిందీ, సంగీతం వినిపించడం, జోక్స్ వినిపించడం, గేమ్స్ ప్లే చేయడం, స్మార్ట్ హోం అప్లయె న్సస్‌ను నియంత్రించడం, టైమర్లను సెట్ చేయడం, లిస్ట్‌కు ఐటమ్స్ జోడించడం, రిమైండర్లను సృష్టించడం, బిల్లు చెల్లింపులు చేయడం వంటివెన్నో చేయవచ్చునని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పిఏసిఎస్ అధ్యక్షులు 'చింతాడ'



కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని నేరడి సచివాలయం పరిధిలో గల జోగిపాడు, ఉప్పరపేట, నేరడి, మురళిపేట తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ మేరకు చింతాడ పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు మండల వైసీపీ కార్యదర్శి మఠం పూర్ణ, మెట్టూరు 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, నేరడి సర్పంచ్ నక్క వెంకటరావు, డిజిటల్ మీడియా కోఆర్డినేటర్ గేదెల చినబాబు, మండల సోషల్ మీడియా కన్వీనర్, వైసీపీ మండల నాయకులు మంగి నరసింహరెడ్డి, గ్రామ వాలంటీర్ మురపాక రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా... యువకుడు మృతి





సంతబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట గ్రామ సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో బొంగు రాజా (38) అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నౌపడకి చెందిన బొంగు రాజా (38) నౌపడా నుంచి కోటపాడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పొలాల్లోకి దూసుకుపోయి బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడు రాజా జమ్ము కాశ్మీర్‌లో ఒక ప్రైవేటు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తున్నట్లు బంధువులకు చెప్పే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడికి భార్య దివ్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే నౌపడ ఎస్సై మెట్ట చంద్రరావుసంఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నౌపడ ఎస్సై బి.లావణ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో రాజా మృతి చెందగా కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## నవజీవన్ ఆశ్రమంలో హోలీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పాతపట్నం, మార్చి 8 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మండలంలోని నవజీవన్ పేద విద్యార్థుల ఆశ్రమం నందు హోలీ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదాలు తెలియని పెదాలకు అమృత వాక్యం అమ్మా మనల్ని కంటిపాపలా కాపాడే ఆ స్త్రీమూర్తికి శిరస్సు వంచి నమస్కరిస్తూ యాత్ర నార్యస్తు పుజ్యంతే రమంతే తత్ర దేవతా! అనేనానుడి ప్రతీ మగవాని విజయవం వెనుక ఒక స్త్రీ ఉంటుందని అన్నారు. మహిళా దినోత్సవాన్ని విద్యార్థినులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులతో సరదాగా హోలీ రంగులు వేసుకుని ఆనందోత్సవంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నీలమ్మదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, వైసీపీ మండల కార్యదర్శి గోకవలస రాము, కాపు యువజన నేత టంకాల సుధాకర్, కర్రి లక్ష్మీనారాయణ, వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు జానకమ్మ, కాగువాడ సర్పంచ్ జక్కర ఉమా, నవజీవన ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

హోలీ పండుగను కంచిలి మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలతో భాజా భజంత్రీలతో నృత్యాలుచేస్తూ పండగ జరుపుకున్నారు. చాలా చోట్ల మిఠాయిలు పంచి పెట్టారు.

## ఇంటింటా తెదేపా నాయకులు ప్రచారం

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. తెలుగు యువత మండల అధ్యక్షులు దువ్వు కామేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మురళీమోహన్ పట్నాయక్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బొడ్డ హరిబాబు, వూనా రవికుమార్‌లు తెలుగుదేశం బలపర్చిన చిరంజీవిని గెలిపించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు



పాతపట్నం, మార్చి 8 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ అన్నారు. రైతుకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యం అను అంశంపై రైతులతో పొలంబడి నిర్వహించి రైతులకు వివరించారు. డోల జగన్ అనే రైతు పొలంలో కొంత మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంపై శిక్షణ ఇస్తూ ఒకే పొలంలో 25 నుంచి 30 రకాల విత్తనాలు వేయించి వాటి యొక్క ఉపయోగాలు గూర్చి రైతులకు తెలియజేశారు. అదే విధంగా తొలకరి వర్షాల ముందు ప్రతిరైతు విత్తన బంతులను పొలాల్లో అమర్చుకోవాలని, తద్వారా పొలంలో చల్లిన విత్తనాలను పక్షులు గాని చీమలు గాని నాశనం చేయకుండా వాతావరణానికి అనుకూలంగా రక్షణగా ఉంటాయని అనువైన సమయంలో విత్తనాలు మొలకెత్తుతాయని రైతులకు వివరించారు. అందులో భాగంగా 50 మంది రైతులకు బీజామృతం తయారు చేయు విధానాన్ని తెలిపారు. వీటి ద్వారా విత్తన శుద్ధి జరుగుతుందని,తద్వారా మొక్కలకు చీడ పురుగుల బెడద తప్పుతుదందని అన్నారు. ప్రతి ఒక రైతు వేసవిలో పిఎండిఎస్ వేసుకుని రెండు ఇంచీల మందంలో పంట వ్యర్థాలను మల్చింగ్ చేసుకోవడం ద్వారా భూమిపై తేమ యధావిధంగా ఉంటుందని సూక్ష్మజీవుల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సీతంరాజును గెలిపించండి



బూర్జ, మార్చి 8 ప్రభాతవార్త

బూర్జ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు పట్టభద్రులను కోరారు. బుధవారం గుత్తావల్లి, లాబామ్ గ్రామాల్లో ఆయనతో పాటు వైఎస్సార్ నాయకులు ప్రచారం చేశారు. ఆయనతో పాటు జెడ్పీటిసి బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కర్ణం కృష్ణమనాయుడు, మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి బొడ్డేపల్లి రమణమ్మ, సచివాలయం కన్వీనర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు సూరపు ఉదయ్‌కుమార్, డైరెక్టర్ వావిలపల్లి గోవిందరావు, ప్రత్యేక ఆహ్వానితులు బొడ్డేపల్లి నాగరాజు, స్థానిక సర్పంచ్ అభ్యర్థి బొడ్డేపల్లి నారాయణమూర్తి, లాభం సర్పంచ్ అభ్యర్థి బెజ్జిపురం అప్పలనాయుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మామిడి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5లక్షల 50వేలు అందజేత



కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

ఇటీవల భవన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలో ఊడికలపాడు గ్రామానికి చెందిన నేతింటి సూర్యనారాయణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 5లక్షల 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూర్యనారాయణ సోదరుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు నేతింటి అప్పలస్వామికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎస్.జనార్ధనరావు తదితరులు ఉన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి



కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని కురుడు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్తలు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), గంగు సుదర్శనరావులు అన్నారు. బుధవారం కురుడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను ఓటర్లు కలిసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, ఉద్యోగుల సమస్య తదితర సమస్యలున్నాయని వారన్నారు. చిన్ని ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, బోర అప్పారావు, మెండ వీరాస్వామి, తదితరులు ఉన్నారు.

## అట్రాసిటి కేసులోని నిందితునికి రిమాండ్‌కు తరలింపు

కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామంలో గత నెల 28న జరిగిన ఘర్షణలో బొమ్మాళి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరపు గోవిందరావును బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఎస్.కె.మహమ్మద్ అలీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 28న గ్రామంలో బొమ్మాళి శివను కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడని దీనిపై శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాశీబుగ్గ డిఎస్పీ శివరామరెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళిలు దర్యాప్తు నిర్వహించారు. నిందితుడు గోవిందరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## అసంఘటిత రంగాలకు సమాన వేతనం



జలుమూరు/శ్రీకాకుళం, మార్చి 8 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో ఏడు రోడ్ల జంక్షన్ నుంచి డైమాండ్ పార్కు వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు భారీ ర్యాలీ నినాదాలతో వెళ్లారు. డైమాండ్‌పార్కు వద్ద సిఐటియు నాయకులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు నాగమణి, ధనలక్ష్మి, వాగ్దేవి, దమయంతి, స్వర్ణకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఒక్క రోజు గౌరవించచినంత మాత్రాన ఒరిగేది ఏముందని అన్నారు. మహిళలు పట్ల నిత్యం గౌరవింపదగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవంగా భావించవచ్చని తెలిపారు. ఉద్యోగులు తీవ్ర ఒత్తిళ్లలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయని వాటిని నిర్మూలించే బాధ్యతలు లేకుండా ప్రభుత్వాలు ఏమిచేస్తున్నట్లు ప్రశ్నించారు. ముఖ్యంగా అసంఘటిత రంగాలకు పని గంటలకు తగిన వేతనాలు ఇవ్వాలని యుటిఎఫ్ సహాయ అధ్యక్షురాలు ధనలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ కార్యదర్శులు వసుంధర, శారద, మహాలక్ష్మి, లక్ష్మి ఉపాధ్యాయునిలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, కార్మిక సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఎంఎంఎస్‌లో న్యాయవిజ్ఞానసదస్సు



కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి మరియు న్యాయసేవాధికార సంస్థ శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు ఎస్.మణి జూనియర్ సివిల్ జడ్జి, ఆమదాలవలస, ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్, మండల న్యాయసేవా సంఘం, కొత్తూరు వారి ఆదేశాల మేరకు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల మహిళా సమాఖ్యలో న్యాయవిజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మమిళలకుజరిగే అఘయిత్యాలు గూర్చి వివరించారు. అలాగే వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలో మహిళలకు తెలియపరిచారు. వీటితోపాటు వరకట్న వేధింపులు నివారణ, భ్రూణహత్యల నివారణ, గృహహింస నిరోధకచట్టం, తదితర అంశాలతో పాటు మహిళలు మనోవర్తి ఎలా పొందాలోకూడా తెలియజేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు పట్ల జరుగుతున్న లైంగిక వేధింపుల చట్టం, మహిళల హక్కులు, బాధ్యతలు మరియు విధులు, బాల్య వివాహ నిరోధకచట్టం మరియు వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాడ రాజు, సిహెచ్.రవికుమార్, సిహెచ్.ప్రసాద్‌లతోపాటు ఐకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మ మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రవ్వల జయమ్మ, ఉపాధ్యక్షులు గోర్జన సుదిష్ణ, కోశాధికారి బూరాడ గౌతమి, సిబ్బంది, స్వయంసహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహాన్నప్రసాదానికి నిత్యావసర సరుకులు వితరణ



కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామమైన గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వనమహాలక్ష్మి సమేత లక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో గురువారం జరిగే మహాన్న సంతర్పణ కోసం దిమిలి మరియు విస్తలి గ్రామస్తులుఆయా గ్రామాలకు చెందిన ఆడపడుచులు అందరూ కలిసి బియ్యం, చింతపండు, నూనెడబ్బాలు, పెరుగు మరియు వాటర్ గ్లాసులు కలిపి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆహార సామాన్లు ఆలయ కమిటీకి అందజేసినట్లు గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. మహాన్న ప్రసాద వితరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీవన మహాలక్ష్మిదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## మండలంలో పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న వైస్‌ఎంపీపీ 'లోతుగెడ్డ'



కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని పలు పరామర్శ కార్యక్రమాల్లో కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గం నేత లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు బుధవారం ముమ్మరంగా పాల్గొన్నారు. ప్రధానంగా జోగిపాడు గ్రామంలో లుకలాపు హరిదాసు ఇటీవల ఆకస్మికంగా మరణించిన కారణంగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గూనభద్ర ఆర్అండ్ఆర్ నిర్వాసిత గ్రామంలో తులసి వరప్రసాదరావు అభిమాని రేగాన తిరుపతిరావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ మేరకు ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెల్పడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరితో పాటు కొత్తూరు గ్రామంలో సన్నిబోయిన చంద్రరావు, వైశ్యరాజు ధర్మరాజు, బూరగాపు సింహాచలం భార్య రమణమ్మలు పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతూ ఇటీవల మరణించిన కారణంగా వారి కుటుంబ సభ్యులను లోతుగెడ్డ కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెల్పడం విశేషం. అనంతరం కర్లెమ్మ పంచాయతీలోని అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో లోతుగెడ్డ వెంట కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణతో పాటు లోతుగెడ్డ అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మెడికవర్ హాస్పిటల్ కిడ్నీవ్యాధులపై అవగాహన

శ్రీకాకుళం, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్స్‌లో ఈ నెల 9వ తేదీ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు కిడ్నీ వ్యాధులు, డయాలసిస్, కిడ్నీ మార్పిడి వంటి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆర్ఎస్‌విపి శ్రావణ్ కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త

స్థానిక ఆర్‌జె ఫంక్షన్ హాలులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్యలను ఘనంగా సన్మానించారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్, దిశా చట్టం వంటి కార్యక్రమంలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, ఉప్పాడ రాజారెడ్డి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం, తాడి ఆదిరెడ్డి, చిట్టిబాబు, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందాల హోలీ వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త

రంగులతో నిండిన ఆనందాల హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గడచిన 3 సంవత్సరాలు కరోనా భయంతో హోలీ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఈ ఏడాది ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి ఇంట హోలీ వేడుకలు జరిగాయి. బెల్లుపడ కాలనీ డోలమండపంపై డోలోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల శుభరాటకు వేళాయే



ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు నెలరోజుల పాటు సంబరాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముందస్తుగా ఈ నెల 27న శుభరాట ఆవిష్కరించనున్నారు. అమ్మవారి చెల్లిగా భావించే ఉప్పలవీధిలో శుభరాట ఆవిష్కరణ నిర్వహిస్తారు. ఒకప్పటి సురంగి రాజుల సంస్థానాధీశులు, ఇలవేల్పు కురాసిని అమ్మవారు ఒరిస్సాలో 42 కిలోమీటర్ల దూరంలో కడియాగూడ బగలట్టి డ్యాం సమీపంలో తురుబడి అనే గ్రామంలో దేవాలయం ఉంది. కురాసిని అమ్మవారు కొలువుతీరిన ప్రాంతానికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతం పశ్చిమ కనుమల్లో ముందుగా పూజ చేసిన పొడవాటి ఎదురు కర్రను శుభరాటగా వినియోగిస్తారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి చీర, సారె సమర్పించి అక్కడ నుంచి ఎదురుకర్రను తీసుకువచ్చి సురంగిరాజా కోటలో భద్రపరుస్తారు. శుభరాట జరిగే రోజు కోట నుంచి ఉప్పలవీధి వరకు భారీ ఊరేగింపుతో తీసుకు వస్తారు. 2001 సంబరాల్లో సురంగిరాజా వారసులు రాజా ఉదయ్‌చంద్రదేవ్ శుభరాట తీసుకు వచ్చారు. 2013లో దేవ్ సోదరి నీలగిరి సంస్థానం రాణి మనోమంజిరిదేవి, మంజులదేవి షరాప్‌లు సంబరాల్లో శుభరాట ఆవిష్కరించారు. ఈ ఏడాది మనోమంజిరిదేవి శుభరాటను అందించేందుకు సమాచారం ఇచ్చారు.

10-03Pg10exHMNWJQE:Layout 1 3/10/23 12:33 AM Page 1



## ఆట



అహ్మదాబాద్ స్టేడియంలో క్రీడావస్తువులను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్



భారతజట్టు క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

# తొలిరోజు ఆసీస్‌దే హవా

## నాలుగు వికెట్ల నష్టానికి 255 పరుగులు

### భారత్ బౌలర్లను పరుగులు పెట్టించిన ఆసీస్ బ్యాటర్లు



**అహ్మదాబాద్:** భారత్, ఆస్ట్రేలియాల మధ్య అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభించిన నాలుగో టెస్టులో మొదటిరోజు ఆట ముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేస్తున్న ఆస్ట్రేలియా జట్టు ఆటముగిసేసమయానికి తొలి ఇన్నింగ్స్‌లో నాలుగువికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. క్రీజులు ఉస్మాన్ ఖవాజా 251 బంతుల్లో 15 ఫోర్లతో 104 పరుగులుచేసి సెంచరీ నమోదుచేసాడు. అలాగే కామెరూన్‌గ్రీన్ 49 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లలో ఈరోజు మహ్మద్‌షమీ రెండు వికెట్లు తీయగా అశ్విన్ జడేజా చెరో వికెట్‌తీసారు. తొలిమూడు టెస్టుల్నీ స్పిన్‌కి అనుకూలించే ట్రాక్స్‌పై ఆడించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి నాలుగోటెస్టును మాత్రం బ్యాటింగ్‌కి అనుకూలించే పిచ్‌పై ఆడిస్తోంది. దాంతో తొలిరోజు వికెట్లు తీసేందుకు భారత బౌలర్లు శ్రమించాల్సివచ్చింది. స్పిన్నర్లకి పిచ్‌నుంచి ఏమాత్రం సహకారం రాలేదు. దాంతో ఓపెనర్ ట్రావిస్ హెడ్ 32 పరుగులుచేసాడు.44 బంతుల్లోనే ఏడు ఫోర్లుచేసి బ్యాట్ ఝుళిపించాడు. మార్కస్ లబుషేన్ 20బంతుల్లో మూడు మాత్రమే పరుగులుచేసి విఫలం అయ్యాడు.
ఇక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 125 బంతుల్లో మూడుఫోర్లతో 38 పరుగులుచేసి చాలా సేపు క్రీజులో ఉన్నా మెరుగైన స్కోరు అందించలేకపోయాడు. పీటర్ హ్యాండ్స్‌కబ్ 27 బంతుల్లో మూడు ఫోర్లతో 17 పరుగులుచేసి దూకుడుగా ఆడే ప్రయత్నంలో వికెట్ కోల్పోయాడు. ఈ నాలుగు వికెట్లుకూడా భారత్‌కి అంత సులువుగా ఏమీరాలేదు. ఒకానోక దశలో 40 ఓవర్లపాటు భారత్ కనీసం ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయింది. ఇపుడు క్రీజులో ఉన్న ఖవాజా కామెరూన్‌గ్రీన్‌జోడి కూడా ఐదో వికెట్‌కి అజేయంగా 116 బంతుల్లో 85 పరుగులు భాగస్వామ్యంతో కొనసాగుతోంది. ఈ జంట చివరి సెషన్‌లో 20 ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా భారత్ బౌలర్లని ఎదుర్కొంది. తొలిమూడు టెస్టు మ్యాచ్‌లు రెండున్న రోజుల్లోనే ముగియగా ఇండోర్ పిచ్‌కి ఐసిసి పూర్‌రేటింగ్ ఇచ్చి మూడు డీమెరిట్ పాయింట్లు కేటాయించింది. దాంతో నాలుగోటెస్టు నాలుగైదురోజులు జరిగేలా పిచ్‌ని రూపొందించినట్లు తెలుస్తోంది.



## ఇంగ్లండ్‌జట్టుకు తొలి టి20లో బంగ్లా షాక్

### ఆరువికెట్ల తేడాతో తొలి మ్యాచ్‌లో విజయం


**ఛట్టోగ్రామ్:** టి20 క్రికెట్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాక్ ఇచ్చింది. గురువారం జరిగిన తొలిటి20 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆరువికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 51 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన నజ్మల్ హోసేన్‌షాంటోకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో బంగ్లాదేశ్‌మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలోనిలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ జోస్ బట్లర్ 42 బంతుల్లో 64 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, నాలుగు సిక్సులు కూడా ఆడాడు. ఫిలిప్ సాల్ట్ 35 బంతుల్లో 39 పరుగులుచేసాడు. కాగా జట్టుబలోని మిగిలిన బ్యాటర్లు అంతగా రాణించలేదు. బంగ్లా బౌలర్లలో హసన్ మహ్మద్ రెండు వికెట్లు, షకీబ్, నసూమ్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్‌లు తలా ఒక వికెట్‌తీసారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 18 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. నజ్మల్ హోసెన్ షాంటో 30 బంతుల్లో 51 పరుగులుచేసాడు. అర్ధసెంచరీ బోణీచేస్తే తౌహిద్ హృదోయ్ 24 పరుగులుచేసాడు. ఇరుజట్లమధ్య రెండో టి20 మ్యాచ్ 12వ తేదీ ఆదివారం ఢాకాలో జరుగుతుంది.



## ఇషాన్‌ను కొట్టబోయిన రోహిత్!

**అహ్మదాబాద్:** టీమిండియా కెప్టెన్ ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టులో కొంత సహనం కోల్పోయాడు. నాలుగో టెస్టులో భారత్ బౌలర్లు ఎక్కువ వికెట్లు తీయలేకపోయారు. దాంతో తీవ్ర అసహనంలో ఉన్న రోహిత్ శర్మ మ్యాచ్‌లో వాటర్‌బాయ్‌గా పనిచేస్తున్న యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌ని కోపంతో కొట్టబోయాడు. కానీ వేగంగా స్పందించిన ఇషాన్ దెబ్బనుంచి తప్పించుకున్నాడు. ఇంతకీ ఆతడు చేసిన తప్పిదం ఏంటంటే వాటర్‌బాటిల్‌ని చేజార్చడం. మ్యాచ్ ఇన్నింగ్స్ 60వ ఓవర్ ముగిసిన తర్వాత ఇషాన్‌కిషన్ ప్లేయర్లకోసం వాటర్ బాటిల్స్‌ని మైదానంలోకి తెచ్చాడు. ఈ క్రమంలో ఒక బాటిల్‌ని తీసుకున్న రోహిత్ నీళ్లు తాగుతుండగా మరో బాటిల్‌ని స్లిప్‌లోని ఫీల్డర్లకి తీసుకెళ్లి ఇషాన్ ఇచ్చాడు. ఆ వెంటనే స్లిప్‌లోని ఫీల్డర్లనుంచి బాటిల్‌ను కలెక్ట్ చేసుకున్న ఇషాన్ వేగంగా పరుగుత్తుతూ రోహిత్‌ను సమీపించాడు. అది గమనించిన రోహిత్ వాటర్ తాగేసి టర్న్ తీసుకుంటూనే ఇషాన్‌కి బాటిల్ ఇవ్వబోయాడు. కానీ ఇషాన్‌మాత్రం వేగంలో ఆ బాటిల్‌ను పట్టుకోలేకపోయాడు. దాంతో బాటిల్ కిందపడిపోగా మళ్లీ వెనక్కివచ్చిన ఇషాన్ అందుకోబోతే రోహిత్ ఆతడిని కొట్టేందకు చేయి ఎత్తాడు. అదిగమనించిన ఇషాన్ వేగంగా తప్పించుకుని అక్కడినుంచి పరుగెత్తాడు. గతంలోకూడా యంగ్‌పేసర్ అర్షదీప్‌సింగ్ పట్ల దురుసగా ప్రవర్తించాడు. సీనియర్లు దినేశ్‌కార్తీక్, భువనేశ్వర్‌కుమార్‌తోనూ రూడ్‌గా వ్యవహరించడాన్న విమర్శలున్నాయి. నాలుగు టెస్టుల సిరీస్‌కి ఇషాన్‌కిషన్ వికెట్‌కీపర్‌గా ఎంపికయ్యాడు. కానీ నాలుగు మ్యాచ్‌ల్లోను తెలుగు క్రికెటర్ కెఎస్‌భరత్‌కి కీపర్‌గా రోహిత్ ఛాన్స్ ఇచ్చాడు. దాంతో ఇషాన్ రిజర్వు బెంచ్‌కే పరిమితంఅయ్యాడు.

## క్రీజులో చాక్లెట్ తింటూ కోహ్లీ రిలాక్స్



**అహ్మదాబాద్:** భారత్‌మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఎనర్జీకోసం ప్రొటీన్‌బార్ చాక్లెట్ తినడం అందరినీ ఆశ్చర్య పరిచింది. నాలుగోటెస్టులో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తోంది. సికండ్ స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తూ కనిపించిన విరాట్‌కోహ్లీ ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్‌మార్కస్ లబుషేన్ స్ట్రైక్‌తీసుకుంటున్న సమయంలో నింపాదిగా చాక్లెట్ తింటూ కనిపించాడు. ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కోహ్లీ తన కెప్టెన్సీలో మైదానంలో చాలా ఏకాగ్రతతో ఉంటాడు. కానీ కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాతగ్రౌండ్‌లో చాలారిలాక్స్‌గా కనిపిస్తున్నాడు. గతవారం ఇండోర్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో ఆసీస్ వికెట్లు పడకపో వడంతో భారత్ ఆటగాళ్లు తీవ్ర నిరాశలో ఉన్నపుడు విరాట్‌కోహ్లీ హుషారుగా స్లిప్‌లో డాన్స్‌చేస్తూ కనిపించాడు. ఈరోజు చాక్లెట్ తింటూ కనిపించాడు. విరాట్‌పక్కనే ఫీల్డింగ్‌చేస్తున్న శ్రేయాస్ అయ్యర్ తనకు సగం ఇవ్వాలనికోరాడు. దాంతో బౌలర్ మహ్మద్‌షమీ ఒక బంతిని విసిరి నెక్స్ట్‌బంతిని విసి రేందుకు రనప్‌కోసం వెళుతున్న సమయంలో ఆచాక్లెట్‌ని తన ప్యాకెట్‌నుంచి బయటికి తీసిన కోహ్లీ శ్రేయాస్ అయ్యర్‌కి విసిరాడు. స్లిప్‌లో రెప్పపాటులో దూసుకొచ్చే బంతుల్ని క్యాచ్‌గా పట్టుకోవాలంటే పీల్డింగ్ ప్లేయర్లు ఏకాగ్రతతోఉండాలి. అలాంటిది రిలాక్స్‌డ్‌గా కనిపించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

## గడువు ముందే అప్పులు చెల్లిస్తున్న అదానీ



**ముంబై, మార్చి 9:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ ప్రకటించినట్లుగానే తన వ్యాపార కార్యకలాపాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తనపై నమ్మకం పెట్టుకున్న ఇన్వెస్టర్ల కోసం, వారిలో భయాలను తొలగించి నమ్మకాన్ని నింపేందుకు చర్యలు చేపట్టారు. అదానీ గ్రూప్ గురువారం చెల్లించాల్సిన రూ.4వేల కోట్ల బ్రిడ్జ్ లోన్‌ను తిగి చెల్లించింది. ఈ విషయంపై అవగాహన ఉన్న వ్యక్తులు వెల్లడించినదాని ప్రకారం అదానీ గ్రూప్ తన వ్యాపారాల ఆర్థిక ఆరోగ్యంపై విశ్వాసాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తోంది. ఇటీవలి కాలంలో రుణాలను వేగంగా చెల్లించడం ద్వారా ఇన్వెస్టర్లకు భరోసాను కల్పిస్తోంది. హిండెన్ బర్గ్ నివేదికను అనుసరించి కొన్ని బ్యాంకులు రుణాన్ని రీఫైనాన్స్ చేయడంలో వెనుకంజ వేసినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయం విదితమే. అయితే బిలియనీర్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని సామ్రాజ్యం దాదాపు రూ.16 వేల కోట్ల షేర్ బ్యాక్డ్ లోన్‌లను గడువు కంటే ముందుగా చెల్లించింది. దీనికితోడు సకాలంలో బాండ్ రీపేమెంట్స్ కూడా చేసింది. ఈ తరుణంలో జిక్యూజి పార్టనర్స్‌కు చెందిన స్టార్ ఇన్వెస్టర్ రాజీవ్ జైన్ వివిధ అదానీ గ్రూప్ కంపెనీల్లో మొత్తంగా రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పెట్టుబడితో మార్కెట్లో స్టాక్స్ కుదుటపడ్డాయి. ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపటంలో గౌతమ్ అదానీ విజయవంతం అయినట్లు కనిపిస్తోంది. దీంతో కంపెనీల మార్కెట్ విలువ కూడా తిరిగి పుంజుకుంటున్నాయి. గ్లోబల్ బ్యాంకులు అదానీకి గత సంవత్సరం హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తుల కొనుగోలు కోసం రూ.36వేల కోట్లు అప్పుగా ఇచ్చింది.

## వన్నె తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, మార్చి 9:** బులియన్ ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గురువారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.650 మేర తగ్గి, రూ.51వేలకు చేరింది. 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.720 మేర తగ్గి రూ.55,630కి చేరింది. మార్కెట్లో కిలో వెండి ధర 65,550 రూపాయలుగా కొనసాగుతోంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,780గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,620గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,320 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.55,630గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,050, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,680గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,320గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,630 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.65,550లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి ధర రూ.65,550గా, చెన్నైలో కిలోవెండి ధర రూ.67,500లుగా, బెంగళూరులో రూ.67,500లుగా, కేరళలో రూ.67,500 లుగా, కోల్‌కతాలో 65,550గా, హైదరాబాద్‌లో కిలో వెండి ధర 67,500 రూపాయలుగా, విజయవాడలో రూ.67,500లుగా, విశాఖపట్నంలో రూ.67,500లుగా ఉంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మార్చి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేశాయి. దీంతో అమెరికా సహా ఇతర కేంద్ర బ్యాంకులు మరోసారి వడ్డీరేట్లు పెంచుతాయన్న అంచనాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,467 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమై చివరికి 541.81 పాయింట్ల నష్టంతో 59,806.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 164.80 పాయింట్లు క్షీణించి 17,589.60 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ, ఆటో, ఐటి షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తగా మెటల్, పవర్ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి.

## భారత్‌లో అమ్మకాలపై ఆపిల్ ఫోకస్

**వాషింగ్టన్, మార్చి 9:** భారత దేశంలో తమ ఉనికిని నిరంతరం విస్తరించుకోవడంలో భాగంగా ఆపిల్ కంపెనీ తమ నాయకత్వ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలిపింది. కేవలం మార్కెట్ కోసం మాత్రమే కాకుండా దేశంలో తమ ఉత్పత్తులను తయారు చేయడానికి, అభివృద్ధి చేయడానికి కంపెనీ తగిన సన్నాహాలు సిద్ధం చేసుకుంటోంది. బ్లూమ్‌బెర్గ్ నివేదికల ప్రకారం, మాజీ ఉపాధ్యక్షుడు హ్యూగ్స్ అస్సేమాన్ పదవీ విరమణ తర్వాత ఇండియా, యూరప్, ఆఫ్రికా వంటి దేశాలలో ఈ మార్పు వచ్చింది. అస్సేమాన్‌స్థానంలో భారత అధినేత ఆశిష్ చౌదరి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆశిష్ చౌదరి ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల అధిపతి మైఖేల్ ఫెంగర్‌కు రిపోర్ట్ చేస్తారు. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా ఆపిల్ విక్రయాలకు బాధ్యత వహించే ఇద్దరు వ్యక్తులలో మైఖేల్ ఫెంగర్ ఒకరు. అయితే ఈయన డౌగ్ బెక్‌తో కలిసి నేరుగా టిమ్ కుక్‌కి రిపోర్ట్ చేస్తాడు.



ప్రపంచ దేశాల్లో ఆపిల్‌కు భారత్ ముఖ్యమైన మార్కెట్. కంపెనీ ఇండియా నుంచి ప్రతి సంవత్సరం మంచి ఆదాయాన్ని గడిస్తోంది. ఆపిల్ కంపెనీ మరిన్ని అమ్మకాలను పొందడానికి ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి రిటైల్ అవుట్‌లెట్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. భారతపర్యటన సందర్భంగా టిమ్‌కుక్ దేశం ప్రాధాన్యతను గురించి ప్రస్తావించారు. ఆపిల్ కంపెనీకి ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటి మూడు ముఖ్యమైన సరఫరాదారులు ఉన్నారు.

## పాక్‌కు హోండా గుడ్‌బై

**న్యూఢిల్లీ, మార్చి 9:** తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో అల్లాడుతున్న పాకిస్థాన్‌కు మరోషాక్ తగిలింది. సరఫరాగొలుసులో తీవ్ర అంతరాయం ఏర్పడిందని పేర్కొంటూ మరో కార్ల తయారీ సంస్థ హోండా తన ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రముఖ కంపెనీలు పాక్‌కు గుడ్‌బై చెబుతుండగా, ఈ జాబితాలో తాజాగా ఆటోమొబైల్ దిగ్గజం హోండా కూడా చేరింది. ప్రస్తుతం పాక్‌లోని హోండా అట్లాస్ కార్స్ పేరుతో కార్లను అసెంబుల్ చేస్తోంది. దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులే మూసి వేతకు కారణమని ప్రకటించింది. పాక్ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తిని కొనసాగించలేని కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్కడి స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందించిన సమాచారంలో కంపెనీ తెలిపింది. ప్రభుత్వం పూర్తి నాక్-డౌన్ కిట్ల దిగుమతి కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ నిషేధం, ముడిసరుకు, విదేశీ చెల్లింపుల స్తంభన లాంటి చర్యలతో సరఫరాగొలుసు తీవ్రంగా దెబ్బతిందని కంపెనీ తెలిపింది. కాగా అధిక ద్రవ్యోల్బణం, పాక్ కరెన్సీ క్షీణత, దిగుమతులపై ఎక్కువగా ఆధార పడిన పాకిస్థాన్ ఆటో పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుందన్న సంగతి తెలిసిందే. వాణిజ్య లోటును నియంత్రించేందుకు సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిగుమతుల ఆంక్షలతో ఆటో పరిశ్రమ కూడా దెబ్బ తిన్నదని వ్యాఖ్యానించింది. ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతినడమే కాకుండా కంపెనీలు తమ సికెడి మోడళ్ల ధరలను కూడా పెంచాయి. ఇది ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని ప్రభావితం చేసిందని పేర్కొంది. ఇప్పటికే పాక్‌లోని టయోటా-బ్రాండ్ ఆటోమొబైల్స్‌కు చెందిన సుజుకీ మోటార్ కంపెనీ (పిఎస్‌ఎంసి) ఇండస్‌మోటార్స్ కంపెనీ (ఐఎంసి)అసెంబ్లర్లు తమ ఉత్పత్తి ప్లాంట్లను పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించాయి.

## మెర్సిడెస్ బెంజ్ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 9:** ప్రముఖ లగ్జరీకార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఇండియా తన కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. వివిధ మోడళ్లపై రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పెరుగుదల ఉంటుందని, పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ వెల్లడించింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులతో పాటు విదేశీ మారకం ఖరీదైన పరిణామాలను దృష్టిలో పెంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దాంతో మూడు నెలల వ్యవధిలో మెర్సిడెస్ బెంజ్ తన వాహనాలధరలను పెంచడం ఇది రెండోసారి. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, కంపెనీ మోడళ్ల ఎక్స్‌షోరూమ్ ధరలపై 5శాతం వరకు పెంపు ఉండనుంది. గత కొన్ని నెలల నుంచి యూరో కరెన్సీతో పోలిస్తే భారత రూపాయి మారకం క్షీణిస్తోందని, అందుకే కార్ల ధరలు పెంచాలని నిర్ణయించినట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరె



క్టర్, సిఇఒ సంతోష్ అయ్యర్ అన్నారు. ఏప్రిల్ 1 నుంచి మెర్సిడెస్ బెంజ్ ఏ-క్లాస్ లిమోసిన్ ధర రూ.2లక్షలు, జిఎల్ఎ ఎస్‌యువి ధర రూ.7 లక్షల వరకు పెరగనుంది.

## వాణిజ్యం

### రాత్రికిరాత్రే చైనా బిలియనీర్లు అదృశ్యం

**చైనా, మార్చి 9:** ఇటీవలి కాలంలో చైనా బిలియనీర్లు అకస్మాత్తుగా కనుమరుగవుతున్నారు. జీ జిన్ పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రాత్రికి రాత్రే వ్యాపారవేత్తలు కనిపించకుండపోవడం సర్వసాధారణమైంది. చైనా ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రశ్నించే వారు పత్తా లేకుండా పోతున్నారు. వీరిలో చాలామంది జైలుకు వెళ్లడం లేదా దేశంనుంచి బహిష్కరణకు గురవుతున్నట్లు తెలుస్తోంది. అలా చైనాలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు లక్షల సంఖ్యలోకనుమగురయ్యారు. ఇ-కామర్స్ వ్యాపారంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా. 2018



లో చైనాపాలకులు ఆగ్రహానికి గురైనప్పటి నుంచి జాక్ మా పెద్దగా కనిపించడంలేదు. దీనికి ముందు కూడా హఠాత్తుగా కనిపించకుండా పోయిన వారి లిస్ట్ చాలా పెద్దదే. అయితే ఇప్పుడు తాజాగా బడా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ అదృశ్యం కలవరాన్ని కలిగిస్తోంది. 52యేళ్ల బావో ఫ్యాన్ చైనాలోని అతిపెద్ద పెట్టుబడి బ్యాంకర్లలో ఒకరు. 52యేళ్ల బావో రైన్నా హాంకాంగ్ కంపెనీకి యజమాని. ఆయన గత కొన్ని రోజులుగా కనిపించక పోవడంతో ఆ విషయాన్ని సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియచేసింది. అనేక ప్రయత్నాల తర్వాత కూడా ఆయనను చేరుకోలేకపోయామంటూ వెల్లడించింది. అయితే ఈవార్తల నేపథ్యంలో కంపెనీ షేర్లు దాదాపు 50శాతం వరకు కుప్పకూలాయి. అవినీతి నిరోధక విచారణ జరుగుతున్న నేపథ్యంలో బావో కనిపించకుండాపోవడం చర్చనీయాంశంగా మారింది. చైనా ప్రభుత్వాన్ని విమర్శించే వారెవరైనా అదృశ్యమవుతారు. గత సంఘటనలను పరిశీలిస్తే, రెన్ జికియాంగ్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను విమర్శించారు. కొన్ని రోజుల తర్వాత రన్ అదృశ్యమయ్యాడు. ఆ తర్వాత అతనికి 18 యేళ్ల జైలు శిక్ష పడింది. 2015లో గ్రూప్ ఫోసన్ ఇంటర్నేషనల్ చైర్మన్ గువో గ్వాంగ్‌చాంగ్ కూడా అదృశ్యమయ్యారు. అతన్ని చైనా వారెన్ బఫెట్ అని పిలిచేవారు. అలాగే జాక్ మా చైనా ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడంతో అతను కూడా అదృశ్యమయ్యాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.